ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

14-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 195, పేజీలు : 10+4 వెల : 8.00

ఇదొక లంచం, మంచం ప్రభుత్వం: కర్ణాటక మంత్రి

సోనియాగాంధీకి మరోసారి కరోనా

5లో



## 21 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్

### 23 నుంచి వెబ్ ఆప్షన్లు

### సెప్టెంబరు 6న సీట్ల కేటాయింపు

### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ నవీన్ మిట్టల్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2022 కౌన్సెలింగ్‌ను ఈ నెల 21 నుంచి ప్రారంభించనున్నారు. ఇందుకుసంబంధించిన పూర్తి వివరాలతో కూడిన నోటిఫికేషన్‌ను ఈ నెల 19న విడుదల కానుంది. 21 నుంచి 29 వరకు విద్యార్థులు తమ వివరాలను ≫2



## ఎంపి కోమటిరెడ్డికి రేవంత్ క్షమాపణ

### మునుగోడు పాదయాత్రకు రేవంత్ దూరం


**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాతవార్త:** భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. నల్గొండ జిల్లా చుండూరులో సభలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఆ పార్టీ నేత అద్దంకి దయాకర్ పరుష పదజాలంలో దూషించారు. పార్టీ నేతల తిట్లకు బాధ్యత వహిస్తూ రేవంత్ క్షమాపణ తెలియజేశారు. ఇలాంటి భాషవాటం ఎవరికి మంచిది కాదన్నారు. ఈ మేరకు ≫2

## నెమ్మదించిన కరోనా

### తాజాగా 15,815 కేసులు, 44 మంది మృతి

### ఢిల్లీలో మరో మంకీపాక్స్ నమోదు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌లో కరోనా కేసులు కొంతమేర తగ్గాయి. వైరస్ తగ్గుముఖం పడుతున్నదని భావిస్తే మరోపక్క మంకీపాక్స్ కేసులు మరింతగా నమోదవుతున్నాయి. న్యూఢిల్లీలో ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 59.44 కోట్లు

మరణాలు-64.52 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 15,815

మరణాలు - 68

**రాష్ట్రంలో కొత్తగా**

440 కేసులు

మృతులు జీరో

2లో

# ప్రతిష్ట పెంచారు..

## కామన్వెల్త్ విజేతలతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత క్రీడల్లో స్వర్ణయుగం మొదలయిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కామన్వెల్త్‌గేమ్స్‌లో మెడల్స్‌తో మెరిసిన భారత క్రీడాకారులతోప్రధాని తన నివాసంలో శనివారం సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒకరిద్దరుమినహా ≫2

# అభ్యర్థి ఎవరైనా కలిసి పనిచేయాల్సిందే

## మునుగోడుపై సిఎం కెసిఆర్ కసరత్తు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13:** మునుగోడు ఉప ఎన్నికపై సిఎం కెసిఆర్ తీవ్ర కసరత్తు చేస్తున్నారు. గెలుపు వ్యూహాలపై సమాచారణ సేకరణ చేస్తున్నారు. అయితే మునుగోడులో అభ్యర్థిని నిలిపే విషయంలో స్థానికంగా పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉండటంతో వారిని ఒకేతాటిపైకి తీసుకొచ్చేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈనెల 20వ తేదీన టిఆర్ఎస్ జరప తలపెట్టిన మునుగోడు సభను విజయవంతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించారు. అదే సమయంలో ఉప ఎన్నికను కూడా విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈనెల 20న సభలో అభ్యర్థిని తానే ప్రకటిస్తానని,అభ్యర్థి ఎవరైనా కలిసే పని చేయాలని టిఆర్ఎస్ శ్రేణులకు సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు. ప్రగతి భవన్‌లో శనివారం కంచర్ల కృష్ణారెడ్డితో సిఎం కెసిఆర్ సమావేశమయ్యారు. సుమారు గంటన్నరపాటు ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డికి సిఎం కెసిఆర్ ≫2

# దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ప్రియాంక



## తెలంగాణకుసైతం ఆమెనే పంపించాలని హైకమాండ్ యోచన

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** తెలంగాణ కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత కుమ్ములాటలను సర్దుబాటుచేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది. ఇప్పటికే ఇన్‌ఛార్జిగా మాణిక్కం ఠాగూర్ కొనసాగుతుండగా ఇకపై అధినాయకత్వం దక్షిణాది రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీని నియమిస్తోంది. త్వరలోనే ఎన్నికలు జరగనున్న కర్ణాటకతోపాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ప్రియాంకగాంధీకి ప్రత్యేక బాధ్యతలుకేటాయిస్తూ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఇందుకు సంబంధించి పార్టీపరమైన ప్రకటన సత్వరమే వెలువరించనున్నారు. వచ్చే ఏడాది కూడా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి ఎన్నికలపైన కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్‌పెట్టింది. ఇప్పటికే బిజెపి అధినాయకత్వం తెలంగాణలో పాగావేసేందుకు ప్రణాళికలు అమలుచేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ సైతం అప్రమత్తం అయింది. అధికారం నిలబెట్టుకుని హ్యాట్రిక్ సాధించేందుకు టిఆర్ఎస్ కసరత్తులుచేస్తుంటే తెలంగాణ ఇచ్చిన పార్టీగా అటు బిజెపి, ఇటు టిఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. దీనితో స్వయంగా ప్రియాంకను రంగంలోకి దించుతోంది. పార్టీలో జోష్ తేవడంతోపాటు సమర్థవంతంగా పార్టీని నడిపిస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరిన కొద్దికాలానికే రేవంత్‌రెడ్డికి పిసిసిచీఫ్ బాధ్యతలు అప్పగించారు. కానీ పార్టీలో జరుగుతున్న పరిణామాలు అధినాయకత్వానికి ఎంతమాత్రం నచ్చడంలేదు. కాంగ్రెస్‌పార్టీకిచెందిన నాయకులే రాష్ట్రపార్టీ ఇన్‌ఛార్జి మాణికం ఠాగూర్, పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిలపై తీవ్ర ఆరోపనలుచేస్తున్నారు. ఠాగూర్ ఎవరి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోకుండా రేవంత్‌రెడ్డికి అనుకూలంగా పనిచేస్తున్నారన్న ఫిర్యాదులు హైకమాండ్‌కు పంపించారు. తాజాగా పార్టీనుంచి వీడినవారుసైతం ఠాగూర్, రేవంత్‌లపై అనేక ఆరోపణలుచేసారు. దీనితో తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్‌పట్ల సానుకూలత ఉన్నా నేతలమధ్య అంతర్గతపోరు సమస్యగా మారిందని హైకమాండ్ భావిస్తోంది. ఈపరిణామాలనేపత్యంలోనేరుగా ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వడంద్వారా తిరిగి పార్టీలో జోష్ వస్తుందనే అంచనాలు పెరిగాయి కాగా కర్ణాటకలోకూడా అధికారం దక్కించుకోవడం కోసం ఇపుడు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగాపనిచేయాల్సినఅవసరం ఉంది. అదేసమయంలో ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలోప్రియాంకకకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఫలితాలునిరాశాజనకంగా వచ్చాయి. ఇదే అంశాన్ని కొందరు హైకమాండ్ వద్దప్రస్తావించారు. దీనికిసంబంధించి వర్కింగ్‌కమిటీ సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఇపుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రియాంక ఇన్‌ఛార్జి వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారుతున్నది.

# సల్మాన్ రష్దీ ఆరోగ్యం విషమం



## వెంటిలేటర్‌పై చికిత్స

## కత్తితో దాడిచేసిన యువకుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యూయార్క్‌లో శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) దుండగుడి కత్తిపోట్లకు గురైన భారత మూలా లున్న వివాదాస్పద రచయిత సాల్మాన్ రష్దీ (75) ఆరోగ్యం విషమంగా వుంది. ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు ప్రకటించారు. 20 సెకన్ల వ్య వధిలో 15సార్లకు పైగా కత్తితో రష్దీని పొడిచిన దుండగుడిని న్యూజెర్సీకి చెందిన మతార్ (24)గా గుర్తించారు. ఇతన్ని పోలీసులు అరెస్టు చేశారు. కాగా కత్తిపోట్లకు గురైన రష్దీ ఒక కన్ను కోల్పోయే ప్రమాదం వుందని, చేతి నరాలు తెగిపోయాయని, కాలేయం బాగా దెబ్బతిందని వైద్యులు చెబుతున్నారు. న్యూయార్క్‌లోని చౌతాక్వ ప్రాంతంలో గల ఓ పరిశోధనా కేంద్రంలో ప్రసంగించేందుకు వచ్చిన సాల్మాన్ రష్దీపై మతార్ అనే యువకుడు రెప్పపాటులో దాడిచేసి 20 సెకన్ల వ్యవధిలో 15సార్లకు పైగా కత్తితో పొడవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. వేదికపై రష్దీ వస్తుండగా మతార్ ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని తన వద్ద వున్న కత్తితో రష్దీపై దాడికి దిగాడు. మొదట ఇదంతా స్టంట్‌గా అందరు భావించినా కత్తిపోట్లకు గురైన రష్దీ కేకలు వేయడంతో వెంటనే అక్కడున్న సభికులు, రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది దాడికి దిగిన మతార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రష్దీని హెలికాప్టర్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ యన ఒంటి నుంచి రక్తం కారుతునే వున్న దశలో స్పృహలేని పరిస్థితికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. ≫2

# 'సంక్షేమం'పై మోడీజీకి అక్కసు

## 'ఉచితాల'పై ప్రధాని వ్యాఖ్యల పట్ల మంత్రి కెటిఆర్ ఫైర్



**హైదరాబాద్, ఆగస్టు 13 ప్రభాత వార్త:** దేశంలో పేద ఉచిత పథకాలపై ప్రధాన మంత్రి నరేంద్రమోడికి ఎందుకు ఇంత అక్కసనని, పేదవాడి పొట్టకొట్టేందుకు కేంద్రం కొత్త పాచిక ఈ ఉచిత పథకాలపై చర్చంటూ రాష్ట్ర మంత్రి కె.తారక రామారావు మండిపడ్డారు. ఉచిత పథకాలు వద్దన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అసలు మీ దృష్టిలో ఉచితపథకాలు అంటే ఏమిటి? బడుగు బలహీన వర్గాల ప్రజలే మీ టార్గెటా? పేదలకు ఇచ్చే ఉచితాలా? పెద్దలకు ఇస్తే ప్రోత్సాహకాలా? అంటూ ప్రశ్నించారు. కాకులను కొట్టి గద్దలు వేయడమే మోడి విధానమా అన్నారు.రైతు, రుణమాఫీ చేదు, కార్పోరేట్ రుణమాఫీ ముద్దా అంటూ ఆరోపిం చారు. నిత్యావసరాల మీద జీఎస్‌టి బాదుడు, కార్పోరేట్‌కకు పన్ను రాయితీనా అంటూ నిలదీశారు. ఎనిమిది సంవత్సరాల మోడి పాలనలో పేదరికం పెచ్చు మీరి ఇప్పుడు నైజీరియా కంటే ఎక్కువ మంది పేదలున్న దేశంగా అపకీర్తి గడించామన్నారు. ఆకలి సూచిలో దిగజారి 116 దేశాలలో 101 స్థానానికి చేరిం దన్నారు. దేశంలో పుట్టిన పిల్లల్లో 35.5శాతం మంది పోషకాహార లోపంతో పెరుగుదల సరిగ్గా లేదని కేంద్ర విడుదల చేసిన గణాంకాలే స్పష్టం చేస్తు న్నారన్నారు. మోడికి ముందు ఉన్న 14 మంది ప్రధానులు మొత్తం రూ. 56లక్షల కోట్లు అప్పులు చేస్తే, మోడి ఒక్కరే సుమారు రూ.80లక్షల కోట్లు ప్పులు చేశారన్నారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం అడ్డూ అదుపూ లేకుండా చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే దేశ వార్షిక రాబడిలో 37శాతం ఖర్చు అవు తుందన్నారు. ఈ విషయాన్ని కాగ్ తీవ్ర హెచ్చరికలు చేసిందన్నారు. ఎఫ్ఆర్ బిఎం చట్ట ప్రకారం కేంద్ర ప్రభుత్వం జిడిపిలో 40శాతానికి మించి అప్పులు చేయకూడదని, కానీ మోడి సర్కార్ ఇప్పటికే 54శాతం అప్పులు చేసిందన్నా రు. ఇలా చేస్తూ పోతే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఉందన్నారు. ఒక్క భారీ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టారా? జాతీయ స్థాయి నిర్మాణాలు చేసారా? పేదలకు కడుపునింపే ఒక్క సంక్షేమ పథకమైన తెచ్చారా? అంటూ ప్రశ్నిం చారు. ఇవన్నీ చేయనప్పుడు మరి ఇన్ని లక్షల కోట్లు ఎవరి బొక్కసాలకు చేరిందో ఆయే చెప్పాలన్నారు.

సామాన్యుడి కడుపుకొట్టి, కార్పోరేట్ లకు లబ్దిచేకూర్చడమో మీ విధానం మోడీ గారూ అంటూ ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం మీద మీ విధానం ఏమిటో ప్రజలకు స్పష్టం చేయాలని, దానిపై చర్చపెట్టాలన్నారు. మీ ఎనిమిది సంవత్సరాల పాలనలో బడాబబులకు మాఫీ చేసిన/ఎగ్గొట్టిన రుణాలు ఎన్ని? రైతన్నలకు మాఫీ చేసిన రుణాలు ఎన్ని? అన్నారు. మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పుడు అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను రద్దుచేస్తారా అన్నారు. పేదలకు, రైతులకు, బడుగు, బలహనీ వర్గాల ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాల మీద బిజెపి పార్టీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. ఇప్పుడు వివిధ రాష్ట్రాల్లో, కేంద్ర ప్రభుత్వం పరిధిలో అమలవుతున్న ఉచిత సంక్షేమ పథకాలన్ని రద్దు చేయడానికి పార్లమెంటులో చట్టంగానీ, రాజ్యాంగ సవరణగానీ చేస్తారా? దేశ ప్రజలకు చెప్పాలన్నారు. దేశ స్వాతంత్ర్యం వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఎర్రకోట మీద త్రివర్ణ పతాకం ఎగరువేశాక, జాతీనుద్దేశించి మీరు చేసే ప్రసంగంలో పేద సంక్షేమం కోసం చేపట్టిన పథకాల మీద మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు. మీ దృష్టిలో ఏది ఉచితమో, ఏది అనుచితమో ఈ దేశ ప్రజ లకు వెల్లడి చేస్తారని ఆశిస్తున్నానని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.

### మరో 10 లక్షల టన్నుల బియ్యం కోసం

# కేంద్రంపై వత్తిడి!

### రెండు దఫాలుగా 14.5 లక్షల టన్నులకు అంగీకారం

### పశ్చిమ బెంగాల్‌కు 7.5 లక్షల టన్నులు సరఫరా

### మిగిలిన మొత్తంపైనే సర్కార్ మల్లగుల్లాలు

**హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త:** ఉప్పుడు బియ్యం విషయం తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా పరిణమించింది. ఇప్పటికే రెండు దఫాలుగా 14.05 లక్షల టన్నుల బియ్యాన్ని తీసుకునేందుకు కేంద్రప్రభుత్వం అంగీకారం తెలిపింది. అయితే మరో 10లక్షల టన్నులను తీసుకునేందుకుగాను కేంద్రంపై వత్తిడి తేవాలని నిర్ణయించుకుంది. అయితే అందుకు కేంద్రం అంగీకరించకపోయినట్లయితే మిగిలిన ధాన్యాన్ని ఏం చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిణమించింది. 2021-22 సంవత్సరంలోని యాసంగి సీజనులో ఉత్పత్తి అయిన ధాన్యానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకునేందుకు ముందుకు వచ్చిన నేపథ్యంలో మిగిలిన దాన్ని ఏం చేయాలనేదానిపై మల్లగుల్లాలు పడుతోంది. తెలంగాణ నుండి 8 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం తీసుకునేందుకు కేంద్రం ఇటీవల మరోసారి అంగీకారం తెలిపింది. గతంలో 6.5 లక్షల టన్నుల మేర రాష్ట్రం నుండి ≫2



# ప్రభుత్వాసుపత్రుల్లో పిఎంయు యూనిట్లు

## మందుల కొనుగోలుకు రూ. 500 కోట్లు.. ఎంసి పాలసీ కోసం రూ. 17 కోట్లు

## వచ్చే నెల నుంచి కెసిఆర్ న్యూట్రీషియన్ కిట్స్: ఆరోగ్య మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పరికరాలు పాడై ఇకపై గంటల్లోనే రిపేర్ జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు శనివారం ప్రారంభించారు. శనివారం నుంచే పాలసీ అమలులోకి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. దీని ద్వారా ప్రైవేటులో మాదిరిగానే ప్రభుత్వ ఆసుపత్రుల్లోని పరకరాలను వెంటనే రిపేర్ చేయడం సాధ్య అవుతుందన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో కోట్ల విలువైన పరికరాలు ఉన్నాయన్నారు. ఏఎంసీ పాలసీ అమలు కోసం రూ.17కోట్లు కేటాయించామన్నారు. పీఎంయూ కోసం 8888526666 కాల్‌సెంటర్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో రూ.5 లక్షలకు పైగా విలువఉన్న పరికరాలు 1020ఉన్నాయన్నారు. ఇఎంఎల్, ఎఎంఎల్ లిఫ్ట్ మందులు గతంలో 720 రకాలు ఉండగా... అవికాస్త 843కి పెరిగాయన్నారు. మందుల కొనుగోలు కోసం సీఎం కేసీఆర్ రూ. 500 కోట్లు కేటాయించారని హరీష్ రావు చెప్పారు. అందులో రూ. 100 కోట్లను ఆసుపత్రుల సూపరింటెండెంట్ల దగ్గర పెడుతున్నామన్నారు. కోవిడ్ కేసులు నమోదవుతున్నాయని కాబట్టి అందరూ బూస్టర్ డోసును వేసుకోవాలని సూచించారు. టీకాల పంపిణీలో కేంద్రం విఫలమైందన్నారు. బూస్టర్ స్టాక్ ఎపెంచాలని కేంద్రానికి లేఖ రాస్తే స్పందించిందన్నారు. రాష్ట్రంలో సీ సెక్షన్ రేటు తగ్గిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు గణనీయంగా పెరిగాయన్నారు. మహిళల సంక్షేమం కోసం వచ్చే నెల నుంచి బతుకమ్మ కానుకగా కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ఇవ్వబోతున్నామన్నారు. అత్యధికంగా ≫2

# నల్లగొండ అభివృద్ధికి రూ.233 కోట్లు


## విడుదల చేసిన సర్కార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు13:** నల్లగొండ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.233.82 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జవో 44 జారీ చేసింది. ఈ నిధులతో పానగల్లు,పచ్చల సోమేశ్వర దేవాలయాలకు మహర్దశ రానుంది.నల్లగొండ ఐటీ పార్కు నుంచి ఉదయ సముద్రానికి అప్రోచ్ రోడ్డు నిర్మించనున్నారు. అదేవిధంగా నీలగిరి పట్టణంలో కళాభారతి నిర్మాణానికి ప్రభుత్వం రూ.90.61 కోట్లు కేటాయించింది. జిల్లా కేంద్రంలో శాశ్వత హెలీపాడ్ నిర్మాణానికి కూడా నిధులు విడుదల చేసింది. దీంతో నల్లగొండ సుందరీకరణకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చినట్లయింది. కాగా, పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఇప్పటికే అధికారులతో సిఎం సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే.



## ఉగ్రసానుభూతిపరులు నలుగురు కాశ్మీర్ ఉద్యోగుల తొలగింపు

**శ్రీనగర్,ఆగస్టు 13:** జమ్ముకాశ్మీర్‌లో తీవ్రవాదుల కార్యకలాపాలపై పాలనా యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు గుర్తించిననలుగురిని ప్రభుత్వ ఉద్యోగాలనుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా శాశ్వతంగా తొలగించారు. ఈనలుగురిలో అనుమానిత ఉగ్రవాది బిట్టా కారేట భార్య అస్సా అర్జుమంద్‌ఖాన్, హిజ్బుల్‌చీఫ్ సయ్యద్ సలావుద్దీన్ కుమారుడు సయ్యద్ అబ్దుల్ ముయీద్‌లున్నారు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్ ఉగ్రవాది ఫరూక్ అహ్మద్ దార్ అలియాస్ బిట్టా కరాటే భార్య అయిన అర్జూమంద్‌ఖాన్ 2011 బ్యాచ్ ≫2



శనివారం న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద పంద్రాగస్టు సందర్భంగా రిహార్సల్స్ చేస్తున్న దృశ్యం

# నెమ్మదించిన కరోనా

మరొక మంకీపాక్స్ కేసునమోదయింది. నైజీరియానుంచి వచ్చిన మహిళలో ఈ లక్షణాలు కనిపించడంతో వెంటనే ఆమె ఆసుపత్రిలోచేరింది. ప్రస్తుతం ఆసుపత్రిలోనే ఉండి చికిత్స పొందుతున్నట్లు తేలింది. అలాగే మంకీపాక్స్ వ్యాక్సిన్ తయారీకి భారత్‌లోని ఆరుకంపెనీలు కసరత్తులుచేస్తున్నట్లు తేలింది. ఇందుకోసం డిజిసిఎకు సైతం అనుమతికోసం దరఖాస్తులుచేసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కరోనాపరంగా చూస్తే గడచిన నాలుగురోజులుగా 17 వేలకు పైబడిన కేసులు శనివారం నాటికి కొంతమేర తగ్గాయి. గడచిన 24 గంటల్లో 15,815 మందికి వైరస్ సోకి వారిలో 68 మంది చనిపోయారు. గత 24 గంటల్లో 20,018 మంది రికవరీ కాగా క్రియాశీలకేసులు కూడా 4271మంది తగ్గి క్రియాశీలకేసులు 1,19,264కి చేరాయి. రికవరీలు కూడా 4,35,93,112కి చేరుకోగా మరణాలు 68తో కలిపి మొత్తం 5,26,996కి చేరాయి. రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1975కేసులునమోదయి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1120 మందికి సోకి 24 మంది చనిపోయారు. కర్ణాటకలో 2032 కేసులునమోదయి ఐదుగురు మృతిచెందారు. తమిళనాడులో 824మందికి సోకితే ఉత్తరప్రదేశ్‌లో 993, పశ్చిమబెంగాల్‌లో 472, ఢిల్లీలో 2136 మందికి సోకి 10 మంది చనిపోయినట్లు కేంద్రం వెల్లడించింది. ఒడిశాలో 583 మందికిసోకి ఒకరు చనిపోయారు. రాజస్థాన్‌లో 438 మందికిసోకి ఒకరు చనిపోగా గుజరాత్‌లో 459 మందికి సోకినట్లు తేలింది. హర్యానాలో 977 మందికిసోకితే జమ్ముకాశ్మీ ర్‌లో 586 మందికి సోకినట్లు కేంద్రం వెల్లడించింది. దాదాపు 25 రాష్ట్రాలుకేంద్రపాలిత ప్రాంతాల్లో రెండువందలకుమించిన కొత్తకేసులు నమోదయ్యాయి. జాతీయ స్థాయిలో వైరస్ రికవరీరేటు 98.54శాతంగా ఉంటే మరణాలు కూడా 1.19శాతంగా ఉనానయి. రోజువారి పాజిటివిటీరేటు 4.36శాతంగా ఉంది.

# ఎంపి కోమటిరెడ్డికి రేవంత్ క్షమాపణ

వెంటరెడ్డికి క్షమాపణలు చెబుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వీడియోను విడుదల చేశారు. ఈ మధ్య ప్రతికా సమావేశంలో హోంగార్డు ప్రస్తావన, చండూర్ సభలో అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి బహిరంగ క్షమాపణ చెబుతున్నాను. ఇలాంటి చర్యలు భాష వాడటం ఎవరికి మంచిదికాదు. తెలంగాణ కోసం క్రియాశీలక పాత్ర పోషించిన వెంటరెడ్డిని ఇలా అగౌరవపరచడం మంచి కాదు. తదుపరి అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై క్రమ శిక్షణ కమిటీ చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నానని రేవంత్‌రెడ్డి వీడియోలో పేర్కొన్నారు.

కాగా మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గంలోని నారాయణపురం నుంచి చౌటప్పల్ వరకు కాంగ్రెస్ చేపట్టిన పాదయాత్రకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయన్నారు. జ్వరంతో బాధపడుతుండడంతో, కరోనా లక్షణాలు ఉండటంతో నమూనాలను కోవిడ్ నిర్ధారణ పరీక్షకు పంపించారు. మరోవైపు మునుగోడు పాదయాత్రకు రేవంత్‌రాకూడదంటూ ఆ పార్టీ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టుబడుతున్న విషయం తెలిసిందే అన్నారు. కాగా ఈ మేరకు పాదయాత్రకు వెళ్లకుండా రేవంత్‌ను ఆపాలని రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్‌ను కోమటిరెడ్డి డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో ఏఐసిసి ప్రతినిధులు కోమటిరెడ్డిని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ పట్లు వీడటంలేదని సమాచారం.

# 10 లక్షల టన్నుల బియ్యం కోసం కేంద్రంపై వత్తిడి!

ఉప్పుడు బియ్యం తీసుకోవడానికి కేంద్రం ముందుకు రావడంతో, తాజాగా అనుమతి ఇచ్చిన 8 లక్షల టన్నులు కలిపి మొత్తం 14.05 లక్షల టన్నుల బియ్యం తీసుకుంటున్నట్లు అవుతోంది. కాగా రాష్ట్రంలో గత యాసంగి సీజనులో రైతుల నుండి దాదాపు 51 లక్షల టన్నుల మేర ధాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వం సేకరించింది. ఇందులో సుమారు 21 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించి బియ్యంగా ప్రొక్యూర్‌మెంట్ చేస్తే కేంద్రం తీసుకుంటానన్న మేరకు 14.05 లక్షల టన్నుల బియ్యానికి సరిపోతుంది. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యం ఏలా వదిలించుకోవాలనేది ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ మెడకు గుదిబండగా తయారైంది. అయితే పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి 5 లక్షల టన్నుల బియ్యాన్ని విక్రయించాలని నిర్ణయించింది. ఇందుకు అవసరమైన 7.5 లక్షల టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇక మిగిలిన 22.5 లక్షల టన్నుల ధాన్యం ఏంచేయాలనేదాని తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో మరో 10 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యాన్ని తీసుకోవాలని కేంద్రంపై వత్తిడి తెచ్చే దిశగా ఏర్పాట్లు చేస్తోంది. ఒక వేళ అందుకు కేంద్రం ముందుకు రానట్లయితే వాటిని మిల్లర్లకు లేదా వేలం వేయాలని భావిస్తున్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించిన మైసూర్‌కు చెందిన సెంట్రల్ ఫుడ్ టెక్నాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తెలంగాణలోని యాసంగి ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తే క్వింటాలుకు 31 కిలోల వరకూ నూకలు వస్తాయని తేల్చింది. ఈ బియ్యాన్ని కేంద్రం తీసుకోకుంటే నూకలు ఏ మేరకు ఉన్నాయో అందుకు నష్టాన్ని భరించుకుని మిల్లర్లకు ఇవ్వాలా లేక వేలం వేయాలా అనేదానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీనికి తగినట్లుగా తెలంగాణలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు దాదాపు 12 లక్షల టన్నుల ధాన్యం తడిసినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. కొన్ని చోట్ల మొలకలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో తడిసిన ధాన్యం పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా తయారైంది.

## కలిసి పనిచేయాల్సిందే

కొన్ని సూచనలు చేశారు. కలిసికట్టుగా మునుగోడు సభను ఉప ఎన్నికను విజయవంతం చేయాలని సూచించారు. ఎవరితోనూ భేదాభిప్రాయాలు వద్దని సూచించారు. మునుగోడు సభలోపు నల్లగొండ జిల్లా మునుగోడు నేతలందరితోనూ స్వయంగా నేనే మాట్లాడుతానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మునుగోడు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డేనని అధిష్ఠానం నుంచి సమాచారం రావడంతో ఆయనకు పార్టీ టికెట్ ఇస్తే పని చేసే ప్రసక్తే లేదని స్థానిక నేతలు ఖరాకండిగా చెబుతున్నట్లు సమాచారం. పార్టీ అధిష్ఠానం కూసుకుంట్ల వైపే మొగ్గు చూపుతుండగా, స్థానిక నాయకత్వం మాత్రం ఆయన అయితే ససేమిరా పని చేయబోమని ఆగ్రహంతో ఉన్నారని తెలుస్తోంది. అసమ్మతి సెగలు రగులుతున్నందున బహిరంగ సభ తర్వాత కొద్ది రోజులకు ప్రకటిస్తే బాగుంటుందన్న అభిప్రాయాన్ని జిల్లా నాయకులు సిఎం కెసిఆర్ ఎదుట వ్యక్తం చేసినట్లు తెలిసింది. మునుగోడులో ఈనెల 21న కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా సభ ఉన్న నేపథ్యంలో దానికంటే ముందే టిఆర్ఎస్ సభ నిర్వహించాలని సిఎం కెసిఆర్ నిర్ణయించినట్లు సమాచారం. దీంతో మంత్రి జగదీశ్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్థల పరిశీలన చేశారు. నారాయణపురం మండల కేంద్రంతో పాటు పుట్టపాక స్థలాలను పరిశీలించారు. మునుగోడు ఉపఎన్నికలో హుజురాబాద్ తరహా ఫలితమే పునరావృతమైతే రాబోయే అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్‌పై ప్రతికూల ప్రభావం పడే చాన్స్ ఉందనే ఆందోళనలో టిఆర్ఎస్ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. అందుకే హడావుడి చేయకుండా సైలెంట్‌గా ప్రచారం చేసేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారులో ఎలాంటి అసమ్మతి సమస్యలు రావద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి స్థానిక నేతలతో ఎప్పటికప్పడు సమావేశం అవుతున్నారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు అందరినీ ఏకత్రాటిపై నిలిపేందుకు యత్నాలు చేస్తున్నారు.

# నలుగురు కాశ్మీర్ ఉద్యోగుల తొలగింపు

జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి. ఆమెతోపాటు కాశ్మీర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ముహీత్ అహ్మద్‌భట్, అసిస్టెంట్‌ప్రొఫెసర్ మాజీద్ హుస్సేన్ ఖాద్రీ, జమ్ముకాశ్మీర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ జెకెడి సంస్థ ఐటిమేనేజర్ సయ్యద్ అబ్దుల్‌మువీద్‌లను రాజ్యాంగంలోని 311వ అధికరణం కింద విశేష అధికారాలతో వీరిని తొలగిస్తూ గవర్నర్‌ప్రకటించారు. అస్పా అర్జుమంద్‌కు తీవ్ర వాద సంస్థలు, పాకిస్థానీ గూఢచారసంస్థ ఐఎస్ఐతో లోతైన సంబంధాలున్న వేర్పాటువాది అని కేంద్రపాఇలత ప్రాంతం అధికార యంత్రంగం దర్యాప్తులో తేలింది. ఉగ్రవాది బిట్టాకరాటే విచారణసమయంలో అస్పా వెలుగులోకి వచ్చింది. 2003లో ఆమె షేర్ ఇకశ్మీర్ అగ్రికల్చర్ అండ్ సైన్స్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఉద్యోగిగా చేరారు. ఒక వ్యక్తిద్వారా ఆమె దొడ్డిదారిన ఉద్యోగం పొందినట్లు నియామకంపై ఆరోపణలు వెల్లువెత్తాయి 2003:2007 మధ్య కొన్ని నెలలపాటు విధులకు హాజరుకాకపోయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరకు 2007 ఆగస్టులో తొలగించారు. విధులకు గైర్హాజరయిన సమయంలో జర్మనీ, యుకె, ఫిన్లాండ్, శ్రీలంక, థాయిలాండ్ పర్యటనలకువెళ్లారు. జెకెఎల్ఎఫ్‌కు అస్పా కొరియర్‌గాపనిచేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. చాలావరకూ పర్యటనల్లో వివిధ ఎయిర్‌పోర్టులనుంచి విమానాల్లో వెళ్లిన ఆమె భారత్‌కు తిరిగొచ్చినపుడు నేపాల్ లేదా బంగ్లాదేశ్‌లనుంచి రోడ్డుమార్గంలో వచ్చారని అధికారులు వివరించారు. 2011లో జమ్ముకాశ్మీరన అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌కు ఎంపికైన కొద్దినెలల్లోనే బిట్టా కరాటేను వివాహంచేసుకుంది. శాస్త్రవేత్తగాపనిచేస్తున్న ముహీద్ అహ్మద్‌భట్ 2017నుంచి 2019వరకూ కాశ్మీర్‌యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సభ్యుడిగాను, అధ్యక్షుడిగాను ఉన్నారు. విద్యార్థుల ఆందోళనలు వీధిపోరాటాల్లో కీలకంగాపనిచేసినట్లు గుర్తించారు. లష్కరే తాయిబా ఉగ్రవాదులకు 2018జనవరిలో భట్‌నిధులు అందించినట్లు అధికారులు గుర్తించారు. మాజీద్ హుస్సేన్ కరుడు గట్టిన లష్కరే ఉగ్రవాది. కాశ్మీర్ వర్సిటీ నుంచి 2001లో ఎంబిఏ పూర్తిచేసి ఖాద్రిఅదే ఏడాది ఆగస్టులో లష్కరే ఉగ్రవాదులను కలిసారు. వర్సిటీలో ఉగ్రవాదసంస్థకుప్రతినిధిగా పనిచేస్తూయువతను నియమించాడు. 2002లో ఉగ్రవాదులకు ఆయు ధాలు చేరవేసే బాధ్యతలు, 2003లో లష్కరే అధికారప్రతినిధిగా కొనసాగి 2004లో అరెస్టు అయ్యాడు.

# 21 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్

ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి.. 23 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. సెప్టెంబర్ 6న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఎంసెట్-2022కు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, ఎంసెట్ అడ్మిషన్ల కన్వీనర్ అయిన నవీన్ మిట్టల్ విడుదల చేశారు. ఆగస్టు 21 నుంచి 29 వరకు మొదటి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేస్తూ.. స్లాట్ బుక్ చేసుకోవాలి. 23 నుంచి 30 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. 23 నుంచి సెప్టెంబర్ 2 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 6న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబర్ 6 నుంచి 13 వరకు సీటు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను సెప్టెంబర్ 28, 29 తేదీల్లో వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 30న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 28 నఉంచి అక్టోబర్ 1 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. అక్టోబర్ 4న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 4 నఉంచి 8 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో అక్టోబర్ 11, 12 తేదీల్లో వివరాలను అప్‌లోడ్ చేయాలి. అక్టోబర్ 13న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 11 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. అక్టోబర్ 17న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 17 నుంచి 20 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఇక అన్ని ఫేజ్‌లోనూ సీటు పొందిన విద్యార్థులందరూ కూడా అక్టోబర్ 17 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను అక్టోబర్ 20న వెలువడనున్నాయి.

# ప్రతిష్ట పెంచారు..



శనివారం న్యూఢిల్లీలో తన నివాసం వద్ద భార్యతో కలిసి జెండా ఎగురవేస్తున్న కేంద్ర మంత్రి అమిత్‌షా

మొత్తం విజేతలంతా పాల్గొన్నారు. ప్రధానిమోడీ అథ్లెట్ల విజయపరంపరను ప్రశంసించారు. వారుసాధించిన అపూర్వవిజయాలుచూసి యావత్‌దేశం గర్విస్తోందని చెప్పారు. మీషెడ్యూలులో కొంత సమయాన్ని కేటాయించి నా నివాసానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందరూ భారతీయుల్లాగే మీగురించి మాట్లాడటం నాకుకూడా గర్వంగా ఉందన్నారు. భారతక్రీడల్లో స్వర్ణయుగం ప్రారంభం అయిందని, ఇది కేవలం యువశక్తివల్లనే సాధ్యమయిందన్నారు. గడచిన రెండు వారాల్లో రెండుమెగా ఈవెంట్లుజరిగాయని, ఓవైపు కామన్వెల్త్‌గేమ్స్ జరుగుతుంటే మరోవైపు తొలిసారి చెస్ ఒలింపియాడ్‌కు ఆతిథ్యం వచ్చామని, ఈమెగా ఈవెంట్స్‌లో విజయం సాధించిన అందరికీ నా శుభాభినందనలు అనిమోడీవిజేతలను అభినందించారు. పతిష్టాత్మక క్రీడావేదికపై త్రివర్ణపతాకం రెపరెపలాడినపుడు గర్వంతో గుండె ఉప్పొంగిందని, ప్రధాని అనానరు. కామన్వెల్త్‌లో సిల్వర్ మెటల్‌సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుగురించి ప్రధానిమోడీ ప్రత్యేకప్రస్తావన చేసారు. హర్మన్ ప్రీత్‌కౌర్ బృందాన్ని ప్రశంసల్లో ముంచెత్తిన ఆయన స్వర్ణపతక విజేత బాక్సర్ నీతూ ఘంఘస్, బ్యాడ్మింటన్ స్టార్ గోల్డ్ మెడిలిస్టు పివి సింధు, క్రికెటర్ రేణుకాసింగ్‌తోపాటు రెజ్లర్ పూజాగెహ్లోత్‌ ఎర్లను ప్రస్తావిస్తూ ప్రత్యేకించి అభినందించారు. గ్రయుకెకు బయలుదేరే ముందు కూడా క్రీడాకారులతోప్రధాని భేటీ అయిన సంగతి తెలిసిందే. దేశాన్ని గర్వపడేలాచేస్తామని అప్పుడు తనకు ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారంటూ మోడీ వారిని కొనియాడారు. ఇంగ్లండ్ బర్మింగ్‌హామ్ వేదికగ ఆజరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యపతకాలతోమొత్తం 61 పతకాలు సాధించి నాలుగోస్థానంలో నిలిచింది. ఒక్క కుస్తీపోటీల్లోనే మనకు ఆరు స్వర్ణాలతో మొత్తం 12పతకాలు వచ్చాయి.

# సల్మాన్ రష్డీ ఆరోగ్యం విషమం

ఆసుపత్రికి వెళ్లిన తరువాత రష్డీకి అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వెంటిలేటర్‌పై వుంచి చికిత్స అందించసాగారు. బుకర్ ప్రైజ్ విజేత అయిన రష్డీ ప్రపంచ వ్యాప్తంగా తన రచనలతో అనేక మంది అభిమానులను సంపాదించారు. అయితే ఆయన రచించిన శాటనిక్ వర్సెస్ పుస్తకం ముస్లింలను కించప రిచేదిగా వుందని ఆరోపణలు రావడంతో ఇరాన్ సహా అనేక దేశాలకు చెందిన దేశాధినేతలు రష్డీపై మండిపడడంతో పాటు పలు దేశాలకు చెందిన నాయకులు రష్డీని అంతమొందించాలని కోరారు. రష్డీని అంతమొందిస్తే వంద కోట్ల రూపాయలు నగదు ఇస్తామని ఇరాన్ నేతలు అప్పట్లో ప్రకటించారు. ఆయనపై పలు దేశాలు నిషేధం వి ధించాయి. దీంతో రష్డీ చాలాకాలం పాటు అజ్ఞాతంలో వెళ్లారు. దాదాపు పదేళ్లుగా బాహ్య ప్రపంచంలో వుంటూ మళ్లీ రచనలు చేయసాగారు. కాగా రష్డీపై దాడికి పా ల్పడ్డ మతార్ ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ సానుభూతిపరుడుగా పోలీసులు గుర్తించారు. మతార్‌కు ఎలాంటి ఉగ్రవాద ముఠాలతొ సం బంధాలు లే నప్పటికీ రష్డీ అంటే తీవ్రమైన ద్వేషం వుందని అమెరికా పోలీసులు గుర్తించారు. మతార్ సెల్‌ఫోన్‌లో 2020లో హత్యకు గురైన ఇరాన్ కమాండర్ ఖాసెమ్ సోలేమని ఫోటోలను పోలీసులు గుర్తించారు. న్యూజెర్సీలో ఒంటిరిగా వుంటున్న మతార్ పుట్టుపూర్వోత్తరాల గురించి పోలీసులు ఆరా తీయసాగారు. అతడు అమెరికాకు వలస వ చ్చినట్లు అనుమానిస్తున్నారు. రష్డీపై దాడి జరిగిన ప్రాంతంలో పలు ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. 1947లో ముంబాయిలో జన్మించిన రష్డీ కొన్నాళ్ల తరువాత బ్రిటన్‌కు వలసవెళ్లాడు. రష్డీ రచించిన మిడ్‌నైట్ చిల్డ్రన్ నవలకు 1981లో ప్రతిష్టాత్మక బుకర్ ప్రైజ్ రావడంతో ఆయన పేరు తొలిసారిగా ప్రపం చ వ్యాప్తంగా మారుమోగింది. అయితే 1980లో రష్డీ రచించిన ది శాటనిక్ వర్సెస్ నవల వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ నవల ఇస్లాం మతాన్ని కించ పరిచే విధంగా వుందని ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అప్పట్లో రష్డీకి వ్యతిరేకంగా భారత్ సహా అనేక దేశాల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇరాన్ సహా అనేక దేశాల్లో ఈ నవలను నిషేధించారు. ఈ నవల తరువాత రష్డీని అంతం చేస్తామని ఉగ్రవాద సంస్థల నుంచి బెదిరింపులు రాసాగాయి.

**అమెరికా ఖండన:** కాగా సాల్మన్ రష్డీపై జరిగిన దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికా అధ్యక్ష భవనం ప్రతినిధి ఈ మేరకు శనివారం నాడు ప్రకటన విడుదల చేశారు. ఈ దాడి అత్యంత భయానకమైనది. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో వుంది. రష్డీ వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని అధ్యక్ష భవనం పేర్కొ ంది. రష్డీని కాపాడేందుకు ప్రయత్నించిన వారికి కృతజ్ఞతలు తెలిపింది.

**శశిధరూర్ ఖండన:** రష్డీపై జరిగిన దాడిని కేంద్ర మాజీ మంత్రి శశిధరూర్ ఖండించారు. తీవ్రంగా గాయపడ్డ రష్డీ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

14-8-2022 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
తదియ రా.12-40; పూర్వాభాద్ర రా.1-48
వర్జ్యం ఉ.8-47 ల 10-19
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**కన్య:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృశ్చికం:** వృథా కాలక్షేపం చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** అనుకున్న పనులు కొంత ఆలస్యంగా పూర్తవుతాయి. గృహ ప్రాప్తి.

**కుంభం:** కుటుంబ ఖర్చులు అధికం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఓర్పుతో ఉండండి. నూతన గృహ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 440

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు13: రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 440 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,28,911 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 28,899మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,69,80,005 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,21,249మంది కోలుకోగా (99.08శాతం) శనివారం 652మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 3551కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జీహెచ్ఎంసి పరిధిలో 195 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో5, భద్రాద్రి కొత్తగూడెంలో9, జగిత్యాలలో5, జనగామ్‌లో6, జయశంకర్ భూపాలపల్లిలో0, జోగులాంబ గద్వాలలో4, కామారెడ్డిలో7, కరీంనగర్‌లో10, ఖమ్మంలో13, కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో2, మహబూబ్‌నగర్‌లో6, మహబూబాబాద్‌లో9, మంచిర్యాలలో6, మెదక్‌లో11, మేడ్చల్ మల్కాజిగిరిలో36, ములుగులో0, నాగర్‌కర్నూల్‌లో5, నల్లగొండలో18, నారాయణపేటలో3, నిర్మల్‌లో0, నిజామాబాద్‌లో7, పెద్దపల్లిలో9, రాజన్నసిరిసిల్లలో6, రంగారెడ్డిలో28, సంగారెడ్డిలో8, సిద్దిపేటలో8 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

## పిఎంయు యూనిట్లు

ఎనిమియా ప్రభావం ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రికొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమురం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో ఈ కిట్‌ను ఇవ్వనున్నట్లు మంత్రిహరీష్ రావు తెలిపారు. తద్వారా 1.50 లక్షలమంది గర్భిణీలకు లబ్ది చేకూరనుందన్నారు. ఒక్కో కిట్‌విలువ రూ.2000 ఉంటుందన్నారు. రెండు సార్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కిట్‌లో న్యూట్రిషన్ మిక్స్ పౌడర్ 2 కిలోల బాటిల్స్, ఒక కిలో ఖర్జూర, ఐరన్ సిరప్4బాటిల్స్, 500గ్రాముల నెయ్యి ఉంటుందని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 13.30 లక్షల కేసీఆర్ కిట్ లబ్దిదారులు ఉన్నారని తెలిపారు. వారికి రూ. 1200 కోట్ల డబ్బు అందుతుందని చెప్పారు. టీఆర్‌ఆర్ మెడికల్ కాలేజీ విద్యార్థులను రీ అలకేట్ చేయమని కేంద్రం నుంచి ఉత్తర్వులు వచ్చాయని, మెరిట్ ఆధారంగా మంగళవారం లోగా సర్దుబాటు చేస్తామన్నారు. మిగతా రెండు కాలేజీలకు సర్దుబాటు ఉత్తర్వులు రాగానే వారికి కూడా కౌన్సెలింగ్ నిర్వహిస్తామని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/08/22

| DAY - SINGAM SERIES Dr No:147 | DAY - KUIL SERIES Dr No:147 |
|---|---|
| 1st Prize Rs.100000/- 447562 | 1st Prize Rs.100000/- 589216 |
| 2nd Prize Rs.7000/- 32277 | 2nd Prize Rs.7000/- 38703 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10822 12504 46931 47530 52045 | 21346 22678 24889 34244 40615 |
| 63242 72503 87184 99645 99783 | 59823 69437 73608 76576 85926 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0007 1371 2570 3592 3789 5723 7203 | 0074 1128 2362 2411 4170 5158 6030 |
| 7375 8906 9483 | 7540 8895 9928 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0449 4135 4897 7568 7655 7952 8096 | 0874 1064 1288 2584 2841 5029 5476 |
| 8552 8883 9811 | 7351 9173 9432 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1419 3427 4777 6317 7871 9487 | 0072 1745 3556 4718 6150 7601 9354 |
| 0094 1603 3509 4795 6322 8099 9509 | 0129 1826 3572 4939 6188 7652 9475 |
| 0235 1660 3599 4892 6465 8122 9553 | 0222 1845 3626 4995 6320 7782 9498 |
| 0327 1735 3734 5181 6603 8184 9678 | 0450 1879 3717 5151 6440 7914 9514 |
| 0382 1797 4032 5264 6668 8216 9687 | 0497 2020 3793 5164 6475 8102 9627 |
| 0517 2261 4052 5290 6841 8293 9723 | 0790 2075 3967 5258 6695 8134 9658 |
| 0753 2336 4168 5292 6929 8593 9759 | 0797 2163 4033 5301 6795 8149 9665 |
| 0803 2350 4253 5384 7020 8758 9896 | 0836 2272 4041 5335 6876 8187 9878 |
| 0890 2416 4277 5475 7330 8881 9919 | 0887 2426 4094 5477 7003 8614 9886 |
| 1026 2498 4353 5546 7437 8951 9928 | 0939 2497 4210 5514 7427 8634 9902 |
| 1092 2572 4365 5852 7472 9084 | 0994 2751 4251 5656 7517 8697 |
| 1135 2620 4435 5915 7539 9156 | 1018 3202 4257 5816 7528 8714 |
| 1138 3013 4438 6158 7561 9188 | 1130 3362 4352 5825 7559 8848 |
| 1304 3348 4579 6213 7617 9247 | 1254 3399 4425 5976 7567 8995 |
| 1340 3381 4745 6225 7727 9270 | 1481 3486 4709 6014 7583 9352 |

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:13/08/22

| DAY - ROSA SERIES Dr No:147 | DAY - DEER SERIES Dr No:147 |
|---|---|
| 1st Prize Rs.100000/- 362138 | 1st Prize Rs.100000/- 782245 |
| 2nd Prize Rs.7000/- 70539 | 2nd Prize Rs.7000/- 38395 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04664 19137 20302 51949 60233 | 01168 15206 58405 60327 67282 |
| 67572 71391 71565 82664 85836 | 70502 72799 73616 78064 82498 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0103 1175 1495 2937 4131 4307 8001 | 1133 1279 2547 2724 3004 3613 3869 |
| 8030 8502 8817 | 3965 4895 9865 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0651 1432 1699 2252 6547 7058 7121 | 0022 2770 3228 4239 5134 6735 6953 |
| 7596 8654 8758 | 7803 8871 9823 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1729 3417 3996 6263 7835 9402 | 0032 1594 2946 4396 6484 8025 9245 |
| 0204 1804 3461 4310 6314 7892 9405 | 0165 1651 3025 5053 6548 8160 9318 |
| 0431 1886 3468 4419 6324 8051 9416 | 0202 1674 3089 5119 6656 8274 9462 |
| 0431 2055 3492 4464 6451 8148 9471 | 0279 1735 3408 5196 6662 8330 9547 |
| 0547 2082 3506 4565 6480 8245 9498 | 0564 1829 3461 5274 6666 8355 9582 |
| 0604 2387 3517 4667 6517 8288 9568 | 0617 1845 3493 5347 6739 8373 9614 |
| 0623 2416 3526 4683 6728 8315 9634 | 0669 1876 3707 5383 7064 8374 9732 |
| 0743 2562 3616 4989 6862 8503 9760 | 0707 1895 3781 5727 7184 8483 9817 |
| 0847 2661 3676 5023 7064 8578 9802 | 0908 1921 3787 5872 7276 8542 9862 |
| 1081 2681 3685 5234 7089 8773 9851 | 1217 2170 3929 6013 7338 8685 9948 |
| 1126 2853 3693 5442 7274 8785 | 1330 2639 3958 6089 7400 8848 |
| 1325 3134 3876 5747 7376 9073 | 1390 2723 3993 6216 7544 8903 |
| 1462 3164 3887 5963 7664 9197 | 1465 2740 4079 6293 7628 8973 |
| 1504 3201 3979 5972 7733 9311 | 1507 2891 4205 6335 7645 8988 |
| 1613 3363 3983 5993 7805 9374 | 1592 2914 4320 6420 7909 9093 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/08/22

| DAY - THANGAM SERIES Dr No:147 | DAY - VAIRAM SERIES Dr No:6 |
|---|---|
| 1st Prize Rs.100000/- 461753 | 1st Prize Rs.50000/- 643879 |
| 2nd Prize Rs.7000/- 17268 | 2nd Prize Rs.7000/- 02463 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03542 07924 26279 39334 43486 | 00931 05498 06750 20017 28784 |
| 61786 69613 72306 77769 99128 | 32780 68521 72403 86548 87707 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0072 0378 0875 2668 3163 3840 6085 | 0256 0761 2091 6025 6261 6965 7313 |
| 7588 7992 8844 | 7870 9016 9404 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0243 1515 2193 5686 6938 7746 8128 | 1441 1687 2067 2506 3360 6386 6690 |
| 8216 8757 9456 | 8305 8362 9758 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0006 1755 3338 5089 6347 7941 9029 | 0037 1293 2688 3800 4810 6498 8562 |
| 0098 1828 3344 5150 6415 7975 9045 | 0039 1297 2692 3827 4812 6925 8826 |
| 0164 2197 3356 5223 6553 8164 9216 | 0102 1307 2823 3929 5007 6944 8865 |
| 0254 2243 3397 5295 6766 8207 9267 | 0220 1365 2864 3938 5285 6983 8959 |
| 0283 2352 3597 5585 6784 8296 9386 | 0486 1543 2988 4008 5313 7026 9241 |
| 0367 2362 3759 5593 6805 8365 9415 | 0558 1586 3134 4093 5342 7155 9436 |
| 0881 2579 4210 5629 6830 8372 9679 | 0643 1656 3136 4237 5483 7278 9445 |
| 1015 2659 4289 5968 7099 8405 9683 | 0830 1789 3172 4359 5561 7280 9866 |
| 1027 2734 4456 6122 7448 8416 9750 | 0904 1799 3202 4422 5565 7389 9950 |
| 1078 2770 4632 6171 7449 8465 9788 | 0990 2068 3241 4454 5773 7396 9982 |
| 1189 2771 4710 6216 7575 8609 | 0991 2137 3306 4463 5914 7687 |
| 1426 2935 4888 6251 7596 8711 | 0992 2170 3431 4558 6069 7738 |
| 1485 3043 4938 6276 7653 8819 | 1052 2221 3449 4565 6242 7919 |
| 1584 3049 4988 6283 7756 8889 | 1094 2459 3597 4690 6286 8186 |
| 1709 3209 5009 6308 7912 8998 | 1208 2553 3704 4796 6494 8218 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/08/22

| DAY - NALLANERAM SERIES Dr No:147 | DAY - MANI SERIES Dr No:6 |
|---|---|
| 1st Prize Rs.50000/- 618743 | 1st Prize Rs.50000/- 639803 |
| 2nd Prize Rs.7000/- 10901 | 2nd Prize Rs.7000/- 99923 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 27492 30601 48435 49175 58025 | 13036 14255 27173 30829 39937 |
| 63186 64382 64416 67013 92596 | 40542 56719 67049 77346 80018 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1451 2719 3307 3372 4037 4454 5751 | 0080 0462 1838 2756 3735 6091 6646 |
| 5824 8458 9228 | 6904 7271 7413 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0716 0874 1994 3135 3730 3759 4273 | 1124 1398 1426 1548 3824 4407 5788 |
| 5296 5402 6281 | 6096 6910 9294 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1977 2794 4278 5323 7040 8281 | 0075 1974 3729 5451 6600 8346 9419 |
| 0122 2026 2852 4303 5519 7193 8431 | 0166 1980 3949 5460 6954 8371 9441 |
| 0235 2038 2886 4344 5712 7282 8819 | 0263 2101 4020 5493 7114 8436 9602 |
| 0339 2106 2995 4435 5766 7370 8925 | 0710 2153 4025 5558 7115 8653 9617 |
| 0466 2109 3170 4505 6135 7387 9069 | 0745 2411 4181 5645 7181 8678 9674 |
| 0700 2179 3474 4608 6155 7627 9285 | 0758 2554 4190 5793 7811 8705 9712 |
| 0913 2243 3489 4619 6223 7638 9321 | 0803 2995 4236 6020 7826 8755 9794 |
| 1055 2290 3568 5014 6340 7679 9758 | 1004 3059 4397 6034 7866 8802 9899 |
| 1265 2295 3584 5101 6405 7709 9787 | 1039 3321 4579 6041 7873 8814 9914 |
| 1283 2320 3613 5115 6450 7715 9933 | 1126 3336 4637 6157 7956 8875 9973 |
| 1430 2469 3895 5129 6524 7846 | 1274 3350 4688 6159 8080 8986 |
| 1502 2649 3987 5178 6774 7913 | 1365 3440 4954 6234 8144 9016 |
| 1574 2667 4028 5222 6888 7945 | 1633 3452 5039 6325 8196 9248 |
| 1742 2709 4121 5230 6910 7996 | 1684 3622 5090 6329 8262 9290 |
| 1931 2731 4189 5295 6987 8163 | 1903 3710 5158 6581 8321 9398 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/08/22

| DAY - KUMARAN SERIES Dr No:147 | DAY - VISHNU SERIES Dr No:147 |
|---|---|
| 1st Prize Rs.50000/- 252956 | 1st Prize Rs.50000/- 862699 |
| 2nd Prize Rs.7000/- 45609 | 2nd Prize Rs.7000/- 37671 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06520 19320 19678 22003 44566 | 01777 07642 15346 19188 27017 |
| 50595 56154 58018 68025 68095 | 30652 33123 64452 72880 77793 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1540 2553 2972 3703 5666 7395 8534 | 0373 0495 3017 4063 5193 5755 5795 |
| 9225 9564 9750 | 6580 8192 9882 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0249 2198 3146 3218 4314 6242 6624 | 1368 1392 1959 2475 3652 4661 5820 |
| 7696 8542 9594 | 6467 7720 9303 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 2182 2925 4280 6160 7274 8864 | 0113 1143 3088 4279 5671 6902 8876 |
| 0101 2269 2935 4538 6321 7425 8909 | 0119 1177 3103 4376 5676 6908 8966 |
| 0317 2296 2989 4550 6359 8154 9163 | 0277 1332 3132 4418 5697 7095 9018 |
| 0333 2314 3242 4592 6376 8168 9261 | 0302 1460 3331 4519 6024 7255 9137 |
| 0467 2339 3288 4682 6593 8275 9403 | 0330 1597 3471 4568 6025 7316 9210 |
| 0874 2416 3358 4840 6611 8304 9426 | 0334 1599 3620 4800 6039 7433 9274 |
| 1057 2463 3455 4925 6616 8326 9613 | 0467 1828 3621 4852 6130 7453 9339 |
| 1075 2464 3607 5119 6667 8422 9625 | 0492 2055 3648 4915 6305 7467 9535 |
| 1145 2572 3627 5226 6723 8470 9810 | 0548 2064 3773 5158 6336 8140 9773 |
| 1205 2649 3648 5312 6727 8543 9927 | 0570 2073 3877 5172 6414 8163 9945 |
| 1286 2663 3728 5617 6764 8546 | 0606 2219 3902 5239 6570 8167 |
| 1446 2703 3900 5817 6924 8609 | 0892 2394 3929 5283 6714 8254 |
| 1499 2720 3976 5835 7061 8621 | 1028 2441 4212 5495 6746 8316 |
| 1857 2872 4049 5906 7134 8655 | 1055 2505 4224 5539 6817 8549 |
| 2005 2923 4165 5987 7154 8758 | 1088 3013 4265 5569 6863 8852 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/08/22

| SWARNALAXMI SERIES Dr No:147 | DAY - LION SERIES Dr No:6 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952416 | 1st Prize Rs.50000/- 527240 |
| 2nd Prize Rs.7000/- 39914 | 2nd Prize Rs.7000/- 51549 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17732 28204 28826 39428 41547 | 16402 27946 38584 49510 49748 |
| 52944 63642 74719 85373 96255 | 51153 62376 73705 84284 95992 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 1099 2411 4072 4791 5523 7855 | 3359 3965 4741 4937 5500 6965 7187 |
| 8220 8342 9274 | 7955 9043 9775 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0507 0714 2772 2937 4088 4253 5790 | 0180 2073 4162 4280 4327 4449 6347 |
| 5973 7826 7949 | 7853 8509 8837 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0282 2050 3344 5294 6772 7973 8939 | 0052 1497 3111 4380 6531 7871 9312 |
| 0300 2118 3374 5314 6831 7994 9451 | 0091 1572 3178 4389 6575 7907 9330 |
| 0381 2174 3446 5711 6952 8056 9464 | 0191 1592 3258 4403 6622 8186 9397 |
| 0388 2230 3520 5720 7096 8091 9512 | 0314 1709 3324 4462 6736 8249 9444 |
| 0490 2298 3599 5748 7147 8177 9573 | 0379 1759 3331 4802 6741 8672 9552 |
| 0635 2331 3681 5828 7179 8183 9684 | 0573 1893 3383 5041 6744 8750 9567 |
| 0718 2487 3697 5879 7224 8340 9725 | 0712 1923 3653 5060 6819 8784 9602 |
| 0979 2568 3943 5984 7308 8444 9771 | 0829 1997 3781 5320 6829 8792 9707 |
| 1221 2581 4136 6080 7480 8475 9957 | 1068 2284 3858 5660 6868 8847 9809 |
| 1358 2736 4689 6173 7542 8545 9965 | 1099 2297 3928 5669 7225 8985 9898 |
| 1536 2805 4734 6303 7710 8663 | 1109 2360 4179 5872 7437 9024 |
| 1545 2876 4763 6434 7810 8758 | 1125 2479 4231 6058 7477 9037 |
| 1819 2884 4808 6556 7850 8832 | 1149 2544 4232 6378 7519 9047 |
| 1917 2928 4875 6709 7856 8857 | 1157 2748 4348 6462 7605 9179 |
| 1966 3238 5001 6740 7957 8901 | 1369 2820 4375 6508 7713 9249 |

## అభివృద్ధి జరుగుతుందంటే వెంటనే రాజీనామా చేస్తా

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన ప్రకటన

**భువనగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తను రాజీనమా చేస్తే భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు అభివృద్ధి అయితాయంటే ఎంపి పదవికి రాజీనామా చేస్తానని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం భువనగిరి పట్టణంలో వివాహ వేడుకకు హాజరై విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పడం కాంగ్రెస్ పార్టీకి శుభ పరిణామమని అన్నారు. అద్దంకి దయాకర్ చిన్నపిల్లవాడని, అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు అధిష్ఠానం చూసుకుంటుంది అన్నారు. రాష్ట్రంలో మునుగోడు ఉప ఎన్నికలు సెమీఫైనల్‌గా మారాయని అన్నారు. తనను సంప్రదించకుండానే కాంగ్రెస్ పెద్దలు కమిటీలు వేశారని, కమిటీ వేసినవారే అంతాచూసుకుంటారని అన్నారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అక్కడక్కడ ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే ఫామ్‌హౌజ్, ప్రగతిభవన్ నుండి బయటకు వస్తాడని ఎద్దేవా చేశారు. ఎక్కడ ఉప ఎన్నిక ఉంటే ఆ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి వరాలు కురిపిస్తాడని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ డబుల్ బెడ్‌రూంలు ఇళ్ళు పూర్తిగా నిర్మాణం కాలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రంలో అప్పులు పేరుకుపోయాయని, రాష్ట్రంలో నిరుద్యోగులపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదని అన్నారు. రాష్ట్రంలో కొత్త ఫెన్షన్లు ఇస్తామని అంటున్నారని ఇంట్లో ఎంతమంది అర్హులు ఉన్నా వారందరికి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్లు ఈరపాక నర్సింహ్మా, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, నాయకులు శ్రీనివాస్, మల్లేశ్, పుట్ట గిరిష్ కుమార్, ప్రవీణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్ల దాటిన సందర్భంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు శనివారం నాడు జంట నగరాలలో పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పోలీసులతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశాయి. ట్యాం క్‌బండ్, సికింద్రాబాద్ సహా పలుచోట్ల జరిగిన ఈ వేడుకల్లో ఆయా ప్రాంతాల పోలీసులు జాతీయ పతాకాలు చేతపూని, తమ వాహనాలకు వాటిని కట్టి ర్యాలీ నిర్వ హించారు. ప్రతీచోట ఐదారు కిలోమీటర్ల దూరం వరకు ఈ ర్యాలీలు కొనసాగాయి. ర్యాలీలలో పోలీసులతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధు లు, యువకులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ట్రై కలర్ బెలూన్ల ఎగురవేత అందరిని అలరించాయి. ట్యాంక్‌బండ్ సహా పలుచోట్ల పోలీసులతో పాటు యువకులు ట్రై కలర్ బ లూన్లను గాలిలో ఎగుర వేసి జాతీయ పతాకానికి శాల్యూట్ చేయడం అందరిని ఆకర్షించింది. ఈ సందర్భంగా అందరు జాతీయ గీతాలపన చేశారు. కాగా ఈ వేడుకల ను సిటీ పోలీసు ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏ ర్పాటు చేశారు. ర్యాలీలు జరిగిన ప్రాంతాలలో పోలీసు పహారా భారీగా వుండడం గమనార్హం. మరోవైపు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా జంట నగరాలు, శివార్లలో ప్రతీ ఇంటిపైన జా తీయ జెండాలు ఎగుర వేయడం మరింత పెరిగింది. నిన్నమొన్నటితో పోలిస్తే శనివారం నాడు ప్రతీ ఇంటిపైనా, కార్యాలయాలు, వాహ నాలపైనా జాతీయ జెండాలు రె పరెపలాడాయి. వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడడంతో పంద్రాగస్టు కంటే ముందే జెండా పండగ వచ్చినట్లుగా వుంది.





### వజ్రోత్సవాల్లో ర్యాలీ.. పాల్గొన్న మంత్రి

**ఘట్‌కేసర్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో శనివారం జరిగిన ర్యాలీలో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఘట్‌కేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ జరిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రహదారి పొడువునా మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. మేడ్చల్ జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, అధికారులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### 15 కేంద్రాల్లో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

## మూల్యాంకనం ప్రారంభం

### నెలాఖరులో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 1 నుంచి ప్రారంభమై 10న ముగిసిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం శనివారం నుంచి రాష్ట్రంలోని 15 కేంద్రాల్లో ప్రారంభమైంది. మూల్యాంకనాన్ని మూడు విడతల్లో కొనసాగించనున్నారు. ఈ నెల 23 వరకు మూల్యాంకనాన్ని ముగించి నెలాఖరులో ఫలితాలను విడుదల చేయడానికి ఇంటర్ బోరఢు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనాన్ని మూడు విడతల్లో చేపట్టనున్నారు. శనివారం నుంచి మొదటి విడత ప్రారంభం కాగా.. రెండో విడతను ఆగస్టు 16 నుంచి.. మూడో విడత మూల్యాంకనంను ఆగస్టు 18 నుంచి ప్రారంభించనున్నారు. ఆగస్టు 23 వరకు మూల్యాంకనాన్ని ముగించాలని ఇంటర్ బోర్డు ప్రణాళికలను రూపొందించింది. శనివారం ప్రారంభమైన మూల్యాంకనంలో సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ ప్రారంభం కానున్నాయి. 16 నుంచి ప్రారంభమయ్యే మూల్యాంకనంలో ఫిజిక్స్, ఎకనామిక్స్, బోటనీ, జువాలజీ ప్రారంభమవుతాయి. ఇక మూడో విడతలో ఆగస్టు 18 నుంచి ప్రారంభమయ్యే మూల్యాంకనంలో కెమిస్ట్రీ, కామర్స్, హిస్టరీ సబ్జెక్టులున్నాయి.

### 'కాళేశ్వరం' అవినీతిపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో

## విచారణ జరిపించాలి

### రణ దీక్ష చేపట్టిన టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు, జరిగిన అవినీతిపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ డిమాండ్ చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన శనివారం రణ దీక్ష చేపట్టారు. సాయంత్రం 4 గంటల వరకు రణ దీక్షను కొనసాగించారు. కోదండరామ్ మాట్లాడుతూ కాళేశ్వరం బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నష్టపోయిన వారిని తక్షణమే ఆదుకోవాలని కోదండరామ్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టు డిజైన్ లోపం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నర్ భద్రాచలం వెళుతున్నారని తెలిసి పోటీగా సీఎం కేసీఆర్ అక్కడ పర్యటించారని అన్నారు. మేడిగడ్డ, మంచిర్యాల ప్రాంతాలను సీఎం ఎందుకు సందర్శించలేదని కోదండరామ్ ప్రశ్నించారు. బాధితులను ఆదుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. సంతకాల సేకరణ, వినతిపత్రాల సమర్పణతోపాటు అవసరమైతే పాదయాత్ర చేస్తామని కోదండరామ్ స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, చిత్రంలో అయిలి వెంకన్నగౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న

### జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

### సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి) ఆగస్టు 13, ప్రభాతవార్త:** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయకమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. శనివారం చిక్కడపల్లిలోని కమిటీ రాష్ట్ర కార్యాలయంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజన రాజ్యస్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 372వ జయంతి ఉత్సవాలను 16న చిక్కడపల్లిలోని సంఘం రాష్ట్ర కార్యాలయం ఆవరణలో నిర్వహించబోతున్నామని, ముఖ్యఅతిథులుగా ఎక్సైజ్ శాఖ మంత్రి వి.శ్రీని వాస్‌గౌడ్, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, మాజీ ఎంపిలు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, మధుయాష్కీగౌడ్, మల్లు రవి, ఎం.అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, వివేక్‌గౌడ్, రాజాసింగ్, ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్ తదితరులు పాల్గొంటారన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి గౌడ, దళిత బహుజనులు పాల్గొంటారని, కళాకారుల ఆట-పాట, ధూం-ధాం వంటి సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులను నియమించిన బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పలువురుని రాష్ట్ర ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులుగా నియమించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన డా.కాసం వెంకటేశ్వర్లు యాదవ్‌ని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించారు. అదేవిధంగా రాష్ట్ర అధికార ప్రతినిధులుగా సంగారెడ్డి జిల్లాకు చెందిన సిహెచ్ విఠల్, నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన కట్టా సుధాకర్, కామారెడ్డి జిల్లాకు చెందిన ఎర్రం రెడ్డి రచనా రెడ్డిలను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## దేశ సమైక్యత కోసం ప్రాణాలిచ్చిన యువ నేత రాజీవ్‌గాంధీ

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసం ప్రాణాలు ఇచ్చిన యువ నాయకుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు అన్నారు. శనివారం రాజీవ్‌గాంధీ సద్భావన యాత్ర సందర్భంగా రాజీవ్‌గాంధీ జ్యోతి కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ జ్యోతి గాంధీ భవన్‌కు చేరుకుంది. మాజీ ఎంపి వి.హనుమంతరావు, సీనియర్ నాయకులు కుమార్‌రావు, యూత్‌కాంగ్రెస్ నాయకులు అనిల్‌యాదవ్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్, సీనియర్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్‌లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశం కోసం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేశారన్నారు. దేశ సమైక్యత కోసం ప్రాణాలు అర్పించారన్నారు. టెక్నాలజీని తీసుకుని రావడంలో, యువతను రాజకీయాల్లోకి తీసుకురావడంలో రాజీవ్‌గాంధీ చేసిన సేవలు ఎన్నడూ మరవలేమన్నారు. ఎంతో మంది ప్రధానమంత్రులు పనిచేశారని, కానీ రాజీవ్‌గాంధీకి వాళ్లకి వ్యత్యాసం ఉందన్నారు. నరేంద్రమోడి ప్రజలను మోసం చేశారని, నల్లధనం తీసుకుని వచ్చి పేదలకు 15లక్షలు ఇస్తానని మోసం చేసిన వ్యక్తి నరేంద్రమోడి అన్నారు. అడ్డగోలుగా నిత్యావసర ధరలు పెంచుతూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రజలకు దూరంగా తిరుగుతున్న వ్యక్తికి నప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను అమలు చేసినప్పుడే ఆయన ఆత్మకుశాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ సద్భావన యాత్ర కమిటీ అధ్యక్షులు రమేష్, కార్యదర్శులు ఆర్ దొరైవెలు, తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ సుజేంద్ర శెట్టి, గోమదేశను అయ్యరు, రాల్ఫ్, మాణిక్యారెడ్డిలు పాల్గొన్నారు.

## నైనా జైస్వాల్‌ను వేధించిన నిందితుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అంత ర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్‌ను ఇన్‌స్టాగ్రాం, ఫేస్ బుక్‌లలో అసభ్య కరంగా మెసేజ్‌లు పంపుతూ వేధిస్తున్న నేరగాడిని సైబర్ క్రైం పోలీసు లు అరెస్టు చే శారు. ఇతడిని హైదరాబాద్‌కు చెందిన శ్రీకాం త్‌గా గుర్తించారు. కొన్ని రోజులుగా జైస్వాల్‌ను శ్రీకాంత్ వేధిస్తుండడంతో బాధితురాలు శుక్రవారం నాడు దీనిపై సిసిఎస్‌లోని సైబర్ క్రైం పోలీసులకు ఫి ర్యాదు చేయడం తెలిసిందే. ఇంతకు ముందు ఒకసారి జైస్వాల్‌ను శ్రీకాంత్ వేధించగా అప్పుడు పోలీసులు చిన్నపాటి కేసుతో మందలించి, కౌన్సిలింగ్ ఇచ్చి వదిలి వేయడం విదితమే. అయినా ఇతను తన తీరు మార్చు కోకుండా మళ్లీ జైస్వాల్‌ను వేధించసాగాడు. దీంతో ఈసారి పలు సెక్షన్ల కింద నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

## బిసిల భవిష్యత్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్

### ● హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** బిసిల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా నిస్వార్థంగా గత ఇరవైఐదు సంవత్సరాలుగా బిసిల అభివృద్ధికి తోడ్పడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ జాతీయ స్థాయిలో బిసి సంఘాలకు సారథ్యం వహించడం చాలా గొప్ప విషయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈమేరకు జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం హైదరాబాద్‌కు వచ్చిన జాజుల రాంనగర్‌లోని దత్తాత్రేయ ఇంటికి వెళ్లగా శాలువా కప్పి గజమాలతో సత్కరించారు. అనంతరం వివిధ బిసిసంఘాలు, కుల సంఘాల నేతలను ఉద్దేశించి దత్తాత్రేయ మాట్లాడుతూ పిన్నవయస్సులోనే చాలా అంకితభావంతో విద్యార్థి దశనుంచి ఒకేవాదం ,ఒకే నినాదంతో ఎక్కడ పదవులు ప్రలోభాలకు ఆశపడకుండా శ్రీనివాస్‌గౌడ్ నేటివరకు బిసి వాదంతో పనిచేసినందుకు దానికి తగిన గౌరతమే జాతీయ స్థాయి పదవి వరిం చిందన్నారు. శ్రీనివాస్‌గౌడ్ బిసిలకు భవిష్యత్ నాయకుడని బిసిలకు మరింత సేవ చేయాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిసి కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, కనకాల శ్యాంకురుమ, కుల్కచర్ల శ్రీనివాస్, తాటికొండ విక్రంగౌడ్, బడేసాబ్, మణిమంజరి, సదానందం, బత్తిని రాజు, మాదేశి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించిన అనంతరం మాట్లాడుతున్న బండారు దత్తాత్రేయ

## పిఇ సెట్ దరఖాస్తు గడువు 30కి పెంపు

### సెప్టెంబర్ రెండో వారంలో శారీరక పరీక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పిజికల్ ఎడ్యుకేషన్(పీఈ) కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2022 దరఖాస్తు గడువును మరోసారి పొడిగించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఆగస్టు 30 వరకు పెంచినట్టు పీఈసెట్-2022 కన్వీనర్ ప్రొపెసర్ వి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 3,342 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. బీపీ ఈడీ వారు 1935 మంది.. డీపీఈడీ వారు 1407 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. గడువు పెంపును అభ్యర్థులు ఉపయో గించు కోవాలని సూచించారు. శారీరక్ష పరీక్షలను సెప్టెంబర్ రెండో వారంలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

## శ్రీకాంతాచారి ఆశయసాధనకు బిజెపి కృషి

### తెలంగాణ అమరవీరులను మరిచిన కెసిఆర్ ప్రభుత్వం : బండి సంజయ్

**మోత్కూర్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి పనిచేస్తుందని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. 3వ విడత ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా పొడిచేడు గ్రామానికి శనివారం విచ్చేసిన సందర్భంగా శ్రీకాంత్‌చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఆశయాలతో, ఎంతోమంది అమరులతో నిర్మించుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబ పాలనలో అవినీతి, నియంతృత్వ దోరణులకు టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆధ్ యం పోస్తుందని కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంబిఏ పూర్తిచేసిన గ్రామ విద్యార్థి శ్రీనివాస్ బండి సంజయ్‌ని కలిసి ఎన్నో ఉన్నతమైన చదువులుచదివిన మా యాదవ కులానికి గొర్రెలు కాసుకోమని చెప్పడం పట్ల మా ఆత్మఘోషిస్తుందని, తెలంగాణలో ఉండే నిరుద్యోగులకు కేసీఆర్ ఇలాంటి కానుక ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. అలాగే తెలంగాణ అమరవీరుల ఆశయాలను ప్రభుత్వం మరచిందని అన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడి మరణించిన అమరుల కుటుంబాలని న్యాయం చేయాలని అన్నారు. అలాగే తెలంగాణలో పేదల బతుకులు మారాలంటే బిజెపితోనే సాధ్యపడుతుందని అన్నారు. ఎన్నికలు వస్తేనే అంబేద్కర్, జయశంకర్‌లు గుర్తుకువస్తారని, ఎన్నికల సమయంలో హామీలు కుమ్మరించి అనంతరం హామీలు గాలికి వదిలేస్తారని అన్నారు. జయశంకర్ బతికి ఉన్నప్పుడు తెలంగాణ కోసం పనిచేస్తున్న వ్యక్తని అవమాన పర్చావని నిప్పులు చెరిగారు. 8 సంవత్సరాల కాలంలో అనేక మంది రైతులు చనిపోతే వారిని గాలికి వదిలేసి పంజాబ్‌లో ఆత్మహత్య చేసుకున్న రైతులకు పరిహారం అందించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటి జీవిత రాజశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షుడు పివి.శ్యాంసుందర్ రావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రాంచంద్రయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు బయ్యని చంద్రశేఖర్, కొనతం నాగార్జునరెడ్డి, బొట్టు అబ్బయ్య, బిజెపి పార్లమెంట్ ఇంచార్జి గంగిడి మనోహర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, బయ్యని రాజు, కడియం కళ్యాణ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హోంగార్డు అంటూ ట్విట్టర్ ప్రొఫైల్‌ను మార్చిన కోమటిరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి వార్తల్లో నిలిచారు. గత కొంత కాలంగా అసహనంతో ఉన్న కోమటిరెడ్డి ఈ సారి ఏకంగా పార్టీ నేతలు వ్యాఖ్యానించిన హోంగార్డు అంశాన్ని తీసుకుని ట్విట్టర్ ప్రొఫైల్‌ను మార్చారు. హోంగార్డు అంటూ చేసిన వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీలో ఐపిఎస్‌లు ఉన్నారని, వాల్లే పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తారని తాము కేవలం హోంగార్డులమేనని తమతో ఏమీ కాదంటూ వ్యంగ్యాస్త్రాలు వదిలారు. శనివారం ఏకంగా ట్విట్టర్ ప్రొఫైల్‌లో తాను కాంగ్రెస్ హోంగార్డును అంటూ పేర్కొన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి మంత్రి, ప్రస్తుతం ఎంపిని అంటూ పేర్కొంటూ మూడు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్ పార్టీకి హోంగార్డుగా పనిచేస్తున్నానని ట్విట్టర్ ఖాతాలో మార్పులు చేశారు. తనపై చేసిన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెప్పినప్పటికీ కోమటిరెడ్డి ట్విట్టర్ ప్రొఫైల్‌లో కాంగ్రెస్‌కు హోంగార్డు అంటూ మార్పులు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఆ తరువాత కొద్ది సమయానికి తన నిర్ణయాన్ని మార్చుకున్న కోమటిరెడ్డి మూడు దశాబ్దాలకుపైగా కాంగ్రెస్‌కు హోంగార్డు అనే పదాన్ని తొలగించారు.

## పెళ్లికి నిరాకరించారని ప్రేమికుల ఆత్మహత్య

**పాలకుర్తి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** పెళ్లికి పెద్దలు నిరాకరించారని కలత చెందిన ప్రేమికులు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని బిక్యానాయక్ పెద్దతండా గ్రామంలో జరిగింది. ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బిక్యా నాయక్ పెద్దతండాకు చెందిన బానోత్ వినోద, దేవేందర్ కుమార్తె బానోతు దీపిక(16) అదే గ్రామానికి చెందిన గుగులోతు పాపా, టిక్యాల కుమారుడు గుగులోతు రాజు (20) కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారని, ప్రేమ వ్యవహారం పెద్దలకు తెలుపగా వారు నిరాకరించారని చెప్పారు. దీంతో మన స్తాపానికి గురైన ఇరువురు గ్రామశివారులోని పల్లెప్రకృతి వనంలో పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారని చెప్పారు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో తీసుకవెళ్లి బాలికకు సైతం మందుతాగించాడని తండా వాసులు ఆరోపించారు. రాజు కారుడ్రైవర్‌గా పనిచేస్తుండగా దీపిక ఇంటర్మీడియట్ చదువుతున్నది. కాగా న్యాయం చేయాలని బాలిక కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. పోలీసులు గ్రామస్థులకు సర్ది చెప్పి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలిక తండ్రి దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లోనూ పోటీ చేస్తా



● గెలిచినా, ఓడినా నాలుగు దశాబ్దాలుగా ప్రజలతోనే ఉంటున్నా

● మీడియాతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

**కొత్తగూడెం, ఆగస్టు 13 - ప్రభాతవార్త:** ఐదు సంవత్సరాల పూర్తి కాలం ఎమ్మెల్యేగా నేనే ఉంటా... వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తా... నేను గెలిచిన నాటి నుంచి నాపై ఓడిపోయిన వ్యక్తి గ్లోబల్ ప్రచారాలతో ప్రజలను గందరగోళ పరుస్తూ పగటికలలు కంటున్నాడని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం బస్టాండ్ సెంటర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తాను రాజీనామా చేస్తాననే గ్లోబల్ ప్రచారాలను పూర్తిగా ఖండిస్తున్నానని, తాను రాజీనామా చేసేది అసలు ఉత్పన్నమే కాదని, నేనెందుకు రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. నేను కోర్టులో కేసు వేశాను. ఈ నెలలో వనమా పదవి పోద్ది... వచ్చే నెలలో అయిపోద్ది.. అని ఏను గెలిచిన మూడున్నర సంవత్సరాల దగ్గర నుంచి గ్లోబల్ ప్రచారాలు చేస్తూ అబూత కల్పనలతో కాలం వెళ్లబుచ్చుతున్నాడని అన్నారు. కోర్టులో ఉన్న వ్యవహారాన్ని బయటకు ఈడుస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని, మాకు న్యాయస్థానంపై పూర్తి నమ్మకం ఉందని, కానీ సదరు ఓడిపోయిన కుట్రదారుడు ప్రజలను మోసం చేసే విధంగా, తప్పుదారి పట్టించే విధంగా చేస్తూ వనమా పని అయిపోయిందని, త్వరలోనే కోర్టులో వ్యతిరేకంగా తీర్పు వస్తుందని, అని కొన్ని ప్రసార సాధనాలకు లీకులు అందిస్తూ కుట్రలు చేస్తున్నాడని అన్నారు. తాను నియోజకవర్గంలోనే నెలకు 27 రోజులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, అనేక ప్రజాభ్యుదయ కార్యక్రమాలు చేస్తున్నానని, రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని, కానీ గెలిచినప్పుడు ప్రజలతో ఉండటం, ఓడినప్పుడు ప్రజలకు దూరంగా ఉండటం తన నైజం కాదని అన్నారు. గెలిచినా, ఓడినా 40 సంవత్సరాల నుంచి ప్రజలతోనే, ప్రజల మధ్యలోనే ఉంటున్నానని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఇంత వాడినయ్యానని, 18 సంవత్సరాలుగా సర్పంచ్‌గా, నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నానంటే అది ప్రజల మద్దతు అభిమానం ఉండబట్టే జరిగిందని అన్నారు. ఎవరికో భయపడి వెనకడుగు వేసే వాడిని కాదని, ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని, నాకు కేసీఆర్, కేటీఆర్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతీ బస్తీ, ప్రతీ వార్డులో నేను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని, ఏ కరెంట్ స్తంభాన్ని అడిగినా, ఏ రోడ్డును చూసినా వనమా అంటే ఏమిటో కనపడుతుందని, పనిగట్టుకొని నామీద, నా కుటుంబం మీద అబండాలు వేసి నా కుటుంబాన్ని అబాసుపాలు చేద్దామనే వాళ్లకి నా అభివృద్ధి సరైన సమాధానమని అన్నారు. అభివృద్ధి అంటేనే వనమా... వనమా అంటేనే అభివృద్ధి అని స్పష్టం చేశారు.


### తెలంగాణ పోలీసు శాఖ

### నోటీసు

అటవీ సంరక్షణ చట్టం 1980 ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం పోలీసు సూపరింటెండెంట్‌కు అనుకూలంగా చెన్నాపురం (వి) వద్ద 1.99 HA, పుసుగుప్ప (వి) వద్ద 1.9462 HA మరియు వద్దిపేట జి.పి. ఉంజుపల్లి (వి) వద్ద 1.987 HA మళ్లింపు కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ మంజూరు చేయబడింది. భద్రాది కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం అటవీ డివిజన్‌లోని అటవీ భూమి. CRPF క్యాంపుల ఏర్పాటు కోసం. 1) F.No.4-TSB227/2021-HYD/367, Dt: 11.02.2022 (చెన్నాపురం), 2) F.No.4-TSB242/2022-HYD/385, Dt: 24.02.2022 (పుసుగుప్ప) 3) F.No.4-TSB241/2022-HYD/478, Dt: 06.05.2022 (ఉంజుపల్లి) పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, ఇంటిగ్రేటెడ్ రీజినల్ కార్యాలయం, హైదరాబాద్ ద్వారా జారీ చేయబడింది. అనుమతుల వివరాలు ప్రభుత్వ పోర్టల్ www.parivesh.nic.in లో అందుబాటులో ఉన్నాయి.

ఉప ఎన్నికలు వస్తేనే టిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోందని,అందుకే నియోజకవర్గ అభివృద్ధి కోసం తానురాజీనామా చేశానని రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. రాజీనామా చేసి, అదే విషయాన్ని నియోజకవర్గంలో ప్రజలకు తెలియజేస్తూ పర్యటిస్తున్నారు. ప్రతి రోజు ఒక మండలంలో ప్రజలు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,తన వెంట వచ్చే అనుయాయులతో సమావేశాలు నిర్వహిస్తూ ఇదే విషయాన్ని చెబుతున్నారు. తన రాజీనామాతో రాష్ట్రంలో 10లక్షల మందికి పెన్షన్లు రాబోతున్నాయని, గట్టుప్పల్ మండలాన్ని ఇచ్చారని, సిఎంకెసిఆర్ మునుగోడుకు వస్తున్నారని చెబుతున్నారుకాగా, మునుగోడు అసెంబ్లీ ఉపఎన్నికలో బిజెపిఓటమే ప్రధానలక్ష్యంగా సిపిఐ,సిపిఎం పార్టీలుముందుకు సాగనున్నాయి.ఇందుకు అనుగుణంగా వ్యూహాలు రచించాలని నిర్ణయించాయి. ఇప్పటికే వేర్వేరుగా పార్టీకార్యకర్తలతో స్థానికంగా సమావేశాలు నిర్వహిస్తున్నాయి. గతంలో అనేకసార్లు సిపిఐ అభ్యర్థులు మునుగోడునుంచి పోటీ చేసి విజయం సాధించారు.అక్కడ ఆపార్టీకి క్యాడర్, ఓటు బ్యాంకుఉంది,సిపిఎం కూడా కొంతమేరకు ఓటుబ్యాంకు కలిగిఉంది. ఈ నేపథ్యంలో తమ అభ్యర్థిని పోటీకి దింపే విషయంపై ఆలోచనను సిపిఐ పెద్దలు విరమించుకున్నట్లు సమాచారం. పోటీ చేస్తే గెలవగలమా? ఒకవేళ గెలవలేని పరిస్థితిఉంటే ఓట్ల చీలికవల్ల బిజెపికి ప్రయోజనం కలుగుతుందా?అనే కోణంలో మల్లగుల్లాలు పడినట్లు సమాచారం.అయితే గతంలో అనేకసార్లు గెలిచినా అది పొత్తువల్లే సాధ్యమైందని, పూర్తిగా సొంత బలమే కారణం కాదని సిపిఐ నాయకులు కొందరు చెబుతున్నారు. అంతేగాక నియోజకవర్గ పునర్విభజనవల్ల గతంలోఉన్నట్లు ఓటుబ్యాంకు కొంతమేరకు తగ్గింది.అన్నికోణాల్లో విశ్లేషించుకున్న సిపిఐ టిఆర్ఎస్‌కు మద్దతుఇచ్చే అవకాశం ఉందని సమాచారం. ఇలా నియోజకవర్గంలో గెలుపును సాధించేందుకు అన్నిపార్టీల నేతలు వ్యూహారచనలు చేసుకోవడంతో పాటు విస్తృత పర్యటనలు చేయడంపై దృష్టి సారించడంతో మునుగోడు రాజకీయం వేడెక్కింది.

# మునుగోడులో పెరిగిన రాజకీయ వేడి

**వై. నాగేశ్వరరావు**

మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ వేడి పుట్టింది. మునుగోడు ఉప ఎన్నికలో గెలిచి సత్తా చాటాలని అధికార పార్టీ టిఆర్ఎస్, బిజెపి,కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలు కూడా భావిస్తున్నాయి. దీనిని మినీ అసెంబ్లీ ఎన్నికల పోరు తరహాలో చూస్తున్నారు. ఈమేరకు అన్ని పార్టీలు ఇప్పుడు మునుగోడు నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ చేశాయి. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారిన మునుగోడు ఉప ఎన్నికల వేళ, నియోజకవర్గంలో ప్రచారహోరు జోరందుకుంది. ప్రచార ప్రణాళికలు, అభ్యర్థులపై కసరత్తుల్లో పార్టీలు మునిగితేలుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డికి వ్యతిరేకంగా చౌటుప్పల్‌లో రాత్రికిరాత్రే వెలిసిన గోడపత్రికలు చర్చనీయాంశంగా మారాయి. మునుగోడు ప్రాంతం రాజగోపాల్‌ను క్షమించదంటూ చౌటుప్పల్‌లో వెలసిన పోస్టర్లు ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిగ్‌మారాయి. కాంట్రాక్టుల కోసం అమ్ముడుపోయిండని, పార్టీ అధినేత్రిని వేధిస్తుంటే ప్రత్యర్థిలో బేరసారాలు ఆడాడంటూ... గుర్తు తెలియని వ్యక్తులు గోడపత్రికలు ముద్రించి పట్టణంలో అతికించారు. రాత్రికి రాత్రే వెలిసిన ఈ పోస్టర్ల గురించి ఇప్పుడు అంతా మాట్లాడుకుంటున్నారు. విపక్షనేతలే ఇలా పోస్టర్లు వేసి ఉంటారని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఈనెల 21న అమిత్‌షా సమక్షంలో భారీ సభ ఏర్పాటు చేసి బిజెపి తీర్థం పుచ్చుకునేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు బిజెపి నేతలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రతి 3 గ్రామాలకు ఓ సీనియర్ ఇన్‌చార్జ్‌గా నియమించి ఉప ఎన్నిక సన్నాహాలు ప్రారంభించారు. ఇదిలా ఉంటే, ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి బహిరంగ క్షమాపణ చెబుతున్నట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతల తిట్లకు బాధ్యత వహిస్తూ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రేవంత్ క్షమాపణచెప్పారు. ఇలాంటి భాష వాడటం ఎవరికి మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. చందూరు సభలో కోమటిరెడ్డిపై అద్దంకి దయాకర్ పరుష పదజాలంతో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీ చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మధ్య పత్రికా సమావేశంలో హోంగార్డు ప్రస్తావన.చండూర్ సభలో అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెబుతున్నారు. ఇలాంటిభాష వాడటం ఎవరికీ మంచిది కాదని చెప్పారు. తదుపరి అద్దంకి దయాకర్ వ్యాఖ్యలపై క్రమశిక్షణ కమిటీకి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తంగా మునుగోడు ఉప ఎన్నికల వ్యవహారం నేతల మధ్య మనస్పర్థలు పెంచేలా ఉంది. వ్యక్తిగత విమర్శలకు దిగి వేడి పుట్టించేలా ఉంది. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో మునుగోడులో ఉప ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి. పక్షం రోజుల క్రితమే మునుగోడు రాజకీయ వ్యవహారాలపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి స్పందిస్తూ రాజగోపాల్‌రెడ్డి రాజీనామా కాంగ్రెస్ పార్టీని దెబ్బ తీస్తుందని వ్యాఖ్యానించారు. తాజాగా టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో ప్రగతి భవన్‌లో సమావేశమయ్యారు. మునుగోడు ఉపఎన్నికపై జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌తో సిఎం కెసిఆర్ చర్చించారు. ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై మాట్లాడారు. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయనే దానిపై సిఎం కెసిఆర్ పార్టీ నేతలతో ఆరా తీశారు. ఉపఎన్నికలో టిఆర్ఎస్ తరపున ఎవరిని బరిలో దింపితే గెలుస్తారు? ఎవరికి విజయావకాశాలు ఉన్నాయి? అనే వివరాలపైనా ఆరా తీశారు. టిక్కెట్ ఎవరికి ఇచ్చినా అందరు కలిసి కష్టపడి పని చేయాలని, తప్పనిసరిగా మునుగోడు ఉప ఎన్నికలో గులాబీ జెండా ఎగుర వేయాలని నాయకులను సిఎం కెసిఆర్ ఆదేశించారు. కేబినెట్ భేటీకి ముందు కొంత సేపు, తర్వాత ఎక్కువ సేపు మునుగోడు ఉప ఎన్నికపై కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సిఎం కెసిఆర్ మునుగోడుపై నిశ్శబ్దంగానే సాధించాలనే యోచన చేస్తున్నారు. మరోవైపు ఈనెల 21న మునుగోడులో బిజెపి భారీ బహిరంగసభ ఏర్పాటు చేసింది. దీనికి అమిత్‌షా హాజరుకానున్నారు. అయితే,బిజెపి సభకంటే ఒకరోజు ముందే లేదా వీలైతే రెండురోజుల ముందు సభ ఏర్పాటు చేయాలని టిఆర్ఎస్ నిర్ణయం తీసుకుంది. 19న లేదా 20న భారీ బహిరంగ సభ ఏర్పాట్ల అంశంపై కూడా పార్టీ ప్రతినిధులతో సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారని తెలుస్తోంది. మొత్తంగా మునుగోడు ఉపఎన్నికలో హుజురాబాద్ తరహా ఫలితమే పునరావృతమైతే రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్‌పై ప్రతికూల ప్రభావం పడేచాన్స్ ఉందనే ఆందోళనలో టిఆర్ఎస్ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. అందుకే హడావుడి చేయకుండా సైలెంట్‌గా ప్రచారం చేసేలా ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. టిఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారులో ఎలాంటి అసమ్మతి సమస్యలు రావద్దని ఉద్దేశంతో జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి సిఎంతో భేటీ కంటే ముందే స్థానిక నేతలతో సమావేశమయ్యారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మునుగోడు టిఆర్ఎస్‌లో అసంతృప్తులు లేరని చెప్పారు. మునుగోడులో టిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ అభ్యర్థి 50వేల మెజారిటీతో గెలవబోతున్నారని మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, రాజగోపాల్‌రెడ్డి రాజీనామా ప్రకటన వెలువడిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్‌పార్టీ చండూరులో బహిరంగ సభ నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీకి ఆయన రాజీనామా చేయడం తో పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా చూసేందుకు రేవంత్‌రెడ్డితో సభ నిర్వహించింది. అయితే మునుగోడులో శనివారం తలపెట్టిన పాదయాత్రకు రేవంత్‌రెడ్డి దూరంగా ఉన్నారు. ఆయనకు జ్వరం వచ్చిన కారణంగా వెళ్లలేదని తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పాదయాత్ర మాత్రం ఆగ లేదు. తంగడపల్లి మీదుగా చౌటుప్పల్ వరకు సాగి అక్కడ ముగిస్తుంది. 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆజాదీ కా గౌరవ్‌యాత్రలో భాగంగా ఆ పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. ఇదిలాఉంటే పార్టీ శ్రేణు లకు భరోసా కల్పించేందుకు టిఆర్ఎస్ రంగంలోకి దిగింది. సిఎం కెసిఆర్ జిల్లా మంత్రిజగదీశ్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిం చారు. జిల్లా,మునుగోడు నియోజకవర్గానికి చెందిన నేతలతోనూ భేటీ అయ్యారు. ఎమ్మెల్యేకు మండలాల వారీగా బాధ్యతలను అప్పగించారు. బిజెపి సభకంటే ముందే సిఎం కెసిఆర్‌తో బహిరంగ సభను నిర్వహించాలని టిఆర్ఎస్ నిర్ణయించింది. ఈనెల 20న లేదా 19వ తేదీనాడే నిర్వహించబోయే సభకు సిఎం కెసిఆర్ హాజరు కానున్నారు. అయితే సభనిర్వహించే ప్రదేశం కోసం శుక్రవారం మంత్రి జగదీశ్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు నారాయణపూర్, చౌటుప్పల్, మునుగోడు మండలాల్లో పరిశీలన చేశారు. ఇదిలా ఉంటే 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరపున పోటీచేసి ఓడి పోయిన కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి ఈసారి టికెట్ ఇవ్వొద్దంటూ నియోజకవర్గానికి చెందిన ఎంపీలు, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, జెడ్పీటీసీలు గతంలో మంత్రి కెటిఆర్‌కు లేఖలు రాశారు.దీంతో మంత్రిజగదీశ్‌రెడ్డి రంగంలోకి దిగిరెండు రోజుల కిందటే నియోజవర్గానికి చెందిన ఆయా నేతలందరినీ హైదరాబాద్‌కు పిలిపించుకుని వారితో చర్చించారు. అంతర్గత కుమ్ములాటలు వద్దని, పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారి కోసం అంతా పనిచేయాలని స్పష్టంచేశారు.ఇది జరిగి రెండు రోజులు గడవకముందే మళ్ళీ శుక్రవారం చౌటుప్పల్ మండలం మల్కాపూర్‌లో వారు సమావేశమ య్యారు. కె.ప్రభాకర్‌రెడ్డి తమను ఇబ్బంది పెట్టారని, తమపై కేసులు పెట్టించారని ఆయనకు టికెట్‌ఇస్తే తాము సహకరించబోమని తీర్మానించారు.ఇదే విషయాన్ని అధిష్ఠానానికి తెలియజేయాలని నిర్ణయించారు. ●

# కొత్త రాజకీయం!

బీహార్

**ఎ.వి.వి ప్రసాద్**

రాజకీయాలలో శాశ్వత శత్రువులే కాదు.. శాశ్వత మిత్రులు కూడా ఉండరని చెప్పడానికి తాజా ఉదాహరణ నితీశ్‌ోపాఖ్యానం. నేతలు చాలా తేలికగా తమ పార్టీలను మార్చినట్లు ప్రభుత్వాలు కూడా అంతే తేలికగా తమ కూటములను కూడా మార్చగలవనీ, ప్రజాస్వామ్యంలో చేయలేనిది లేదనీ నిరూపించారాయన. రెండు సంవత్సరాలక్రితం ఒక కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇప్పుడు ఆ కూటమికి విడాకులిచ్చి, కొత్త కూటమితో చేతులు కలిపారు. కూటమిని మార్చడం సరికాదని ఎవరూఅనరు. కానీ ప్రభుత్వంతో ప్రయోగాలు చేయడమే కొంచెం ఆశ్చర్యకరంగా కనిపిస్తుంది. రాజకీయాలలో ఎవరు ఏ కూటమిలో ఉన్నా ఎవరూ కాదనరు.కానీ మార్పిడుల వెనుకస్వార్థ ప్రయోజనాలు పని చేస్తున్నాయా, లేక సైద్ధాంతికత ఏమైనాఉన్నదా? అన్నది పరిశీలించవలసి ఉంటుంది. లాలూయాదవ్ నుంచి తేజస్వియాదవ్ చేతుల్లోకి ఆర్‌జెడి వచ్చిన తర్వాత పార్టీలో కొన్ని మార్పులు జరిగాయి. మొదట ఆర్‌జెడితో జతకట్టిన నితీశ్ కుమార్ గత ఎన్నికలలో ఆ పార్టీతో చెలిమికి స్వస్తి చెప్పి బిజెపితో చేతులు కలిపారు.నిజానికి ఎన్డీయె లోనూ ఆయన కొత్తవారేమీ కాదు.ఒకసారి స్థానికంగా ఆర్జేడి,మరోసారి జాతీయంగా బిజెపి సరసన కూర్చుంటూ బీహార్‌లో తనకు ఎదురులేదని నిరూపించుకుంటున్నారు. ఒక సమర్థుడైన నాయకుడుగా, పాలకునిగా నితీశ్ పేరునుసంపాదించి ఉండడంతో ఏ కూటమితో జతకలిపినా సిఎం పదవి మాత్రం ఆయన్నే వరిస్తూ ఉంది. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ పాత్ర పోషించాలని ఉవ్విళ్లూరుతున్న నేతలలోఆయన కూడా ఒకరు కావడంతో పావులు ఎప్పుడు ఎటు కదిపినా ఆయన తీసుకొనే ప్రతిచర్యను అందరు గమనిస్తూనే ఉంటున్నారు.గతంలో ప్రధాని పదవిని కాంక్షిస్తున్న నేతగా కూడా కొంతప్రచారం జరిగింది.అయితే బీహార్,పరిసర రాష్ట్రాలను దాటితే ఆయన నాయకత్వంలోని జెడియుకు తగినంత పలుకుబడి లేదని తేలడంతో,ఆ ప్రయత్నాలు ఎప్పటికప్పుడు విఫలమవుతూ వస్తున్నాయి.243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీలో మెజారిటీ కావాలంటే కనీసం 122 మంది సభ్యుల బలం ఉండాలి. కానీ 2020 ఎన్నికలలో జెడియు 45 సీట్లు మించలేకపోయింది. బిజెపికి 77 సీట్లు రాగా,ఆర్‌జెడికి 80 సీట్లు వచ్చాయి. ఏ పార్టీకి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల బలం లేకపోవడంతో సర్దుబాట్లు ఊపందుకున్నాయి. గతంలో సిఎంగా నితీశ్ కొంత మంచిపేరు ఉండడంతోఆయన్నే నిలబెట్టి ఆటఆడాలని అటు ఆర్‌జెడి, ఇటు బీజెపి కూడా భావించాయి. చివరికి బీజెపి ఎత్తుగడ ఫలించి



నితీశ్ కుమార్

నితీశ్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ ప్రభుత్వంలో బీజెపికే సంఖ్యాబలం ఎక్కువ. అంటే ఆ పార్టీ చెప్పినట్లు ముఖ్యమంత్రి నడవాల్సిందే. లేకుంటే ప్రభుత్వ మనుగడ కష్టమవుతుంది. ఇప్పటి కూటమిలోనూ జెడియు మైనారిటీయే. నితీశ్ మళ్లీ సిఎం అయినా, సంఖ్యాబలం(79) ఉన్నది ఆర్జేడీకే గనుక నిర్ణయాలలో ఆపార్టీ ఆధిక్యతే తప్పక కనిపిస్తుంది. సిఎం పదవిలో కొనసాగడమే తనకు ముఖ్యమని నితీశ్ భావించిన పక్షంలో ఆధిక్యపార్టీ బీజెపి అయినా, ఆర్‌జడి అయినా వాటి ప్రభావం ఒక్కటే. కేవలం 45 సీట్లున్న పార్టీ నేతగా ఆయన సిఎం పదవి చేపట్టడం ఒక ప్రయోగమైతే, కూటమిని మార్చినా అదేప్రయోగం చేయడం ఒకింత ఆశ్చర్యకరమైన విషయమే. బిజెపిని వద్దనుకొని ఆ కూటమితో ఏర్పడిన ప్రభుత్వాన్ని రద్దుచేసుకొన్నారు. గత మంగళవారం(9 ఆగస్టు) ఎన్డీయె సిఎంగా పదవికిరాజీనామా చేసి, బుధవారం సాయంత్రానికి ఆర్జేడి నాయకత్వంలో మహాఘట్‌బంధన్ సిఎంగా మళ్లీ పీఠాన్ని అధిష్ఠించారు.ముఖ్యమంత్రి మారలేదుగానీ, కొన్ని గంటల్లోనే కూటమి ప్రభుత్వం మారిపోయింది. ఓట్లు వేసి ఎన్నుకొన్న ప్రజల తీర్పుతో పనిలేకుండానే ప్రభుత్వాలను ఎలామార్చివేయవచ్చో చెప్పడానికి నితీశ్ ప్రయోగం ఒక చక్కని ఉదాహరణ. ఎమ్మెల్యేగా ఎన్నికైతే ప్రజల మద్దతు ఎంతఉన్నదో తెలుస్తుంది. ఇంతకు ముందు ఏడుసార్లు సిఎం పదవి చేపట్టినా ఒక్కసారి కూడా ఎమ్మెల్యే కాకుండానే ఆయన పీఠాన్ని అధిష్ఠిస్తూవచ్చారు. ఎమ్మెల్సీగా ఎన్నికైనవారు కూడా సిఎం పదవిని చేపట్టవచ్చు గనుక ఆయన ఆ దారిలోనే నడుస్తూ వచ్చారు.1977లో ఒక్కసారి నలంద జిల్లాలోని హర్నౌట్ నియోజక వర్గం నుంచి పోటీ చేశారు గానీ, ఓటమి పాలయ్యారు. నరేంద్ర మోడీ ప్రధాని కాకముందు బిజెపితో జతకట్టినా, లోక్‌సభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా మోడీని నియమిస్తున్నట్లు 2013లో బిజెపి ప్రకటించడంతో నితీశ్ ఎన్డీయెకు గుడ్‌బై చెప్పారు. ఆర్జేడి, కాంగ్రెస్‌లను కలుపుకొని 2015లో మహాకూటమిని ఏర్పాటు చేశారు. అయితే ఆకూటమిలోనూ ఆయన నిలువలేకపోయారు. 2017లో మహాకూటమి నుంచి బయటకువచ్చి మళ్లీ బిజెపితో చేతులుకలిపారు.ఆ మైత్రి కూడా ఐదేళ్లు దాటకుండానే మళ్లీబిజెపి కూటమినుంచి విడిపోయారు. జెడియు సీనియర్ నేత ఆర్సీపి సింగ్ వ్యవహారం కూడా బిజెపితో నితీశ్ విభేదాలకు కొంతమేర దారి తీశాయని విశ్లేషకులఅభిప్రాయం.2019లోక్‌సభ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీచేశారు.అప్పట్లో ఈపొత్తు మంచి ఫలితాలనే ఇచ్చింది.మొత్తం 39 సీట్లు ఎన్డీయే కూటమికే లభించాయి.తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జెడియు బలం మరింత తగ్గిపోయినా,ఎన్డీయె ముఖ్యమంత్రిగా మళ్లీ అధికారంలోకివచ్చారు. అయితే కూటమిలో బిజెపిదే ఆధిక్యత కావడం,జెడియు ప్రభావితం చేయగల స్థానం లేకపోవడంతో కూటమిలోమళ్లీ అవే సమస్యలు ఎదురై రెండేళ్లలోనే మళ్లీ బిజెపికి గుడ్ బై చెప్పారు.నిలకడలేని రాజకీయ నేతగా పేరుతెచ్చుకున్న నితీశ్ ఆర్జేడి పొత్తును ఎంతకాలం కొనసాగించగలరన్నదే ప్రస్తుత సందేహం.రెండూ కత్తులే. ఒర ఒక్కటే. ఎంత కాలం ఇముడుతాయో చూడాలి. ●

# ఏళ్ల తరబడి వెంటాడిన విద్వేషం

అమెరికా

**గన్ని మోహన్**

వివాదాస్పద రచయితగా నిషేధానికి గురైన రచయిత సల్మాన్ రష్దీపై హత్యాయత్నం ప్రపంచ వ్యాప్తంగా రచయితలను మేలుకొలిపింది. ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న రష్దీపై న్యూయార్క్‌లో జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న సందర్భంగానే ఆయనపై దాడి జరిగింది. హెలికాప్టర్‌లో తరలించి ఆసుపత్రిలో గంటల తరబడి శస్త్రచికిత్సలుచేసినా ఇప్పటికీ ఆయన వెంటిలేటర్‌పై ఉన్నారు. ఆయన రాసిన సతానిక్ వర్సెస్ ఎంతో ప్రాచుర్యం పొందిన సంగతి తెలిసిందే. ఇరాన్‌వంటి దేశాలు ఆయనపై ఫత్వాను కూడా జారీచేసాయి. ముస్లిం దేశాల్లో ఇప్పటికీ ఆయనపై ఆంక్షలు, నిషేధం కొనసాగుతోంది. అయినా కూడా ఆయన తన వైఖరి మార్చుకోలేదు. తన రచనా దృక్పథాన్ని కూడా మార్చుకోలేదు. భారత్‌లో జన్మించిన బ్రిటిష్ అమెరికా పౌరుడు అయిన సల్మాన్ రష్దీ గడచిన 20 ఏళ్లుగా అమెరికాలోనే నివసిస్తున్నారు. మిడ్‌నైట్స్ చిల్డ్రన్‌రచనకుగాను ఆయనకు బుకర్ ప్రైజ్‌కూడా లభించింది. ఆయన 1988లో రచించిన ది సాతానిక్ వర్సెస్ తీవ్రస్థాయి వివాదాల్లో చిక్కుకుంది. ఈపుస్తకం అనంతరం రష్దీని హత్య చేయాలని కూడా ఇరాన్ ముస్లిం మతస్తులకు పిలుపునిచ్చింది. చంపేస్తామన్న బెదిరింపులు కూడా రష్దీకి నిత్యకృత్యం అయ్యాయి. పశ్చిమ న్యూయార్క్‌లోని చౌటౌక్వా సంస్థలో కళాత్మక స్వేచ్ఛపై మాట్లాడేందుకు 75ఏళ్ల రష్దీ హాజరయ్యారు. వేదికపై ఆయన మాట్లాడుతున్న సమయంలోనే ఒక వ్యక్తి వేదికపైకి పరుగెత్తుకుంటూ వచ్చి అతడిపై దాడికి దిగాడు. ఆశ్చర్యపోయిన, సభకు హాజరయిన ప్రజలు తేరుకుని రష్దీని ఆ దుండగుడి నుంచి కాపాడేందుకు యత్నించారు. అప్పటికే అతడు వేదికపై పడిపోయారు. అనుమానితుణ్ణి అదుపులోకి తీసుకున్న న్యూయార్క్ పోలీసులు అతడిని న్యూజెర్సీకి చెందిన24 ఏళ్ల హదీ మటర్ అని నిర్ధారించారు. సభకు హాజరైన వారిలో ఓ వైద్యుడు కూడా ఉండటంతో అత్యవసర సేవలు అందేలోగానే రష్దీకి ప్రాథమిక చికిత్సలు చేసారు. ఈ సంఘటనలో ఆ కార్యక్రమం నిర్వహించిన మోడరేటర్ తలకు కూడా బలమైన గాయం తగిలింది. ముంబయిలోని కాశ్మీరీ ముస్లిం కుటుంబంలో జన్మించిన రష్దీ కొంతకాలం బ్రిటన్‌లో ఉన్నారు. ఆయన రచన ది సతానిక్ వర్సెస్‌లో దైవదూషణ ఉందని కొందరు ముస్లింలు ఆరోపించారు. తెలుగులో సైతాను ప్రవచనాలు అన్న అర్థం స్ఫురించే ఈ పుస్తకం అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేకెత్తించింది. పలు దేశాలు అంటే ఇంచుమించుగా ముస్లిం దేశాలన్నీ బహిష్కరించాయి. నిషేధం ప్రకటించాయి.



సల్మాన్ రష్దీ

ఇరాన్ నాయకులు అతడి హత్యకు పిలుపునిచ్చారు. అప్పటి ఇరాన్ అధ్యక్షుడు అయతుల్లా రుహోల్లా ఖొమైనీ అయితే ఏకంగా ఫత్వాసైతం జారీచేసారు. రష్దీని చంపిన వారికి మూడు మిలియన్‌డాలర్ల బహుమతి ప్రకటించారు. ఈ పుస్తకాన్ని అనువదించిన అప్పటి జపాన్ రచయిత హితోషి ఐగరషి 1991లో హత్యకు గురయ్యారు. ఇరాన్‌ప్రభుత్వంతో సంబంధం ఉన్న సంస్థలు రష్దీ హత్యను చేసిన వారికి మిలియన్ డాలర్లు నగదు బహుమతి కూడా ఇస్తామని ప్రకటించాయి. ఇరాన్‌లోని ఫార్స్ న్యూస్‌ఏజెన్సీ, ఇతర న్యూస్ ఔట్లెట్లు 2016లో ఇచ్చిన విరాళంతో రష్దీ తలకు వెలకట్టిన మొత్తం ఆరులక్షల డాలర్లకు పెరిగిందంటే రష్దీపై ముస్లిం దేశాలు ఎంతమేర విద్వేషంతో ఉన్నాయో అర్థం అవుతుంది. ఇరాన్‌ప్రభుత్వం ఖొమైనీపై విధించిన డిక్రీకి దూరంగా ఉన్నా దేశంలో మాత్రం వ్యతిరేకత పెరిగింది. 2012లో పాక్షిక అధికారిక ఇరానియన్ మతపరమైన సంస్థ రష్దీకి 3.3 మిలియన్ డాలర్లకు పారితోషికం పెంచింది. సమయంలో రష్దీ ఆ బెదిరింపును తోసిపుచ్చారని, రివార్డుపై ప్రజలు ఆసక్తి చూపిస్తున్నట్లు ఆధారాలు లేవని రష్దీ మద్దతుదారులు చెపుతూ వచ్చారు. రష్దీకి బ్రిటిష్ రాయల్‌సొసైటీ ఆఫ్ లిటరేచర్ ఫెలోషిప్‌తోపాటు ఉత్తమ నవలకి విట్‌బ్రెడ్ బహుమతి రెండుసార్లు అందుకున్నారు. వీటితోపాటే రైటర్స్ గిల్డ్, జేమ్స్ టైట్ బ్లాక్‌ప్రైజ్, సాహిత్యానికి యూరోపియన్ యూనియన్ ఆరిస్టీయన్‌ప్రైజ్‌లు వంటివి ఎన్నో ఆయన్ను వరించాయి. 1947లో జన్మించిన రష్దీ నవలా రచయితగా మారి ముస్లింలకు తన రచనలతోనే కంటగింపు గా మారిపోయాడు. భావప్రకటనాస్వేచ్ఛకోసం తన రచనలతో 75ఏళ్లలోచేసిన పోరాటం ఒక ఎత్తు అయితే వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సమస్యలు సవాళ్లను అధిగమించి కొనసాగడం మరోఎత్తు.జోసెఫ్ ఆంటోని అనే మారుపేరుతో కూడా కొన్నాళ్ల దేశాలు మారుతూ సురక్షిత స్థావరాలను వెతుక్కొంటూ తిరిగారు. పోలీసు రక్షణ,సురక్షితమైన స్థావరాల్లో ఉంటూ వచ్చిన రష్దీ ఫత్వా జారీ అయిన తర్వాత తొలిసారి లండన్‌లో కనిపించారు.ఆయన ఎక్కడకు వెళ్లాలనుకున్నాఆదేశంలో ముస్లింలు నిరసనలు ఎదుర్కొన్నారు. 2012లో ముస్లింల నిరసనలతోనే జైపూర్ లో జరిగే సాహిత్య వేడుకలకు రావాలని కూడా వెనక్కి తగ్గారు. తన అజ్ఞాత అనుభవాలతో జోసెఫ్ ఆంటోన్ అనే నవలను కూడా వెలుగులోకి తెచ్చారు.వాక్‌స్వాతంత్ర్యంపై ఆయన చేసిన పోరుకుగాను వార్షిక ప్రింటర్ బహుమతిని గెలిచారు.2015లో రెండేళ్ల ఎనిమిది నెలల 28 రాత్రులు అనే పుస్తకం విడుదలయింది. ఫ్రాంక్‌ఫర్ట్ బుక్‌ఫెయిర్‌లో అత్యంత భద్రత మధ్య పశ్చిమదేశాల్లో వాక్‌స్వాతంత్ర్యానికి ఉన్న ముప్పును గురించి రష్దీ హెచ్చరించారు. 20ఏళ్ల తర్వాత రష్దీ యుఎస్ పౌరసత్వం సాధించుకోగలిగారు. ఈ ఏడాదే బ్రిటన్‌రాణి వార్షికపుట్టినరోజు గౌరవాల్లో రష్దీని కంపానియన్ ఆఫ్ ఆనర్ అని రికార్డుచేసారు. నిత్యజీవితంలో అనునిత్యం అలుపెరగని పోరాటాలమధ్య స్వేచ్ఛకోసం జీవించిన ఒక రచయిత ఏ స్వేచ్ఛకోసం పరితపిస్తూ మాట్లాడాడో అదేవేదికపై హత్యాయత్నానికిగురి కావడం ప్రపంచ రచయితలను కలవరపరిచింది. ●

# కొత్త ప్రభుత్వం నడుస్తుందా?



డా.కత్తిపద్మారావు

భారత రాజకీయాల్లో నేడు గుణాత్మకమైన మార్పు బీహార్‌లో కనిపిస్తుంది. బిజెపి నుండి జె.డి.యు నితీష్‌కుమార్ నాయకత్వంలో విడిపోయి కాంగ్రెస్, సి.పి.ఐ (ఎం.ఎల్), సి.పి.ఎం, సి.పి.ఐ, మజ్లిస్, స్వతంత్రులు కలిసి ప్రభుత్వాన్ని రూపొందించడం బిజెపికి గొడ్డలివేటు. జెడియు, ఆర్జేడీ, కాంగ్రెస్ వామపక్షాల కలయిక బిజెపి మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించే బహుజన లౌకికవాద రాజకీయాలకు పతాకలెత్తడమే. బిజెపి రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘించి అటు మహారాష్ట్రలో శివసేనను విడదీసి విచ్ఛిన్న రాజకీయాలను చేసింది. ఇటు తెలంగాణలో కూడా కాంగ్రెస్‌లో గెలిచిన, టి.ఆర్.ఎస్‌లో గెలిచిన అభ్యర్థులను ధనం, పదవి ఎరవేసి తమపార్టీలో చేర్చుకుంటుంది. పరిపాలిస్తున్న పార్టీలను సంక్షోభంలోకి నెట్టివేస్తుంది. బీహార్‌లో కూడా అదే ప్రయత్నం చేయబోయింది. అయితే బీహార్‌లో మతాతీతంగా బలమైన రాజకీయాలు నడుపుతున్నారు. నిజానికి బి.సి.లు హిందువులు కాదు. బౌద్ధులు. నితీష్‌కుమార్, తేజస్విని యాదవ్‌లు కలవడం, కాంగ్రెస్, వామపక్షాలు మద్దతు ఇవ్వడం గొప్ప పరిణామం. భారతదేశంలో బిసిలు, ఎస్సీలు, మైనారిటీలు కలుసుకుంటే మొత్తం అన్నిరాష్ట్రాల ప్రభుత్వాలూ వీరివే. బహుజన రాజకీయాల్లో ఉత్తరప్రదేశ్‌ను విచ్ఛిన్నం చేసింది బిజెపి. అభిషేక్ యాదవ్‌ను, మాయావతిని విడదీసి, ముస్లింలను నిషేధించి పక్కకు నెట్టారు. అక్కడ మతం పేరుతో, రామాలయాల పేరుతో ఓట్లను సమీకరించింది. బీహార్‌లోని సమీకరణల పద్ధతిలో యుపిలో కూడా మాయావతి, అభిషేక్ యాదవ్‌లు ఏకమైతే, బిజెపి కుప్పకూలిపోయింది. బిజెపికి నైతిక, సామాజిక, సాంస్కృతిక రాజకీయాలు లేవు. అది మతాన్ని రెచ్చగొట్టి కార్పొరేట్ ఆధీనంలో పాలిస్తుంది. రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి బిసిలకు దళితులకు రావలసిన హక్కుల్ని కాలరాసి మతోన్మాద చర్యలతో హత్య, అణచివేత రాజకీయాలను కొనసాగిస్తుంది. దీన్ని ముందు బీహార్ గుర్తించడం అందునా బిసిలోని యాదవులు గుర్తించడం పెద్ద గుణాత్మకమైన రాజకీయమనవచ్చు. డా.బి.ఆర్ అంబేద్కర్, రామ మనోహర్ లోహియా అణగారిన కులాలని ఏకం చేసి అగ్రకులాల మతోన్మాద రాజకీయాలను కూలదోయాలని చెప్పారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, తాత్త్విక మూలాలను పట్టిం చుకోవడంలేదు. ముఖ్యంగా రాముణ్ణి, కృష్ణుణ్ణి ముందుకు తేవడం ద్వారా ప్రత్యర్థిని నిర్ధరించడం తప్పు కాదనే ఆలోచనలో ఉన్నాయి. భారతదేశంలో బ్రాహ్మణులు, కాయస్తులు, మార్వాడీలు భారతదేశ స్వాతంత్ర్య కాలంలోనే ఏకమయ్యారు. స్వాతంత్ర్యభారత సంపదనంతా రాజ్యాధికారం ద్వారా కొల్లగొట్టే వ్యూహాన్ని రచించారు. అప్పటి నుండి ఇప్పటివరకు దళితులకు, బహుజనులకు రాజ్యాధికారం దక్కకుండా భారత, రామాయణాల్లోని వధ సంస్కృతిని కొనసాగిస్తూ వస్తున్నారు. నిజానికి బిసి కులాలు సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్రలో ఉన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఐదేళ్లు అవుతున్నా బి.సి.ల జనగణన చేయకపోవడంలోనే కుట్ర దాగి ఉంది.ఇప్పటికీ చాకళ్లు, కమ్మర్లు, కుమ్మర్లు, మంగళ్లు, మేదర్లు, యదవగౌడ, పద్మశాలీలు వంటి అనేక కులాలు పేదరికంలో మగ్గిపోతున్నాయి. వారిని హిందువులుగా పిలిచి వారి ఓట్లను బిజెపి తస్కరిస్తుంది. ఈ బి.సి కులాల వృత్తులన్నీ సంక్షోభంలో ఉన్నాయి. బి.సి కులాలకు రాజ్యాధికారంలో జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు ఏ పార్టీ ఇవ్వడం లేదు. రాజ్యాధికారం లేకుండా మన సమస్యలు పరిష్కరించబడవని అంబేద్కర్ ఎప్పుడో చెప్పారు. ఇక దళితులపై బిజెపి ఆర్ఎస్ఎస్ నిరంతరంగా జరుపుతున్న దాడులకు అంతు లేదు. దళితులను మనుస్మృతి ప్రకారం నీచ కార్యాలకే ఉపయోగించాలని,అత్యున్నతమైన చదువులకు పనికిరారని ఇతర దేశాలకు దళితుల్ని పంపించే స్కాలర్‌షిప్‌లను రద్దు చేశారు. అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఎస్సీ రిజర్వేషన్ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు. కొత్తగా పోస్టులని నింపడం లేదు. దళితులను ఏ కార్పొరేట్ వ్యవస్థా చేర్చుకోకుండా నిరోధించారు. భారతదేశంలోని ఏడు లక్షల గ్రామాల్లో దళితులున్నారు. నాలుగు లక్షల గ్రామాల్లో విద్యుత్ లేదు. నీరు లేదు. స్మశాన భూమి లేదు. రోడ్లు లేవు. దళితులను నిర్భర దారిద్ర్యంలో ఉంచి వారి శరీర, మానసిక వ్యవస్థలను కృంగదీసి వారు పనిచేయలేని స్థితికి కూడా తీసుకొచ్చి వారి జనాభాను ఎంత నిర్మూలించగలిగితే అంత నిర్మూలించాలనేదే ఆర్ఎస్ఎస్ తీర్మానం. ఆర్ఎస్ఎస్, బిజెపి మొత్తం భారతదేశంలో దళితుల సంస్కృతిని, లౌకిక, బౌద్ధికశక్తులను నిర్వీర్యంచేసే సంస్కృతీ ప్రణాళికను కార్పొరేట్ వ్యవస్థతో మిలాఖాత్ అయ్యి నిర్వహిస్తుంది. అగ్నిపథ్ మిలటరీ రిక్రూట్మెంట్ చట్టంలో ఎక్కువ మంది దళిత బహుజన విద్యార్థులున్నారనే వారి నిరోధానికి పథకం వేశారు. మొత్తం భారత దేశంలో సాంఘిక వ్యవస్థని కూల్చివేసి చాతుర్వర్ణ వ్యవస్థను పునః స్థాపించాలనే దూర్వ్యూహం లో భాగంగానే బిజెపి, ఆర్ఎస్ఎస్ పావులు కదుపుతున్న ఈ సంద ర్భంలో బిసిలు, దళితులు, లౌకికవాదులు కలిసి ఈ రోజున బీహార్‌లో మతేతర కుల సమీ కరణల రాజకీయ వ్యూహానికి నితీష్‌కుమార్, తేజస్విని యాదవ్‌లు తెరలేపడం ఒక రాజకీయ పరిణామంగా మనం భావించాలి.స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు అవుతున్నా మనం వందకు వందమందికి అక్షరాలు నేర్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాం.దేశంలోని మొత్తం విద్యా ర్థులసంఖ్య ఈ రోజు 46.5 కోట్లు మాత్రమే. అంటే వందకోట్ల కుటుంబాలలో ఇంకా విద్యాగంధం ప్రవహించలేదు. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పన్నెండు శాతం అక్షరాస్యత ఉంది. అప్పటికే బ్రిటిష్‌వారు గానీ, సంస్థానాధీశులు గానీ రెండు లక్షల పదివేలు పాఠశాలలు పెట్టారు.ఇప్పుడు పదిహేను లక్షలకు చేరుకున్నాం. పదిలక్షల పాఠశాలల్లో బ్లాక్‌బోర్డులు, కుర్చీలు, బెంచీలు, చాక్‌పీస్‌లు కూడా లేవు. పాఠశాలలకు ఇప్పటివరకూ పాఠ్యపుస్త కాలులేవు. ఆంధ్రప్రదేశ్ లోనైతే పాఠ్యపుస్తకాల పంపిణీ సంక్షోభం నిరంతరంగా కొనసాగుతుంది. ఏకోపాధ్యాయ పాఠశాలలే నాలుగు లక్షలు ఉన్నాయి. అందుకు ప్రభుత్వాలు ఏమీబాధపడటం లేదు.కారణం వీరికి నిరక్షరాస్యత. అక్షరాస్యతావర్ణ వివక్షాభారతం కావాలి. ఒక పక్క దళిత బహుజన మేధావులు, ఆలోచనాపరులు పెరుగుతున్నారు.అందుకే ఇప్పుడు దళిత బహుజన మైనారిటీలు రాజకీయంగా ఏకమవ్వాల్సిన సమయం వచ్చింది. ఈఏకీకృత రాజకీయాలకు సిద్ధాంత భూమిక అంబేద్కర్-లోహియా, పెరియార్ రామస్వామినాయకర్ ఇచ్చారు.నేడు తమిళనాడులో ఆర్ ఎస్ఎస్, బిజెపిపాదం మోపలేనంత బలంగా అక్కడి రాజకీయాలు ఉండటానికి కారణం అక్కడ పెరియార్ వేసిన లౌకికవాద రాజకీయ పునాదే. నేడు కులనిర్మూలన భారతదేశ పునర్‌నిర్మాణ ఉద్యమం జరగాలి.అందుకు రాజ్యాధికారమే కీలకమైన విషయం. మెజారిటీ ప్రజల రాజకీయఐక్యతే ప్రధాన సూత్రం. అంబేద్కర్, లోహియా, పెరియార్‌ల రాజకీయ నిర్మాణసూత్రాలను తప్పక బీహార్ నూతన సమీకరణాల ప్రభుత్వం ఏజెండాగా స్వీకరించాలి.అప్పుడు నితీష్ కుమార్ ఎనిమిదవ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఈ సిద్ధాంతాల ప్రతిఫలం జరగకపోతే అవకాశవాద రాజకీయాలే మళ్లీ ప్రతిఫలిస్తాయి.ముఖ్యమంత్రి ఎన్నిసార్లు అయ్యిందనేదికాదు. సంపద అందరికీ పంచబడుతుందా? కుల నిర్మూలన ఆచరణ ప్రతిఫలిస్తుందా?అనేది ముఖ్యం.ఏనాటికైనా భారత రాజ్యాంగమే భారతదేశ పరిపాలనకు గీటురాయి.ఆ దిశగా నడ వాల్సిన బాధ్యత బీహార్ కొత్తప్రభుత్వానికి ఉంటుందని ఆశిద్దాం. ●



**నేడు తమిళనాడులో ఆర్ఎస్ఎస్, బిజెపి పాదం మోపలేనంత బలంగా అక్కడి రాజకీయాలు ఉండటానికి కారణం అక్కడ పెరియార్ వేసిన లౌకికవాద రాజకీయ పునాదే. నేడు కులనిర్మూలన భారతదేశ పునర్‌నిర్మాణ ఉద్యమం జరగాలి. అందుకు రాజ్యాధికారమే కీలకమైన విషయం. మెజారిటీ ప్రజల రాజకీయ ఐక్యతే ప్రధాన సూత్రం. అంబేద్కర్, లోహియా, పెరియార్‌ల రాజకీయ నిర్మాణ సూత్రాలను తప్పక బీహార్ నూతన సమీకరణాల ప్రభుత్వం ఏజెండాగా స్వీకరించాలి. అప్పుడు నితీష్ కుమార్ ఎనిమిదవ ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఈ సిద్ధాంతాల ప్రతిఫలం జరగకపోతే అవకాశవాద రాజకీయాలే మళ్లీ ప్రతిఫలిస్తాయి. ముఖ్యమంత్రి ఎన్నిసార్లు అయ్యారు అనికాదు. సంపద అందరికీ పంచబడుతుందా? కుల నిర్మూలన ఆచరణ ప్రతిఫలిస్తుందా? అనేది ముఖ్యం. ఏనాటికైనా భారత రాజ్యాంగమే భారతదేశ పరిపాలనకు గీటురాయి. ఆ దిశగా నడవాల్సిన బాధ్యత బీహార్ కొత్త ప్రభుత్వానికి ఉంటుందని ఆశిద్దాం.**

# ఢిల్లీ స్వాతంత్య్రవేడుకలకు ఏడువేలమంది ఆహ్వానితులు

## పదివేలమందికి పైగా పోలీసులతో బందోబస్త్



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆజాదికా అమృతమహోత్సవ్ సందర్భంగా దేశ 75వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఢిల్లీలో జరిగే పేరేడ్‌కు సుమారు ఏడువేల మందికిపైగా ఆహ్వానితులు వస్తారని ఢిల్లీపోలీసులు అంచనాలువేసారు. ఇందుకోసం 15వ తేద ఎర్రకోటవద్ద బందోబస్తుకు 10వేలమంది పోలీసులను నియమిస్తున్నారు. బహుళ అంచెల వ్యవస్థలో భద్రత కొనసాగుతుంది. ముఖకవళికలగుర్తింపు ఎఫ్ఆర్ఎస్ కెమెరాలు ఏర్పాటుచేస్తున్నారు. ఎర్రకోటప్రవేశ ద్వారం వద్దనే ఈ ఏర్పాట్లు ఉంటాయి. ప్రధానిమోదీ 75వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఢిల్లీపోలీసులు 400మందికిపైగా పతంగులను పట్టుకునేవారిని, ఇంటిపైకప్పులపై గస్తీకోసం ప్రత్యేక సిబ్బందిని సమస్యాత్మక ప్రాంతాల్లో నియమించారు. ఎర్రకోటకు ఐదు కిలోమీటర్ల పరిధిలో పూర్తిస్థాయిలో ఎలాంటి పతంగులు ఎగురవేయకూడదని నిషేధాజ్ఞలు విధించారు. జాతీయ పతాకం ఆవిష్కరించేంతవరకూ పతంగులను అనుమతించరు. అలాగే డిఆర్‌డిఒనుంచి యాంటి డ్రోన్ వ్యవస్థను కూడా అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. లంచ్ బాక్సులు, మంచినీటి బాటిళ్లు, రిమోట్‌కంట్రోల్ కారు కీలు, సిగరెట్ లైటర్లు, బ్రీఫ్‌కేసులు, హ్యాండ్‌బాగ్‌లు, కెమెరాలు, బైనాక్యులర్లు, గొడుగులు వంటి ఉత్పత్తులను ఎర్రకోట పరిధిలోకి అనుమతించరు. పోలీస్‌శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాఠక్ మాట్లాడుతూ 144వ సెక్షన్ ఇప్పటికే అమలులో ఉందని, పతంగులు, బెలూన్లు లేదా చైనా లాంతర్లు ఎవరు ప్రయోగించినా వారిని అదుపులోకి తీసుకుంటామని, 13నుంచి 15వరకు వీటిని అనుమతించబోమని చెప్పారు. ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌వద్దనుంచే 22000కిపైగా తపాకీ గుళ్లను స్వాధీనంచేసుకుని ఆరుగురిని అరెస్టుచేసారు. దీనితో పోలీసులు ఇక ఆగస్టు 15 పూర్తయిన తర్వాతకూడా ప్రతినిత్యం గస్తీ తిరుగుతారని తెలిపారు. వెయ్యికిపైగా కెమెరాలను ఉత్తర, మధ్య ప్రాంతంలోను, న్యూఢిల్లీ జిల్లాయూనిట్లలోను నియమించారు. ఈ కెమెరాలు వివిధ రూట్లు మొత్తం పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్నట్లు ప్రత్యేక కమిషనర్ చెప్పారు. విధ్వంసకారులకు తావులేని విధంగా తనిఖీలు ముమ్మరంచేసారు. హోటళ్లు, గెస్టు హౌస్‌లు, పార్కింగ్ లాట్లు, రెస్టారెంట్లను తరచూ తనిఖీలు చేస్తున్నారు. పారా గ్లైడర్లు, హ్యాంగ్ గ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు వంటివాటిని గగనతలంలోకి అనుమతించకుండాపోలీసులు గత జులై 22నుంచే నిషేధ ఆజ్ఞలుప్రకటించారు.



# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

## 59.44కోట్లకు చేరిన కేసులు, 64.52 లక్షలమంది మృతులు

**జెనీవా, ఆగస్టు 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలకేసులు కొత్తగా వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,256 మందికి కరోనాసోకుతుంటే 828 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 59.44 కోట్లమందికి కరోనాసోకి 64.52 లక్షలమంది చనిపోయారు. మరో 45,740 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.66 కోట్లకుపైబడ్డాయి. మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.89 లక్షలమంది చనిపోయారు. మరో 9444 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.05 కోట్లవరకూ ఉన్నాయి. మరో 60.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.24 కోట్లమందికి కరోనాసోకి 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 9892 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.62 కోట్లకుపైగా కేసులుంటే వారిలో 14.55 లక్షలమంది చనిపోయారు. మరో 14,686 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 79.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.20 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.06 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 10.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపో యారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,06,604 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.18 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 18,072 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.14 కోట్లకుపైగా ఉంటే మరో 3.62 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.

# సతీమణితో కలిసి జెండా ఎగురవేసిన అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** స్వాతంత్య్రం పొంది 75 సంవత్సరాలు గడుస్తోన్న వేళ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింది హర్‌ఘర్ తిరంగా ఉత్సవంలో దేశప్రజలు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు తమ ఇళ్లపైత్రివర్ణ పతాకాలు ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ పిలుపునందుకొని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, ప్రజలు తమ ఇళ్లపై జెండా ఎగురవేశారు. అమిత్ షా తన సతీమణితో కలిసి ఈ వేడుకలో పాల్గొన్న దృశ్యాలను బిజెపి ట్విట్టర్‌లో షేర్ చేసింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ గువాహటిలో ర్యాలీకి నాయకత్వం వహించారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు నేను దేశ ప్రజలతో కలిసి నడిచాను అని ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ వెల్లడించారు. ఆయన కొచ్చిలోని తన ఇంటివద్ద జెండాను ఎగురవేశారు. మరో నటుడు మమ్ముట్టి కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. సరిహద్దు దళం ఐటిబిపి కూడా ఈ వేడుకల్లో పాల్గొంది.

# ఇదొక 'లంచం..మంచం ప్రభుత్వం'

## కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

**బెంగళూరు, ఆగస్టు 13:** 'కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలంటే యువకులు లంచం ఇవ్వాలి. యువతులు అయితే మరో రకంగా సహకరించాలి' అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల విషయంలో అవినీతి జరుగుతోందని ఆరోపించే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే తనయుడైన ప్రియాంక్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై బిజెపి ఎదురు దాడికి దిగింది. కలబురగిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రియాంక ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని ప్రకటించుకున్న బొమ్మై పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ఖర్గే అన్నారు. ప్రభుత్వం అన్ని ఉద్యోగాలను తమకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని తాను కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు 'లంచం, మంచం' ప్రభుత్వమని అనేందుకు సంకోచించనని వ్యాఖ్యానించారు. ఎస్సై నియామకాలకు నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలతో మూడు లక్షల మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు మగాళ్లు అయితే లంచం ఇవ్వాల్సి వస్తోందని, యువతులు అయితే మరో రకమైన ఒత్తిడి వస్తోందంటూ పేర్కొన్నారు. యువతతో ఈ ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆరోపించారు. అక్రమాలను బయటపెట్టిన తనను సిఐడి అధికారులతో నోటీసులు పంపించి బెదిరిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు సంబంధించి సమగ్ర దర్యాప్తుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.



# వాంఖడేకు క్లీన్-చిట్ ఇచ్చిన సిఎస్‌సి

## ఆయన కులధృవీకరణ పత్రాన్ని సమర్థించిన కమిటీ



**ముంబయి, ఆగస్టు 13:** గత యేడాది డ్రగ్స్ కేసులో బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ తనయుడు అర్యన్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని వార్తల్లో నిలిచారు సమీర్ వాంఖడే. ఆ సమయంలో ఆయన ఎన్‌సిబి జోనల్ డైరెక్టర్‌గా బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత కేసు విషయంలో వివాదాలకు కేంద్ర బిందు వయ్యారు. కాగా ఆయనకిప్పుడు కులధృవీకరణ పత్రాల విషయంలో ఊరట లభించింది. కొన్ని నెలల పాటు నడిచిన వివాదంలో కాస్ట్ స్క్రుటినీ కమిటీ క్లీన్ చిట్ ఇచ్చింది. వాంఖడే వద్ద ఉన్న కులధృవీకరణ పత్రాన్ని ఈ కమిటీ సమర్థించింది. వాంఖడే పుట్టుకతోనే ముస్లిం కాదని తెలిపింది. సమీర్, ఆయన తండ్రి హిందూమతాన్ని త్యజించలేదని వెల్లడించింది. అయితే ముస్లిం మతాన్ని మాత్రం స్వీకరించారని పేర్కొంది. వారిద్దరు హిందూ మతం కింద గుర్తించిన మహర్ 37 షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందినవారని చెప్పింది. ఈ క్లీన్‌చిట్‌పై సమీర్ వాంఖడే స్పందించారు. సత్యమేవజయతే అని ఒక్క మాటలో ట్వీట్ చేశారు. నేను నిర్వర్తించిన విధుల్ని పక్కనపెట్టి, ఈ వివాదంలోకి నా కుటుంబాన్ని, చివరకు మరణించిన నా తల్లిని లాగడం కలచివేసింది అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్ కేసులో గతేడాది అక్టోబరు 3న ఆర్యన్‌ఖాన్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అప్పటి ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే నేతృత్వంలో దర్యాపు చేపట్టారు. క్రూజ్ డ్రగ్స్ కేసులో ఆర్యన్ సహా పలువురిని అరెస్టు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అంతేగాక నకిలీ కుల ధృవీకరణ పత్రంతో ఉద్యోగం పొందినట్లు ఆయనపై బదిలీల వేటు పడింది.

# సోనియా గాంధీకి మరోసారి కరోనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మరో మారు కరోనా బారినపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారణకు ముందు కరోనా బారినపడిన సోనియా గాంధీ, పోస్ట్ కరోనా కారణంగా కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. పోస్ట్ కరోనా ఇబ్బందుల నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాతే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. తాజాగా శనివారం మరోమారు సోనియాలో కరోనా లక్ష ణాలు కనిపించాయి. దీంతో వైద్య పరీక్షలు చేయించుకోగా, ఆమెకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆమె తన ఇంటిలోనే ఐసోలే షన్‌లోకి వెళ్లిపోయారు. ఇటీవలే మూడు రోజుల పాటు ఇడి విచా రణకు హాజరైన సోనియా గాంధీ,పార్టీ నేతలతో వరుస భేటీలు నిర్వ హిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె కరోనా బారినపడడం విశేషం.



# కాబూల్‌లో మహిళల నిరసన.. దాడికి పాల్పడిన తాలిబన్లు

**కాబూల్, ఆగస్టు 13:** ఆఫ్ఘనిస్తాన్ లో అధికారం చేజిక్కి యేడాది సమీపిస్తోన్న వేళ తాలిబన్లు మరోసారి మహిళలపై విరుచుకుపడ్డారు. హక్కుల సాధనకు రాజధాని కాబుల్‌లో వారు చేపట్టిన ఓ నిరసన ర్యాలీని హింసాత్మకంగా అణచివేశారు. మహిళా నిరసనకారులను చెదరగొట్టేందుకు గాల్లో కాల్పులు జరడంతోపాటు వెంబడించి మరీ వారిపై దాడులకు పాల్పడినట్లు మీడియా కథనాలు. గతేడాది ఆగస్టు 15న తాలిబన్లు కాబుల్‌ను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి మహిళల హక్కులను కాలరాస్తూ అంతకు ముందు రెండు దశాబ్దాల్లో వారు సాధించిన ప్రగతిని అణగదొక్కుతున్నారని అంతర్జాతీయ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలోనే శనివారం దాదాపు 40 మంది మహిళలు ఉద్యోగ హక్కుతో పాటు రాజకీయ భాగస్వామ్యాన్ని డిమాండ్ చేస్తూ కాబుల్‌లోని విద్యాశాఖ భవనం ముందు ప్రదర్శన నిర్వహించారు. ఆగస్టు 15 బ్లాక్‌డే అని రాసి ఉన్న బ్యానర్‌ను పట్టుకుని ఆహారం, పని, స్వేచ్ఛ కావాలంటూ నినాదాలు చేశారు. అజ్ఞానంతో విసిగిపోయాం,న్యాయం కావాలంటూ ర్యాలీచేపట్టారు.దీంతో తాలిబన్లు తుపాకులతో గాల్లో కాల్పులు జరుపుతూ వారిని చెదరగొట్టారు. ఈ క్రమంలోనే సమీపంలోని దుకాణాల్లో తలదాచుకున్న కొంత మంది మహిళా నిరసనకారులను వెంబడించి దాడులు చేశారు. అక్కడున్న కొంత మంది జర్నలిస్టులపైనా దాడికిదిగారు. అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్ల పాలనలో మహిళా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నట్లు పలు నివేదికలు వెలువడుతున్నాయి. దేశంలో ఇప్పటికే వేలమంది బాలికలు సెకండరీ విద్యకు దూరమయ్యారు. మహిళలు ఉద్యోగాలుచేయడంపై ఆంక్షలువిధించారు. దూర ప్రయాణం చేయాలనుకునే మహిళలకు తోడుగా దగ్గరి మగ బంధువు ఉంటే తప్ప రవాణా సౌకర్యం కల్పించబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తమ హక్కుల కోసం మహిళలు పలు సందర్భాల్లో గొంతును వినిపించినా ఆంక్షల పరంపర కొన సాగుతోంది. అనేక నెలల తర్వాత తాజాగా మరోసారి నిరసనకు దిగగా దాన్ని అణచివేశారు.

# చైనా విఘాతం కలిగిస్తే ద్వైపాక్షికంపై ప్రభావం: విదేశాంగ మంత్రి జై శంకర్




**చైనా, ఆగస్టు 13:** సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు చైనా విఘాతం కలిగిస్తే భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఇరు దేశాల సంబంధం ఎప్పుడూ సాధారణమైనది కాదని, సరిహద్దుల్లో పరిస్థితి బాగా లేనంత వరకు ఇది ఇలానే ఉంటుందని చెప్పారు. రెండేళ్ల కిందట లడాఖ్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తర్వాత సరిహద్దుల్లో పరిస్థితి పెద్ద సమస్యగా మారిందన్నారు. అయితే రెండేళ్లుగా భారత సైన్యం తన పట్టును కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. అయితే ఇరుపక్షాలు చాలా దగ్గరగా ఉన్న ప్రదేశాల నుంచి భద్రతా దళాలను ఉపసంహరించుకునే విషయంలో కొంత గణనీయమైన పురోగతి సాధించమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇరు సేనలు చాలా దగ్గరగా ఉండడంతో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని ఆయన అన్నారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితి కూడా కావచ్చు కాబట్టి తాము చర్చలు జరుగుతున్నామని మంత్రి చెప్పారు. మరోవైపు చైనా-తైవాన్‌ల మధ్య ఉద్రిక్తతపై భారత్ తొలిసారి స్పందించింది. ఏదేశం పేరును పేర్కొనకుండానే తాజా పరిణామాలపై ఆందోళన చెందుతున్నామని తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించడానికి కృషిచేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితిని మార్చి, ఉద్రిక్తతలను తగ్గించడానికి సంయమనం పాటించాలని కోరుతున్నామని విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఏకపక్షచర్యలను నివారించాలని కోరుతున్నామన్నారు.



# మహారాష్ట్రలో మరో శివసేన భవన్

**ముంబై, ఆగస్టు 13:** మహారాష్ట్రలో అధికారంలో ఉన్నో శివసేన' పార్టీ మాదంటే మాదంటూ అటు మాజీ ముఖ్యమంత్రి థాక్రే వర్గం, ఇటు రెబల్, తాజా ముఖ్యమంత్రి షిండే వర్గం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏక్‌నాథ్ షిండే శిబిరం ప్రస్తుతమున్న శివసేనా భవన్‌కు సమాంతరంగా కొత్త శివసేన భవన్ నిర్మించడం కోసం స్థలం వెతుకుతోందని, విడిపోయిన వర్గానికి అది ప్రధాన పార్టీ కార్యాలయం కానుందని పలువురు పేర్కొంటున్నారు. ముంబైలో కొత్తశివసేన భవన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిచోటా కొత్త శాఖలు, స్థానిక పార్టీ కార్యాలయాలను కూడా తెరవాలని యోచి స్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే కొత్త భవన్ కోసం ఇంకా లొకేషన్ ఫిక్స్ కాలేదని, ముంబైలోని దాదర్‌లో ప్రస్తుతం ఉన్న శివసేన భవన్‌కు దగ్గర్లో మరో స్థలం కోసం వెతుకుతున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఈ సమాంతర సేన భవన్ ఊహాగానాలను కొట్టివేస్తూ, కొత్తగా చేరిన మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్ ఇది కేవలం అపోహ మాత్రమే అని అన్నారు. దాదార్‌లో సమాంతరంగా శివసేన భవన్ నిర్మాణం జరుగుతోందన్న అపోహ ప్రజల్లో ఉందని, అయితే సిఎం షిండే సామాన్య ప్రజలను కలిసేందుకు వీలుగా కేంద్ర కార్యాలయం నిర్మించడం కోసం మాత్రమే ప్రయత్నిస్తున్నామని, శివసేన భవన్‌ను గౌరవిస్తున్నామని, అది అలాగే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# విషంగా మారిన నది నీళ్లు.. టన్నుల కొద్ది చేపల మృతి



**పోలాండ్, ఆగస్టు 13:** ఒకటి కాదు, రెండుకాదు ఏకంగా వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. చనిపోయిన చేపలు చనిపోయినట్లు ఒడ్డుకు కొట్టుకు రావడంతో ఆ ప్రాంతమంతా చనిపోయిన చేపలతో నిండిపోయింది. పోలాండ్, జర్మనీ సరిహద్దులో ఉన్న ఓడర్ నదిలో చోటు చేసుకున్న ఈ సంఘటన షాకింగ్‌కు గురిచేసింది. జులై నెల నుంచి చేపలు ఇలా అకారణంగా మృత్యువాతపడుతున్నాయి. చేపలు చనిపోవడానికి నీటిలోని విష పదార్థాలే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే దీనిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. చేపలు మృత్యువాత పడడానికి కారణమేంటన్న దానిపై నిపుణులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. మనుషులు ఎవరూ నదిలోకి వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇదిలా ఉండగా నదికి సమీపంలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీల నుంచి వెలువడుతోన్న మెర్క్యూరీని నదిలోకి డంప్ చేయడం ద్వారానే ఇలా జరిగి ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటి వరకు వాలంటీర్లు ఆ నది నుంచి మృత్యువాత పడ్డ 10 టన్నుల చేపలను వెలికితీశారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన చేపలకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ నదిలోని నీరుమళ్లీ సాధారణ స్థితికి రావడానికి కొన్నేళ్లు పడుతుందని పోలాండ్ ప్రైమ్ మినిస్టర్ తెలిపారు. ఇక పోలాండ్ వాటర్ మేనేజ్‌మెంట్ అధికారులపై పోలిష్ ప్రైమ్ మినిస్టర్ విరుచుకుపడ్డారు. పరిస్థితి చేయిదాటడానికి వారి ఉదాసీనతే కారణమని విమర్శించారు. ఇదిలా ఉండగా, నదిలోని నీటి నమూనాలలో పాదరసం అధికస్థాయిలో ఉన్నట్లు తేలింది. జర్మనీ, పోలాండ్ దేశాల మధ్య ఉన్న నదిలో ఈ పరిస్థితి చోటు చేసుకోవడం ఇప్పుడు రెండు దేశాల మధ్య వివాదంగా మారే అవకాశం కనిపిస్తోంది. పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలు ఎంత ప్రమాదకరమో చెప్పడానికి ఈసంఘటన ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.



# ఇక మాస్కులు అవసరం లేదు: ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 13:** కరోనాపై పోరులో తమ దేశం విజయం సాధించిందని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఇటీవల ప్రకటించిన సంగతి విదితమే. దాంతో దేశంలో మాస్కు తప్పనిసరి అన్న నిబంధనను ఆ దేశ అధికారులు ఎత్తివేశారు. ఇతర ఆంక్షలను కూడా సడలించారు. మరోవైపు తమ రాజధాని ప్యాంగ్యాంగ్ ఉత్తర ప్రాంతంలో కరోనా వ్యాప్తికి దక్షిణ కొరియా అధికారులే కారణమని ఉత్తరకొరియా ఆరోపించింది. అవసరమైతే దక్షిణ కొరియా అధికారులను తుడిచి పెట్టేస్తామని హెచ్చరించిన తర్వాత కరోనా నిబంధనలు సడలిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. మన దేశంలో సృష్టించిన ప్రజారోగ్య సంక్షోభం నుంచి బయటపడ్డాం. తక్కువ వ్యవధిలో ప్రాణాంతక వైరస్‌ను నిర్వీర్యం చేసి మన భూభాగాన్ని శుభ్రంగా మార్చుకున్నాం. కాబట్టి వైరస్ పరిమితులు సడలించడం జరిగింది. దేశం మొత్తం అంటువ్యాధి రహిత జోన్‌గా మారనందున, ఫ్రంట్‌లైన్ ప్రాంతాలు, సరిహద్దు నగరాలు, కౌంటీలు మినహా అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా మాస్కు ధరించే దశను ఎత్తివేశారు' అని ప్యాంగ్యాంగ్ అధికారిక కొరియా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. మేలో తొలి దశ కేసులు నమోదైన కొన్ని నెలల్లోనే ఉత్తర కొరియా ఈ వారం ప్రారంభంలో కరోనాపై విజయం సాధించినట్లు ప్రకటించింది. సరిహద్దు ప్రాంతాలు మినహా సామాజిక దూరం, ఇతర వైరస్ నిరోధక చర్యలను కూడా ఎత్తివేసింది. కానీ శ్వాసకోశ వ్యాధి లక్షణాలతో ఉన్న వ్యక్తులు మాస్కులు ధరించాలని సిఫారసు చేసింది. అలాగే ఉత్తర కొరియన్లు అసాధారణ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# 500యేళ్లలో ఎన్నడూ లేనంతగా యూరప్‌లో కరువు



**ప్యారీస్, ఆగస్టు 13:** యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువు ఎదుర్కొంటుంది. అటు ఇంగ్లంగడ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూకే ప్రస్తుతం కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల భారీగా నమోదైన ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం, సరైన వర్షాలు కురవకపోవడంతో ప్రఖ్యాత థేమ్స్ నది ఎండిపోతోంది. 1935 తర్వాత ఎన్నడూ లేని విధంగా గత నెలలో ఇంగ్లాండ్ వ్యాప్తంగా భారీ ఉష్ణోగ్రదలు నమోదయ్యాయి. ఎండల ధాటికి యూకే ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిది. లండన్ హీత్రూ ప్రాంతంలో 40 డిగ్రీలను దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువును ఎదుర్కొంటుందని ప్రముఖ శాస్త్రవేత్త ఒకరు హెచ్చరించారు. అటు థేమ్స్ నది ఎండిపోవడం వల్ల ఇంగ్లండ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జులై నెలలో అత్యంత పొడి వాతావరణం ఏర్పడింది. దీంతో పాటు సగటు వర్షపాతం 23.1 మిల్లీమీటర్లు నమోదు అయింది. ఇది నెలలో సగటు వర్ష పాతంలో 35 శాతం మాత్రమే. థేమ్స్ నది తూర్పున ఎసెక్స్ వద్ద సముద్రంలోకి ప్రవేశించే ముందర పశ్చిమాన గ్లౌసెస్టర్ షైర్ నుంచి లండన్ మహానగరం మీదుగా 356 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. ఈ నది పుట్టుకకు కారణం అయిన సహజ నీటి బుగ్గలు ఈ వేసవిలో ఎండిపోయాయి. దీంతో నదీ ప్రవాహం తగ్గిపోయింది. థేమ్స్ నది ఇంగ్లాండ్, లండన్ ప్రజలకు మంచి నీటి సరఫరాకు అత్యంత ముఖ్యమైంది. దాదాపుగా 1.5 కోట్ల జనాభా దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆగస్టులో ఇంగ్లాండ్‌లో వర్షాలు కురవకపోతే, పొడి శీతాకాల పరిస్థితులు ఉంటే వచ్చే వేసవి కాలంలో ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయంలో ఐసిసిఐడిఇ-2022 అంతర్జాతీయ సమావేశం



**చెన్నై, ఆగస్టు 13 ప్రభాత వార్త:** విఐటి- ఎ.పి విశ్వ విద్యా లయం అమరావతిలో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా ఇంజినీరింగ్ (ఐసిసిఐడిఇ-2022)శుక్రవారంప్రారం భమైంది. డీఆర్‌డీఓ ప్రత్యేక ప్రాజెక్టుల డైరెక్టర్ డాక్టర్ అను పమ్ శర్మ, హెచ్‌సీఎల్ అసోసియేయేట్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా మరియు గౌరవఅతిథిగా కాలేబ్ ఆంద్రూస్ పాల్గొన్నారు. డాక్టర్ అనుపమ్ శర్మ మరియు కాలేబ్ ఆం డ్రూస్ వారి అనుభవాలు, పరిశోధన పరిశీలనలు మరియు గణన మేధస్సులో డేటా ఇంజినీరింగ్, గోప్యత మరియు భద్రతకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన సవాళ్లను పంచుకున్నారు. కార్యక్రమంలో విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటిరెడ్డి మాట్లాడుతూ విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయం ప్రధానంగా పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు ఇంక్యుబేషన్‌పై దృష్టి సారిస్తోందని తెలియజేశారు. పరిశోధన కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఎస్ఎస్‌సిలు మరియు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల సహకారంతో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. త్వరలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు 12 దేశాల నుంచి 515 పేపర్లు వచ్చాయని, ప్రొసీడింగ్స్ స్ప్రింగర్ పబ్లిషర్స్ యొక్క లెక్చర్ నోట్స్ ఆన్ డేటీ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్‌సిరీస్‌లో ప్రచురించబడతాయని ప్రొగ్రాం చైర్‌పర్సన్ డాక్టర్ నాగరాజు దేవరకొండ తెలిపారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్‌చంద్ర ముదిగంటి, డీన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ఇంజినీరింగ్ డాక్టర్ ఎస్.వి. సుధ, కన్వీనర్లు డాక్టర్ హరికిషన్, డాక్టర్ గోపీకృష్ణన్ మరియు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 15,815, మృతులు 68

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 15,815 కేసులు నమోదయ్యాయి. 68 మంది మరణించారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,39,372కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,93,112మంది కోలుకోగా 1,19,264మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,996కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.54 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,68,218కి చేరగా, 79,08,195మంది వరకు కోలుకున్నారు. 1,48,167మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,35,308కి చేరింది. అందులో 66,55,351మంది కోలుకున్నారు. 70,626మంది మరణించారు.

# రుణ రికవరీ ఏజెంట్ల ఆగడాలకు చెక్

**రాత్రి 7 దాటితే ఫోన్ చేయెద్దు**

**మాటలు, భౌతికంగా వేధించరాదు**

**బ్యాంకులు, రుణ సంస్థలకు రిజర్వ్ బ్యాంక్ కీలక ఆదేశాలు**

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రుణాల రికవరీ కోసం రాత్రి 7 గంటలు దాటితే రుణ గ్రహీతలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్ చేయవద్దని బ్యాంకులు, రుణ సంస్థలకు రిజర్వ్ బ్యాంక్ కీలక ఆదేశాలు జారీ చేసింది. రుణాలు ఇచ్చిన వారి నుండి వాటిని వసూలు చేసే విషయంలో బ్యాంకులు, రుణ సంస్థలకు చెందిన రికవరీ ఏజెంట్ల ఆగడాలు రోజు రోజుకూ శృతి మించుతున్నాయి. రుణం తీసుకున్న వారితోపాటు, అతని కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్లు చేసి అసభ్యకరంగా మాట్లాడుతూ రికవరీ ఏజెంట్లు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాకుండా అర్ధరాత్రి, వేకువ జాము అనే తేడా లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు రికవరీ ఏజెంట్లు వేధింపులకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు రిజర్వ్ బ్యాంకుకు వెల్లువెత్తుతున్నాయి.
ఇలాంటి వారి ఆగడాలకు చెక్ పెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ అధికారులు తాజాగా బ్యాంకులు, రుణ సంస్థలకు ఈ ఆదేశాలు ఇచ్చింది. రిజర్వ్ బ్యాంక్ శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ) ఈ నిబంధనలను తమ రుణ రికవరీ ఏజెంట్లు కచ్చితంగా పాటించేలా చూడాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రుణ గ్రహీతల నుండి రుణాలు వసూలు చేయాల్సి వస్తే ఉదయం 8 గంటల నుండి రాత్రి 7 గంటల వరకూ మాత్రమే రికవరీ ఏజెంట్లు వారికి ఫోన్ చేయాని, ఈ సమయం తర్వాత ఏ పరిస్థితుల్లోనూ ఫోన్లు కూడా చేయవద్దని రిజర్వ్ బ్యాంక్ అధికారులు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రికవరీ ఏజెంట్లు రుణ వసూలు క్రమంలో మాటల రూపంలోను, భౌతికంగా రుణ గ్రహీతలను ఎట్టి పరిస్థితుల్లోనూ వేధించకూడదని, ఈ విషయాన్ని బ్యాంకులు తమ ఏజెంట్లకు స్పష్టంగా తెలియచేయాలని తేల్చిచెప్పారు. రుణ గ్రహీతల వ్యక్తిగత గోప్యానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలకూ పాల్పడకూడదని తెలిపింది. వారిని బయపెట్టడం, బెదిరించేందుకు ప్రయత్నించకూడదని పేర్కొంది.
వారి గురించి తప్పుడు ఆరోపణలు చేయవద్దని తాజా నోటిఫికేషన్‌లో బ్యాంకులు, రుణ సంస్థలను ఆదేశించింది. అన్ని వాణిజ్య బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, గృహ రుణ సంస్థలు, సహకార బ్యాంకులు, అసెట్ రీకన్‌స్ట్రన్ కంపెనీలకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.



## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో బహిరంగంగా గాలిలో కాల్పు లు జరిపిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. శనివారం తిరంగ ర్యాలీలో మంత్రి గాలిలో కాల్పులు జరిపిన విషయంపై ఆమె ఘాటుగా స్పం దించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో అసలు పోలీసు వ్యవస్థ ఉందా అంటూ ప్రశ్నించారు. తాను క్రీడామంత్రిని, కాల్చింది రబ్బరు బుల్లెట్లు అంటూ చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అయితే తన వెంట ఉన్న భద్రత సిబ్బంది వాడుతున్నది రబ్బరు బుల్లెటా అంటూ డికె అరుణ ఎద్దేవా చేశారు. తెలంగాణలో టిఆర్ ఎస్ నాయకుల ఆగడాలు తారాస్థాయికి చేరాయని, వారిని నియంత్రించాల్సిన పోలీసులు భజన చేస్తున్నానన్నారు. మంత్రి అడుగులకు మడుగులు ఒత్తుతూ పోలీసు సిబ్బంది మం త్రిని సమర్థిస్తూ పోలీసు శాఖను కించపరుస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ తనను తుపాకీతో గాలిలో కాల్చమని చెప్పాడని స్వయాన మంత్రి చెప్పిన విషయాన్ని రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి పరిగణనలోకి తీసుకుని అధికారిని సస్పెండ్ చేయాలని డికె అరుణ డిమాండ్ చేశారు.



## భారత్ హుండయ్ కొత్త టక్సన్ కార్‌ను డెలివరీ చేసిన సినీనటుడు అల్లరి నరేష్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** హుండయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ఆల్ నుంచి హుందయ్ టక్సన్‌ను సినీ నటుడు అల్లరి నరేష్ డెలివరీ చేశారు. శనివారం గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో ఉన్న భారత్ మోటార్ నుంచి ఈ కారు కీని అల్లరి నరేష్ విజయ్‌కుమార్ బలసానికి అందించారు. ఈకార్యక్రమంలో హెచ్ఐఎల్ రీజిల్ మేనేజర్ సలీం అమీన్, సేల్స్ మేనేజర్ సను ఆనంద్, ఎండి శ్రీకాంత్ కేస, సిజిఎం సెసిల్‌లు పాల్గొన్నారు. కొత్త టక్సన్ 54 అవార్డులు గెలుచుకుందని, ఏడు మిలియన్‌ల యునిట్‌లు అమ్మకాలు జరిగాయన్నారు.

## మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

### పిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తారని టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఉప ఎన్నికలలలో గెలిచి కాంగ్రెస్ సత్తాచూపుతాం అన్నారు. తెలంగాణ రాష్ట్రం నీళ్ల, నిధులు, నియామకాలపై ఏర్పడిందన్నారు. కానీ రాష్ట్రంలో ఉద్యోగ కల్పనలతో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందన్నారు. 1.90లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిని ఎప్పుడు భర్తీచేస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. మహిళలకు భద్రత సైతం కల్పించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. పూర్తిగా అవినీతి పాలన మారిందన్నారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు మునుగోడు ప్రజలు బుద్ధిచెప్తారని, ఇదే సరైన సమయం అన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్, కేంద్రంలో నరేంద్రమోడి వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజలు తప్పకుండా బుద్ధిచెప్తారన్నారు. దేశంలో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్‌ల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై మునుగోడు ప్రజలు బుద్ధిచెప్తారని, మునుగోడు అభ్యర్థి గెలువాలని ప్రత్యేక హోమం నిర్వహించినట్లు కోట్ల శ్రీనివాస్ తెలిపారు.

## వజ్రోత్సవాల నేపథ్యంలో నీరూస్ ప్రత్యేక తిరంగ దుస్తులు



**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారతదేశం మరో స్వాతంత్ర్య సంవత్స రంలోకి అడుగు పెట్టిన సందర్భంగా వజ్రోత్స వాలు జరుపు కొంటున్న నేపథ్యంలో ఫ్యాషన్ బ్రాండ్ నీరూ ఈ వేడుకలను మరింత ఉత్సా హాభరితంగా చేయ డా నికి ప్రత్యేక డిజైన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని నీరూ ప్రత్యేక త్రివర్ణ తిరంగ దుస్తులను డిజైన్ చేసింది. ఈ ప్రత్యేక త్రివర్ణ తిరంగ దుస్తులు హైదరాబాద్ జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లోని నీరూస్ స్టోర్లలో ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకూ అందుబాటులో ఉంచింది. తిరంగా కలెక్షన్ ఆవిష్కరణపై హైదరాబాద్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా నీరూస్ బ్రాండ్‌తో ప్రతిధ్వనించింది. అంతేకాకుండా ప్రవాస భారతీయులచే అత్యంత ఇష్టపడే గమ్యస్థానంగా కూడా రేట్ చేయబడింది. ఈ సందర్భంగా నీరూస్ గూర్చి శనివారం ఒక ప్రకటనలో ఈ సంస్థ 1971 సంవత్స రంలో టైలరింగ్, ఎంబ్రాయిడరీతో ఉన్నతమైన, క్లిష్టమైన డిజైన్లతో సొంతంగా మార్కెట్‌లో ప్రవేశించింది. అత్యుత్తమ భారతీయ జాతీ కోసం ఫ్యాషన్‌లో నీరూస్ ఒక బ్రాండ్‌గా మారింది. విస్తృత వయస్సు గల మహిళలను చేరుకోవడంలో నీరూస్ ప్రత్యేకతను సంతరించుకుంది. వివాహ తదితర సందర్భాల్లో నీరూస్ బ్రాండ్ ప్రత్యేక దుస్తులను ప్రదర్శిస్తుంది. ధోరణులతో నిండిన ప్రపంచంలో క్లాసిక్‌గా ఉండండి అనేది నీరూస్ యొక్క నినాదం, ఫ్యాషన్ యొక్క నిధి. నాలుగు దశాబ్దాలుగా నీరూస్ మహిళలకు ప్రత్యేక అలంకారాలుగా ఆకర్షణీయమైన దుస్తులను సృష్టిస్తోంది. భారతీయ ఫ్యాషన్ మార్కెట్‌లో విజయవంతమైన స్థానంతో నీరూస్ కొత్త బెంచ్ మార్క్‌ను ఆవిష్కరించింది. నీరూస్ స్టోర్లలో ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకూ ప్రదర్శించబడే అత్యుత్తమ, క్లిష్టమైన డిజైన్ల అద్భుత టైలరింగ్, ఎంబ్రాయిడరీని సందర్శించడం మరచిపోవద్దని నీరూస్ యాజమాన్యం వినియోగదారులను కోరింది.

# కెసిఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చింది!

- నోరు జారిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు
- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై జిల్లా ప్రజల ఆగ్రహం

**పాల్వంచ, ఆగస్టు 13, ప్రభాతవార్త:** "మన కెసిఆర్ గారి పిలుపు మేరకు 75 సంవత్స రాల క్రితం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.." అంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తన ప్రసంగంలో నోరు జారారు... అంటే గౌరవ ఎమ్మెల్యే గారికి అస లు స్వాతంత్ర్య సమరయోధులు ఎవరో కూడా తెలియదా.? అంటూ పలువురు ఆరోప ణలు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడితే... ఆయనను ఏకంగా భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినట్లుగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అభివర్ణించడం పలు విమర్శలు తావిస్తోంది... ఒక ప్రజా ప్రతినిధి అయి ఉండి కూడా స్వాతంత్ర్య సమరయోధుల గురించి చెప్పకుండా... తనకు కేసీఆర్ పట్ల ఉన్న అభిమానాన్ని అందరికీ తెలియజేయాలని అనుకున్నారో ఏమో కానీ మైక్ పట్టుకొని మరీ అందరికీ వినపడేలా చెప్పడంతో అందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అంటే సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య సమరయోధుల సమ కాలిన వ్యక్తిగా... వారితో పాటు స్వాతంత్ర్యం కోసం పోరాడినట్లుగా చెప్పడంతో... అసలు ఎమ్మెల్యే కావాలనే చెప్పారా.. లేక ఉద్దేశపూ ర్వకంగా చెప్పి ఉంటారా.. అసలు అక్కడ జరిగే కార్యక్రమం ఏంటో కూడా తెలియకుండా పాల్గొని తన పార్టీ మీటింగ్‌లా భావించి కేసీఆర్‌ని పొగడాలని అనుకున్నారో ఏమో కానీ... కేసీఆర్ పిలుపు మేరకు స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పడంతో పలువురు ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాను నోరు జారిన విషయాన్ని కూడా ఆయన తెలుసుకోకుండానే ఆ ప్రసంగాన్ని కొనసాగించడం ఏంటని పలువురు చెప్తున్నారు. స్వాతంత్ర్యం కోసం గాంధీజీ, చాచా నెహ్రూ, వల్లభాయ్ పటేల్, సుభాష్‌చంద్రబోస్ ఇలా ఎందరో మహనీయులు చేసిన పోరాటాన్ని మర్చిపోవడం విడ్డూరంగా ఉందని చెప్తున్నారు. ఒక సాదాసీదా వ్యక్తి... అసలు తనకు స్వాతంత్ర్యం అంటే ఏంటో కూడా తెలియని వ్యక్తి ఇలా మాట్లాడితే ఏమైనా అనుకోవచ్చు కానీ... ఒక గౌరవ ప్రధమైన స్థానంలో ఉన్న ఎమ్మెల్యే ఈ రకంగా మాట్లాడం ఏంటని పలువురు మండిపడుతున్నారు.

# వైఎస్ షర్మిలకు కార్యకర్తల ఘనస్వాగతం



స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

**దౌల్తాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారంరోజు ఘన స్వాగతం పలికారు. ప్రజా ప్రస్థాన పాదయాత్రలో భాగంగా వైఎస్ షర్మిల పాదయాత్ర కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలో దౌల్తాబాద్ నైట్ క్యాంప్ నుంచి పాదయాత్ర మొదలుపెట్టిన షర్మిల మండల పరిధిలోని పోచమ్మగడ్డ తండా క్రాస్‌రోడ్డు, రాళ్లగుట్టతండా క్రాస్‌రోడ్డు, రమణకుంటతండా క్రాస్‌రోడ్డు, తిమ్మరెడ్డిపల్లి క్రాస్‌రోడ్డు, గోకఫస్లవాద్ గ్రామం, దేవర్‌ఫస్లవాద్ గ్రామాల మీదుగా పాదయాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఉద్యమకారులను పట్టించుకోలేదని నాగరాజు అనే ఉద్యమకారుడు రెండు కాళ్ళు, ఒక చేయి పోగొట్టుకున్నా నాగరాజుకు న్యాయం జరగలేదని, ఉద్యమ కారులు చనిపోతేనే కదా తెలంగాణ వచ్చింది మరి ఉద్యమకారులను కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదన్నారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరైనా ఆత్మహత్య చేసుకున్నారా అని, ఒంటిమీద పెట్రోల్ పోసుకుని అగ్గిపెట్టె దొరకనట్టు నాటకం ఆడార న్నారు. ప్రాణ త్యాగాలు ఒకరివి...బోగాలు ఇంకొకరివి అని అన్నారు. ఉద్యమకారుల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నిలబడలేదని, తెలంగాణలో అప్పనంగా అన్ని ప్రాజెక్ట్‌లు మెగా కృష్ణారెడ్డికే కట్టబెడుతుంటే అడిగిందిలేదని అన్నారు. వైఎస్సార్ సంక్షేమపాలన కోసమే పార్టీ పెట్టామని, వైఎస్సార్ తెలంగాణ పార్టీని ఆశీర్వదించండని కోరారు. వికారాబాద్ జిల్లాలో శనివారంరోజు వైఎస్ షర్మిల పాదయాత్ర ముగిసింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల సందర్భంగా ఆర్ఎస్ బ్రదర్స్ తగ్గింపు




**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య వజ్రోత్స వాల సందర్భంగా అధునాతన ఫ్యాషన్లకు పేరెన్నికగన్న అత్యంత విశ్వసనీయ బ్రాండ్ ఆర్ఎస్ బ్రదర్స్ మెన్స్, వుమెన్స్, కిడ్స్ క్యాటగిరీలకు చెందిన విస్తృత వస్త్రశ్రేణి ధరలపై 75 శాతం వరకూ తగ్గింపును ప్రకటిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి శనివారం ఒక ప్రకటనలో బంగారం దరల్లో కూడా తగ్గింపు నిస్తున్నట్లు తెలిపింది. ఇండిపెండెన్స్ గోల్డెన్ సెలబ్రేషన్స్‌లో భాగంగా ప్రతీ గ్రాము బంగారం అమ్మకం ధరలో 100 రూపాయల తగ్గింపును కూడా ప్రకటిస్తూ, వెండి సామాగ్రిపై తరుగు, మజూరు చార్జీలను మినహాయిస్తున్నట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 13, 14, 15 తేదీల్లో ఆర్ఎస్ బ్రదర్స్ స్వాతంత్ర్య స్ఫూర్తితో అందిస్తున్న ఈ ఆఫర్లను వినియోగించుకోవాల్సిందిగా తన ఖాతాదారులను కోరింది.

## విహారయాత్రలో విషాదం

# అక్కంపల్లి జలాశయంలో ముగ్గురు విద్యార్థుల గల్లంతు

**పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సరదాగా స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లి తోటి స్నేహితులు అప్పటిదాక ఎంతో ఆనందంగా గడిపిన స్నేహితులు తిరిగిరాని లోకానికి వెళ్లిన ఘటన ఇది. నల్లగొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని అక్కంపల్లి జలాశయంలో స్నేహితులతో కలిసి శనివాకం ఈతకు వెళ్లి ప్రమాదావశాత్తూ ముగ్గురు విద్యార్థులు గల్లంతయ్యారు. నిజామబాద్ జిల్లాలోని బిచ్కుంద గ్రామాన్నికి చెందిన దిండె ఆకాష్(20), సిరిసిల్ల జిల్లాలోని వేములవాడకు చెందిన బంటు గణేష్(20) ఇద్దరు హైదరాబాద్‌లోని చిలుకూరు బాలాజీ కళాశాలలో బీపార్మసీ చదువుతున్న విద్యార్థులు. మహారాష్ట్రకు చెందిన పండిట్ కృష్ణ(19) శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ చదువుతున్నారు.
వీరు ముగ్గురు శనివారం నాగార్జునసాగర్‌కు విహారయాత్రకు వెళ్లారు. తిరిగి ప్రయాణంలో పుట్టంగండి గ్రామానికి వెళ్లుతున్న తరణంలో పిఏపల్లి మండలంలోని అక్కంపల్లి జలాశాయంలోని స్నేహితులందరు కలిసి ఈత కోసం వెళ్లి ప్రమాదవశాత్తు ఒకరు మునిగిపోతుండగా కాపాడపోయి ముగ్గురు గల్లంతు అయ్యారు. గుడిపల్లి పోలీసులు సంఘటన స్థలాన్నికి చేరుకోని స్థానిక మత్స్యకారుల సహాయంతో మృతదేహాలను వెలికితీసారు.

# వెయ్యి కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

- వారిని ఒబిసి జాబితాలో చేర్చాలి
- సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లతో రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో జరిగింది. సమావేశంలో అనంతరం విలేకరులతో ఈశ్వరప్ప మాట్లాడారు. ఈ కార్య క్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి శెటి శివ కుమార్, కోశాధికారి దినేష్ పాటిల్, ఎం.శివరత్నం, సిద్దులశెట్టి బాలకృష్ణ, సభ్యులు డాక్టర్ సోమశేఖర్, కె.బసప్ప, సుంకరి వీరభద్రప్ప, జిహెచ్ఎంసి అధ్యక్షుడు పి.శివశరణ్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కె.రాచప్ప, మహిళావిభాగం గౌరవ అధ్యక్షురాలు ఎల్ఎస్.విజయమ్మ, అధ్యక్షురాలు శెట్టి మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఏర్పాటు చేసే కార్పొరేషన్ ద్వారా ఈ వర్గాల కోసం 85శాతం మార్జిన్‌మనీతో రుణాలు మంజూరు చేయాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక భవనాలను నిర్మించాలని, కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా ఉన్న తామ సంక్షేమం విషయంలో విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తాము బీసీ జాబితాలో ఉన్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా వీరశైవ లింగాయత్, లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో తమ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐదెకరాల స్థలాన్ని కేటాయించి సంక్షేమ భవనాన్ని నిర్మించి రుణాలు మంజూరు చేయాలన్నారు. 28న బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్ఎస్‌సిలో ఈ వర్గాలకు చెందిన పిల్లలు ఎవరైతే మంచి మార్కులు సాధించారో వారికి మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని, అదే రోజు ఇటీవల నూతనంగా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ఎంపిలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఆర్.కృష్ణయ్యలను ఘనంగా సత్కరించబోతున్నట్లు వివరించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.ఈశ్వరప్ప

## ఫార్మాలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రగామి

### సాంఘిక సంక్షేమ మంత్రి ఈశ్వర్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఫార్మా రంగంలో ప్రపంచం మొత్తం మీద తెలంగాణ అగ్రగామిగా ఉందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కె ఈశ్వర్ అన్నారు. ఐటీ రంగంలో బెంగుళూరునే మించిపోయినట్లు చెప్పారు. ఫార్మారంలో 3 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్‌లో ముస్లిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ శనివారం నిర్వహించిన అంతర్జాతీయ బిజినెస్ సమ్మిట్‌లో మాట్లాడుతూ ముస్లింల ఉన్నతి, సముద్ధరణకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. తెలంగాణలో రాజకీయ సుస్థిరత, అసమానతలకు తావులేని ప్రశాంతత, చక్కని వాతావరణ పరిస్థితులు నెలకొని ఉన్నాయని తెలిపారు. ఇందువల్ల పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా మారిందని చెప్పారు. తెలంగాణలో మత విశ్వాలకు గౌరవం ఉందన్నారు. ముస్లింలను ఉన్నత విద్యావంతులుగా చేసేందుకు 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, షాదీముబారక్, రంజాన్‌కు దుస్తుల పంపిణీ, విదేశాలోన్ల ఉచితంగా విద్యావకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో నిధులు మళ్లింపు

### ఇడి, కాగ్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత బక్క జడ్సన్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరంనప్రాజెక్టులో ఒక్కొక్కటిగా నిర్మాణ లోపాలు అసెంబ్లెడ్ నాణ్యత లేని మోటార్లలో రూ.10వేల కోట్ల కుంభకోణం భయటపడుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత బక్క జడ్సన్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నిధులు మళ్లింపు జరిగిందన్నారు. గోదావరి వరద ఉధృతికి అల్లకల్లోలమైందన్నారు. ఎసీ, ఎస్సీట సబ్ ప్లాన్ నిధులు రూ.1.15లక్షల కోట్లును దారి మళ్లించి సొంత కల్వకుంట్ల ఖజానాకు చేరాయన్నారు. నీటిని లిఫ్ట్ చేసే కన్నెపల్లి, దానిపై ఉన్న అన్నారం పంప్‌హౌజ్‌లు పూర్తిగా మునిగిపోయాయన్నారు.



హైదరాబాద్‌లోని అబిడ్స్ చర్మాస్ యజమాని కెప్టెన్ కెఎఫ్ పెస్తోంజీ, గూల్ కె పెంటోంజీ, కైజాద్ కె పెంటోంజీ తమ సిబ్బందితో కలిసి 75వ స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## తొలి త్రైమాసికంలో 20.35 శాతం వృద్ధితో ఎల్ఐసి

**హైదరాబాద్, అగస్టు 13, ప్రభాతవార్త:** ఎల్ఐసీ ప్రస్తుత ఆర్థిక సంవత్స రం తొలి త్రైమాసికంలో 20.35 శాతం వృద్ధిని నమోదు చేసింది. ముంబైలో జరిగిన బోర్డ్ సమావేశంలో ఏకీకృత ఆర్థిక ఫలితాలను ఆమోదించింది. వీటిలో ప్రధానాంశాలను పరిశీలిస్తే జూన్ 30వ తేదీతో ముగిసిన త్రైమాసికంలో 682.88 కోట్ల లాభం వచ్చింది. అలాగే మొత్తం ప్రీమియం ద్వారా 98,352 కోట్ల రూపాయల మేర ఆదాయం రాగా గత ఏడాది ఇదే కాలానికి 81,721 కోట్ల రూపాయలు వచ్చాయి. మార్కెటింగ్ కార్యకలపాలు వేగం పుంజుకోవడంతో ఎల్ఐసీ మొత్తం వ్యాపారం ఊపందుకుంది. ఫలితంగా పూర్తి సంవత్స రంతో పోలిస్తే ఈ త్రైమాసికంలో 65.42 శాతంకు ప్రీమియం ఆదాయం ద్వారా మొత్తం మార్కెట్ వాటా పెరిగింది. వార్షిక ప్రీమియం సమానమైన (ఎపిఇ) ఆధారంగా మొత్తం ప్రీమియం 10,270 కోట్ల రూపాయలు కాగా ఈ త్రైమాసికంలో ఇందులో 62.80 శాతం మేర 6,450 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక వ్యక్తిగత వ్యాపారం 62.80 శాతం మేర 6,450 కోట్ల రూపాయలు, గ్రూప్ వ్యాపారం ద్వారా 37.20 శాతం చొప్పున 3,819 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ త్రైమాసికంలో వ్యక్తిగత విభాగంలో మొత్తం 36.81 లక్షల పాలసీలు విక్రయించబడ్డాయి. అదే గత ఏడాది ఇదే కాలానికి 23.07 లక్షల పాలసీలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గత ఏడాది త్రైమాసికంతో పోలిస్తే నిర్వహణలో ఉన్న ఆస్తి ప్రస్తుత మూడు నెలల కాలానికి 41.02 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది. గత ఏడాది ఇదే సమయానికి 39.13 లక్షల కోట్ల రూపాయలుగా రికార్డయింది. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఛైర్‌పర్స న్ ఎంఆర్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ నుండి సాధారణ స్థితికి రావడంతో తమ లక్ష్యానికి దగ్గరగా ఒక పెద్ద కార్యాచరణను చూడటం జరిగిందన్నారు. ఎస్ఐసీలో మొదటి మూడు నెలల కాలానికి వృద్ధి సంఖ్యలు చాలా బలంగా ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకూ మార్కెట్ వాటా ఇప్పుడు ఫార్చ్యూన్ 500 కంపెనీల జాబితాలో చేర్చబడిందని, ఈ జాబితాలో ఎస్ఐసీ 98వ ర్యాకింగ్‌తో అగ్రస్థానంలో ఉందని తెలిపారు.

## హార్ ఘర్ ఫ్రీడమ్ సేల్‌లో సౌత్ ఇండియా షాపింగ్‌మాల్




**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** భారత దేశ స్వాతంత్ర్య అమృత మహోత్స వాల సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ హార్ ఘర్ ఫ్రీడమ్ సేల్‌ను సమర్పిస్తోంది. ఈ ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా సంప్ర దాయ, ఆధునిక ఫ్యాషన్ లకు చెందిన బ్రాండెడ్ మెన్స్‌వేర్, వుమెన్స్ వేర్, డిడ్స్‌వేర్‌పై 75 శాతం వరకూ తగ్గింపు ఇస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. నగలు, బంగారు ఆభరణాలకు ఫ్రీడమ్ గోల్డెన్ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. ప్రతీ గ్రాము బంగారం కొనుగోలుపై ఒక గ్రామ్ వెండి ఉచితమని పేర్కొంది. స్టోన్ చార్జీలు, అన్ని రకాల రత్నాల ఆభరణాలపై 20 శాతం తగ్గింపు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వివరించింది. ఈ సందర్భంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ తన ఖాతాదారులకు స్వాతంత్ర్య వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ హార్ ఘర్ ఫ్రీడం ఆఫర్‌ను వినియోగించుకోవాలిని కోరింది.

# స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం: సిఎస్ సోమేష్ కుమార్

**హైదరాబాద్ (నార్సింగి), ఆగస్టు 13 ప్రభాతవార్త :** చారిత్రక గోల్కొండ కోటపై నిర్వహిస్తున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకల కోసం పోలీసులు పూర్తి రిహార్సల్స్ నిర్వహించారు. జాతీయ జెండాను ఎగర వేసి పరిశీలించారు. అడిషనల్ డీజీ జితేందర్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ అనిల్ కుమార్, జీఏడి కార్యదర్శి శేషాద్రి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి రిజ్వి, గ్రేటర్ కమీషనర్ లోకేష్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీ.వి.ఆనంద్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్‌లతో కలిసి సోమేష్ కుమార్ గోల్కొండ కోటపై జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సీఏంకు గౌరవ వందనం చేసే విధానంను పలుమార్లు రిహార్సల్స్ చేశారు. జెండా పండుగకు మరొక్క రోజే సమయం ఉండడంతో భద్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు కోట మొత్తంను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కోట పక్కనే ఉన్న పలు కాలనీలలో కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

### గోల్కొండ కోటను తమ ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు

### అణువణువునా తనిఖీ చేస్తున్న డాగ్, బాంబ్ స్క్వాడ్‌లు

డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో కోటలోని అణువణువును తనిఖీ చేశారు. గోల్కొండ కోటకు సీఏం వెళ్లే లంగర్‌హౌస్ నుంచి రాందేవ్‌గూడ, గోల్కొండ కోట వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లకు రంగులు అద్దారు. రోడ్డుపై ఎలాంటి దుమ్ము లేకుండా శుభ్రం చేశారు. ఆగస్టు 15.వ.తేదీన ఉదయం పదిన్నర గంటలకు గోల్కొండ కోటకు సీఏం కేసీఆర్‌కు పోలీసు శాఖ గౌరవ వందనం చేసనుంది. అనంతరం సీఏం తిరంగా జెండాను ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా వందమంది కళాకారులు జానపద కళాకారులు సీఏంకు స్వాగతం పలుకుతారు. కోటపై జరిగే స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను వీక్షించేందుకు



సమాచార శాఖ ప్రత్యేక స్క్రీన్‌లను ఏర్పాటు చేయనుంది. వర్షం వచ్చినా ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు వాటర్ ప్రూఫ్ టెంట్‌లను వేస్తున్నారు. మంత్రులు, వీఐపిలు, విద్యార్థులు, సాధారణ ప్రజలు, అవార్డులు తీసుకునే వారందరికి ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం సీఏస్ సోమేష్ కుమార్ వెంట పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ రాజమౌళి, సాంస్కృతికశాఖ డైరెక్టర్ హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## తెలుగు రాష్ట్రాల రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వ సామర్థ్యం (టీఎంసి) | ప్రస్తుత నిల్వ (టీఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| కృష్ణా పరివాహకం | | | | |
| ఆలమట్టి | 129.72 | 108.54 | 1,76,000 | 2,25,000 |
| నారాయణపూర్ | 37.64 | 31.31 | 2,40,000 | 2,32,342 |
| ఉజ్జయిని | 117.24 | 117.23 | 54,075 | 23,554 |
| జూరాల | 9.66 | 7.78 | 2,60,000 | 2,73,403 |
| తుంగభద్ర | 105.86 | 103.22 | 1,25,576 | 1,06,685 |
| శ్రీశైలం | 215.81 | 212.44 | 4,31,890 | 4,53,094 |
| నాగార్జునసాగర్ | 312.05 | 302.39 | 4,09,928 | 4,09,928 |
| మూసి | 4.46 | 2.74 | 2,839 | 2,115 |
| పులిచింతల | 45.77 | 34.59 | 3,81,853 | 3,38,202 |
| గోదావరి పరివాహకం | | | | |
| జైక్వాడి | 102.73 | 99.23 | 15,340 | 30,731 |
| సింగూరు | 29.91 | 28.35 | 4,848 | 3,315 |
| నిజాంసాగర్ | 17.80 | 16.36 | 1,600 | 1,600 |
| శ్రీరామసాగర్ | 90.31 | 80.14 | 20,112 | 13,500 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 6,297 | 6,297 |
| దిగువ మానేరు | 24.07 | 20.35 | 8,099 | 6,293 |
| కడెం | 7.60 | 5.02 | 5,303 | 4,125 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 14.52 | 77,246 | 58,663 |



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ కేశవరావు, మంత్రులు, సిఎస్

# 22న ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు

### ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, సిఎస్ సోమేష్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** ఈనెల 22వ తేదీన భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు ఉత్సవాలు నిర్వహించే ఎల్ బి స్టేడియంలో ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, వజ్రోత్సవ కమిటీ చైర్మన్ కె.కేశవరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌లు పరిశీలించారు. ఎల్.బి స్టేడియంలో ఈనెల 22న జరిగే ముగింపు వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ హాజరవుతారు. మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరు జరిగే ఈముగింపు వేడుకలకు అన్ని జిల్లాల నుంచి కనీసం రెండువేల మంది చొప్పున పాల్గొంటారు. ఈకార్యక్రమానికి స్టేజి ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు, హాజరయ్యే వారికి కనీస మౌళిక సదుపాయాలు, సిట్టింగ్, పిఏ సిస్టం, తదితర ఏర్పాట్లు పరిశీలించారు. స్టేడియం మొత్తం కెపాసిటీ 30వేలుకాగా ఈరికి కావాల్సిన సదుపాయాల కల్పనపై సమీక్షించారు. ఈఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, సాహిత్య అకాడీమ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, అడిషనల్ డిజి జితేందర్, జిఏడీ కార్యదర్శి శేషాద్రి, నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, సమాచారశాఖ ఇంచార్జి కమిషనర్ జయేష్‌రంజన్, ఉన్నత విద్యశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్,హైదరాబాద్ కలెక్టర్ అమయ్‌కుమార్ ఇతర అధికారులు హాజరయ్యారు.

# 80వేల జాతీయ పతాకాల పంపిణీ

### ఉత్సాహంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్ సంబరాలు : రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**హైదరాబాద్ ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాది కా అమృత్ మహోత్సవ్ సంబరాలలో దమ రైల్వే ముందంజ వేస్తోంది. హార్‌ఘర్ తిరంగా కార్యక్రమంలోభాగంగా రైల్వే సిబ్బందికి ఇప్పటికే 80వేల జాతీయ పతాకాల పంపిణి చేశారు. దాదాపు గత నెల రోజుల నుండి కూడా జాతీయ పతాకం కార్యక్రమంలో జిఎం నిమగ్నమయ్యారు. ఇందుకోసం సిబ్బందిని సమాయత్తం చేస్తూ ఆరు జోన్లలోని సిబ్బందికి తమ ఇళ్లలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నారు. దక్షిణ మధ్య రైల్వే లో ఆజాది కా అమృత్ మహోత్సవ్ సంబరాలలో భాగంగా హార్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ సప్తాహం సందర్భంగా 2022 ఆగస్టు 13 నుంచి 15 వరకు రైల్వే సిబ్బంది అందరూ తమ ఇళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఇప్పటికే దక్షిణ మధ్య రైల్వేలోని దాదాపు 80 వేల మంది ఉద్యోగులు తమ ఇళ్లలో జాతీయ పతాకాలను ఎగురువేశారు. జోన్ ప్రధాన కార్యాలయంతో పాటు సికింద్రాబాద్ , హైదరాబాద్, విజ యవాడ, గుంటూరు గుంతకల్లు మరియు నాందేడ్ డివిజన్లలో పని చేసే ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ భక్తిని పెంపొందించడానికి జాతీయ జెండా గురించి జాగృతం కలుగుజేయడానికి తోడ్పడగలదని రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జ్ అరుణ్ కుమార్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో ఘనంగా చేపట్టిన జోన్‌లోని అధికారులను 6 డివిజినల్ రైల్వే మేనేజర్లను ఆయన మెచ్చుకున్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వీలయినంత ఎక్కువ మంది తమ తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా వారికి పతాకాలను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే హార్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే తీసుకున్న చర్యలను రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జ్ అరుణ్ కుమార్ జైన్ గుర్తు చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ గుర్తింపు చిహ్నం ఉన్న స్టిక్కర్లను 772 రైలు ఇంజన్లపైన హార్ ఘర్ తిరంగా స్టిక్కర్లను 1439 రైళ్లపై వేయించామన్నారు. ఇంజన్లపైన, 16,657 గుర్తింపు చిహ్నం స్టిక్కర్లను 4319 రైలు బోగీల ప్రవేశ ద్వారాల పైన అతికించడం జరిగిందన్నారు. రైల్వే



స్టేషన్లలో ఆంగ్లం హిందీ భాషల్లో లౌడ్ స్పీకర్ల ద్వారా చిన్నచిన్న పాటల (జింగిల్స్ ) ప్రసారం చేయను న్నట్లు తెలిపారు. అన్ని ప్రధాన స్టేషన్లలో 174 డిజిటల్ తెరలు 151 పోస్టర్ల అతికించడం చేయించామన్నారు. మండలం అంతటా ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో వర్క్‌షాప్‌లలో హార్ ఘర్ తిరంగా వెబ్ సైట్ క్యూ ఆర్ కోడ్ ఉన్న పోస్టర్లతో 32 సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జి అరుణ్ కుమార్ జైన్ వెల్లడించారు. హార్ ఘర్ తిరంగా కార్యక్రమం జరుగుతున్న రోజుల్లో రైల్వేస్టేషన్లలోని స్టాల్స్ చిన్న చిన్న దుకాణాలలో త్రివర్ణ పతాకాలను , పోస్టర్లను ప్రదర్శించడం జరిగిందన్నారు. దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని ఆఫీసుల్లో వాటిలో పని చేసే సిబ్బందికి వారు తమ ఇళ్లలో నియమావళి ప్రకారం ప్రముఖంగా ప్రదర్శించడం కోసం దాదాపు 80వేల జాతీయ పతాకాలను పంపిణి చేయడంజరిగిందని రైల్వే జనరల్ మేనేజర్ ఇంఛార్జ్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. అన్ని డివిజన్లలోని ఆఫీసులు, రైల్వే కాలనీలలో నిర్వహించిన ర్యాలీలలో అధికారులు సిబ్బంది కాలేజీ, స్కూలు విద్యార్థులను భాగస్వాములను చేసినట్లు వెల్లడించారు. ఎన్‌సిసి,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ వాలంటీర్లు చేతబూనిఈకార్యక్రమాలలో పాల్గొన్నట్లు అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు.

# చెన్నై విమానాశ్రయంలో రూ.100 కోట్ల కొకైన్, హెరాయిన్ పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** విదేశాల నుంచి వస్తున్న మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు కస్టమ్స్, నార్కోటిక్ విభాగం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా స్మగ్లర్ల ఆగడాలు ఆగడం లేదు. తాజాగా శుక్రవారం రాత్రి చెన్నై అంతర్జాతీయ విమానా:యంలో అడ్డిస్ అబాబా దేశం నుంచి ఇథియోపియా ఎయిర్ లైన్స్ విమానంలో చెన్నైకి వచ్చిన భారతీయుడు ఇక్బాల్ భాషా (38) అనే వ్యక్తి నుంచి 9.590 కిలోల కొకైన్, హెరాయిన్‌ను కస్టమ్స్ అధికారులు జప్తు చేశారు. పట్టుబడ్డ మాదకద్రవ్యాల విలువ వంద కోట్ల రూపాయల వరకు వుంటుందని కస్టమ్స్ అధికారులు తెలిపారు. చెన్నై అంతర్జాతీయ విమానా శ్రయంలో ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి. కాగా డ్రగ్స్‌ను బాసా బూట్లలో ప్రత్యేకంగా తయారు చేసిన చిన్నపాటి ఖాళీలలో దాచివుంచాడని తేలింది. నిందితుడిపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి స్థానిక కోర్టులో శనివారం నాడు హాజరు పరిచి రిమాండుకు తరలించారు. ఈ కేసులో బాషా వెనుక వున్న సూత్రధారులెవరన్నదీ తెలియరాలేదు. వీరు ఆఫ్రికా దేశాలకు చెందిన వారుగా అనుమానిస్తున్నారు. గత జూలై నెలలో టాంజానియా దేశానికి చెందిన ఓ వ్యక్తి చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో 1.26 కిలోల మాదకద్రవ్యాలతో పట్టుబడడం తెలిసిందే. దీని విలువ 8.86 కోట్లుగా తేలింది.



బాధ్యతలు స్వీకరిస్తున్న రామ్‌చందర్ నాయక్,చిత్రంలో మంత్రి సత్యవతిరాథోడ్ తదితరులు

# ట్రైకార్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ రామ్‌చందర్ నాయక్

**హైదరాబాద్, ఆగస్టు 13,ప్రభాతవార్త:** రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ ( ట్రైకార్ )చైర్మన్‌గా ఇస్లావత్ రామ్‌చందర్ నాయక్ బాధ్యతలు స్వీరించారు. ఈమేరకు శనివారం మాసబ్ ట్యాంక్‌లోని దామోదర సంజీవయ్య భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రులు సత్యవతి రాథోడ్, జగదీశ్వర్‌రెడ్డి, మహమ్మూద్‌అలీ, ఎమ్మెల్సీ పల్లారాజేశ్వర్‌రెడ్డి తదితరులు సమక్షంలో బాధ్యతలు స్వీరించారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రజా సేవ చేస్తూ ప్రజల సమస్యలు తెలిసిన సీనియర్ నాయకుడిని ఈసంస్థకు చైర్మన్‌గా నియమించినందుకు సిఎంకెసిఆర్‌కు కృజ్ఞతలు తెలిపారు. చైర్మన్ రామ్‌చందర్ నాయక్ మాట్లాడుతూ ట్రైకార్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంతోపాటు, వ్యవసాయ అనుబంధ రంగాలను అనుసంధానం చేస్తూ ఉపాధి కల్పనకు కృషి చేస్తానన్నారు. తనకు ఈబాధ్యతలు అప్పగించినందుకు సహాకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సిలు తక్కలపల్లి రవీందర్‌రావు, ఎంసి కోటిరెడ్డి, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, నోముల భగత్, చిరుమర్తి లింగయ్య, భాస్కర్‌రావు, సైదిరెడ్డి, మల్లయ్యయాదవ్, గాదరి కిశోర్, గిరిజన కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ రమావత్ వాల్య నాయక్, గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, అదనపు సంచాలకులు సర్వేశ్వర్‌రెడ్డి, ట్రైకార్ జిఎం శంకర్‌రావు పాల్గొన్నారు.

# అప్పర్ ట్యాంక్‌బండ్‌పై మరోసారి ఫన్ డే కార్యక్రమాలు

### సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** గత ఏడాది ఆగస్టు నెలలో ట్యాంక్ బండ్‌పై సిటీ పోలీసు విభాగం వినూత్నంగా చేబట్టిన సన్ డే ఫన్ డే ఈ నెల 14వ తేదీ ఆ దివారం నాడు మళ్లీ మొదలు కానుంది. అప్పట్లో దాదాపు నాలుగు నెలల పాటు సందర్శకులను అలరించిన ఈ కార్యక్రమం కరోనా కారణంగా వాయిదా పడడం తెలిసి ందే. ప్రస్తుతం కరోనా తగ్గుముఖం పట్టడంతో సన్ డే ఫన్ డే కార్యక్రమాన్ని మళ్లీ మొదలు పెట్టాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇప్పటి వరకు 14వ తేదీ ఆదివారం మాత్రమే ఈ కార్యక్రమం జరగనున్నట్లు అధికారులు చెబుతున్నా ప్రతీ ఆదివారం ఈ కార్యక్రమం జరిగే అవకాశాలు వున్నాయి. కాగా సన్ డే ఫన్ డే సందర్భంగా ఆది వారం నాడు అప్పర్ ట్యాంక్‌బండ్‌పై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో వుంటా యని సి టీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ వెల్లడించారు. ఈ ఆంక్షలను పురస్కరిం చుకుని సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు అప్పర్ ట్యాంక్‌బండ్‌పై ఎలాం టి వాహనాలను అనుమతించరు. లిబర్టి నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను అంబేద్కర్ విగ్రహం మీదుగా తెలుగుతల్లి, ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తా రు. తెలుగు తల్లి విగ్రహం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను అంబేద్కర్ విగ్రహం మీదుగా లిబర్టి, హిమాయత్ నగర్ వైపు మళ్లిస్తారు. కర్బలా మై దాన్ నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను కవాడిగూడ, డిబిఆర్‌మిల్స్ కట్ట మైసమ్మ, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వైపు మళ్లిస్తారు. అశోక్‌నగర్ నుంచి ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను, ఇందిరా పార్క్ వైపు మళ్లిస్తారు. డిబిఆర్ మిల్స్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను గోశాల, కవాడిగూడ. బైబుల్ హౌస్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్‌వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు.

**పార్కింగ్ కేంద్రాల వివరాలు:** ఇదిలావుండగా ఈ వేడుకలకు వచ్చే సందర్శకులు తెలుగుతల్లి వైపు నుంచి వస్తే వారి వాహనాలు ఎన్టీఆర్ ఘాట్ వద్ద, లిబర్టి నుంచి వైపు వచ్చే వారు తమ వాహనా లను లోయర్ ట్యాంక్‌బండ్ మార్గంలో, ఆర్టీసీ చౌరస్తా నుంచి వచ్చే వారు తమ వాహనాలను ఎన్టీఆర్ స్టేడియంలో, సికింద్రాబాద్ వైపు నుంచి వచ్చే వారు తమ వాహ నాలను బుద్ధ భవన్ వద్ద నిలపాల్సి వుంటుంది. ట్రాఫిక్‌ఆంక్షల సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించి, వారి సూచనలను పాటించాలని ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ కోరారు.

# విద్యుత్ సవరణ బిల్లుతో విద్యుత్ సంస్థలకు నష్టాలు: సిఎండి ప్రభాకర్‌రావు

### విద్యుత్ సంస్థల్లో ఘనంగా డైమండ్ జూబ్లీ వేడుకలు, భారీగా ర్యాలీలు



**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లుతో విద్యుత్ సంస్థలకు,ఉద్యోగులకు తీవ్ర నష్టాలు వస్తాయని,దీనిని రాష్ట్ర ప్రభుత్వం,సిఎం కెసిఆర్ గతంలో వ్యతిరేకించడంతో పాటు అసెంబ్లీలో తీర్మానం చేశారని విద్యుత్ పంపిణీ సంస్థ (ట్రాన్స్‌కో), విద్యుత్ ఉత్పత్తి సంస్థ (జెన్‌కో) సిఎండి డి ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ సంస్థలు 74వ భారత స్వాతంత్ర్య దినోత్సవ డైమండ్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించాయి. దీన్ని పురస్కరించుకుని విద్యుత్ ఉద్యోగులు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధలో శనివారం డైమండ్ జూబ్లీ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. త్రివర్ణపతాన్ని పట్టుకుని విద్యుత్ ఉద్యోగులు భారీగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన చట్ట సవరణ బిల్లును ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని, తెలంగాణ రాక ముందు విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 13,168 మెగావాట్లుగా ఉందని ప్రస్తుతం తెలంగాణ వచ్చిన తర్వాత 14 పైచిలుకు దాటిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాల్లో తగిన రీతిలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా జరపాలన్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు వజ్రోత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. ఉద్యోగులందరూ 15 రోజుల డైమండ్ జూబ్లీ వేడుకల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, వాటిపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధులు వారి చేసిన త్యాగాలు, వాటి ఫలాలను గురించి కొత్త తరాలకు తెలియ చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. కాగా విద్యుత్ వినియోగం దృష్ట్యా వారంలో 24 గంటలూ నిరంతరాయంగాను, నమ్మదగిన శక్తిని అందిస్తున్నట్లు చెప్పారు. గత ఎనిమిదేళ్ల నుండి అన్ని వర్గాల వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నట్లు వెల్లడించారు.

**విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరుపై సమీక్ష:** తదుపరి విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరును ప్రభాకర్‌రావు సమీక్షించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలను మరింత బలోపేతం చేసినట్లు చెప్పారు. ఈ రెండు సంస్థలు పనితీరు మెరుగుదలకు చర్యలు తీసుకోవడంతోపాటు, అంతర్గత సామర్థ్యం తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో మెరుగుపరచడం ముఖ్యమన్నారు. వాణిజ్య నష్టాలు తగ్గించడం, ఎనర్జీ ఆడిటింగ్, అకౌంటింగ్ తదితర వాటిపై క్షేత్ర స్థాయి అధికార్ల ప్రయత్నాలను అభినందించారు. అంతేకాకుండా ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల సమయంలో అకస్మిక వరద ప్రవాహం విద్యుత్ పంపిణీ వ్యవస్థల్లో విధ్వంసం కలిగించిందని వివరించారు. ఫలితంగా రెండు విద్యుత్ పంపిణీ సంస్థలకు ఎక్కువగా ఎస్పీడీసీఎల్‌కు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. నీరు నిలిచిన కారణంగా విద్యుత్ సబ్ స్టేషన్లు పాడై 70 కోట్ల రూపాయల మేర నష్టాలు సంభవించాయన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు పాడవడం వంటివాటితో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు 10 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు అంచనావేశామని వెల్లడించారు.అటువంటి సమయంలో యుద్ధప్రాతిపదికను మరమ్మతు పనులుచేసి సాధారణ పరిస్థితులు నెలకొల్పే విషయంలో సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్పీడీసీఎల్ సిఎండి జి రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి ఎ గోపాలరావు, జెఎండి సి శ్రీనివాసరావు, జెన్‌కో, ట్రాన్స్‌కో డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమికి ఆర్‌టిసికి రూ. 20 కోట్ల ఆదాయం

### 15న పుట్టబోయే బిడ్డకు 12 యేళ్లూ ఆర్‌టిసిలో ఉచిత ప్రయాణం

### ఆర్‌టిసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ వెల్లడి



**హైదరాబాద్ ఆగస్టు 13 ప్రభాతవార్త :**రాఖీపౌర్ణమి సందర్భంగా ప్రజలు వివిధ జిల్లాలకు రాక పోకలు సాగించగా ఆర్‌టిసికి రూ. 20 కోట్ల ఆదాయం వచ్చిందని తెలంగాణ రాష్ట్ర ఆర్‌టిసి చైర్మన్, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ శాసన సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం నాడొక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంత ఆదాయం రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ఆర్‌టిసి సంస్థను ప్రజలు మరింతగా ఆదరించి ఆదరించాలని ఆయన కోరారు. ప్రయాణికులకు అనుగుణంగా మరిన్ని రాయితీలతో కూడిన పథకాలు ప్రవేశ పెడతామని చెప్పారు. అలాగే ఆగస్టు 15న పుట్టబోయే బిడ్డకు 12 సంవత్సరాలు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంకా కార్గో మరియు బస్సు సర్వీసులలో అనేక రాయితీలతో ప్రజలు అభిమానాన్ని పొందుతున్నామన్నారు. సంస్థలో పని చేస్తున్న సిబ్బందికి అన్నివిధాలా అండగా ఉంటామని ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. సిఎం కెసిఆర్ ఆశీస్సులతో, ప్రజల సహకారంతో ఆర్‌టిసి సంస్థను పూర్వ వైభవాన్ని తీసుకొస్తామనని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరూ ఆర్‌టిసిని ఆదరించాలని మరో సారి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 20 కోట్ల ఆదాయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, డిప్యూటీ ఆర్‌ఎంలు, డిపోమేనేజర్లు, డ్రైవర్లు కండక్టర్లు మెకానిక్‌లు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు ఛైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నియామకాల్లో మోసగాళ్లను నమ్మొద్దు సింగరేణి డైరక్టర్ బలరామ్

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** సింగరేణిలో ఉద్యోగ నియామకాల విషయంలో మోసగాళ్లను నమ్మవద్దని డైరక్టర్ బలరామ్ సూచించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో సింగరేణిలో ఉద్యోగ నియామకాలను పూర్తి పారదర్శకం, పగడ్బందీగా జరుపుతునట్లు చెప్పారు. కేవలం ప్రతిభ ఆధారంగా నియామకాలను చేస్తున్న తరుణంలో కొందరు మోసగాళ్లు సింగరేణిలో ఉద్యో గాలు ఇప్పి స్తామంటూ అమాయకుల వద్ద డబ్బు దండుకుంటున్నారని, ఇటు వంటి సమాచారం అందితే తమ విజిలెన్స్ విభాగం 9491145075 నెంబర్‌కు తెలియచేయాలని, వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తమ సంస్థలో 177 జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కోసం నోటిఫికేషన్ ఇవ్వగా, దాదాపు లక్ష మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీటి రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, రాత పరీక్ష మూల్యాంకనం కంప్యూటర్ ఆధారంగా ఉంటుందని, అంతేకాకుండా అభ్యర్థుల ఎంపికలో మానవ ప్రమేయం, రికమెండేషన్‌కు ఏ మాత్రం అవకాశం ఉందని తేల్చి చెప్పారు. కానీ కొందరు మోసగాళ్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని తప్పుడు మాటలు చెబుతూ నిరుద్యోగుల నుండి డబ్బు వసూలు చేస్తున్నారని, ఇప్పటికే వీటిపై నిఘా ఉందని తెలిపారు.

# విదేశీ బొగ్గు 10 శాతం తీసుకోవాలనే నిర్ణయం వెనక్కి

**హైదరాబాద్,ఆగస్టు 13, ప్రభాతవార్త:** విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం థర్మల్ కేంద్రాలు దేశీయ బొగ్గుతో పాటు, విధిగా 10 శాతం మేర విదేశీ బొగ్గును కూడా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను తిరిగి వెనుక్కి తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఆ ఉత్తర్వులను ఉపసహరించుకున్నట్లు స్పష్టం చేసింది. దీంతో విదేశీ బొగ్గు దిగుమతి చేసుకోవాలనే నిబంధన గండం నుండి తెలంగాణతోపాటు, వివిధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు (జెన్‌కో), ప్రవేట్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ)కి చెందిన థర్మల్ కేంద్రాలు బయటపడినట్లయింది. కాగా దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు కొరత తీవ్రతరం అయిన నేపథ్యంతోపాటు, అదే సమయంలో విద్యుత్‌కు భారీగా డిమాండ్ పెరగడంతో విధిగా 10 శాతం విదేశీ బొగ్గును తీసుకోవాల్సిందేనని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఇటీవల అన్ని రాష్ట్రాలకు సమాచారం ఇచ్చింది. అంతేకాకుండా విదేశీ బొగ్గును తగినంత దిగుమతి చేసుకోకపోయినట్లయితే జరిమానాలు తప్పవంటూ హెచ్చరించింది. అయితే ఈ నిర్ణయాన్ని తెలంగాణతోపాటు, వివిధ రాష్ట్రాలు వ్యతిరేకించాయి. విదేశీ బొగ్గు కొనుగోలు చేయాలంటూ వచ్చిన వత్తిడి వెనుక ఆస్ట్రేలియా, ఇండోనేషియా తదితర దేశాల్లో భారీ ఎత్తున ఆదానీ బొగ్గు బ్లాక్‌లు ఉండడమే కారణమి ఆరోపణలు చేశాయి. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం విదేశీ బొగ్గు నిబంధనపై అభ్యంతరాలు లేకుండానే దిగుమతి చేసుకుంది.

# స్వాతంత్ర్య ఉద్యమంలో తెలుగువారిది కీలక పాత్ర

### ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు13:** స్వాతంత్ర్య ఉద్యమంలో తెలుగువారు కీలక పాత్ర పోషించారని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. దేశం నాకేమిచ్చింది అని కాదని, దేశానికి నేనేమిచ్చాను అనే విధంగా ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు తెలుగుబిడ్డ కావటం గర్వకారణమని అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను యువత గుర్తుచేసుకోవాలని చంద్రబాబుతెలిపారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన పాలసీలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. హైవేలు, ఐటీ, ఇరిగేషన్, తాగునీరు సహా పెను విప్లవాలకు తెలుగుదేశం నాంది పలికిందన్నారు.నదుల అనుసంధానం జరిగితే దేశానికి నీటిఎద్దడి ఉండదని తెలిపారు.నిరుద్యోగం,పేదరిక నిర్మూలనకోసం భారతదేశం సాధించాల్సింది చాలా ఉందనిచెప్పారు. నిజాయితీగా కష్టపడటం కూడా దేశభక్తే అని చెప్పుకొచ్చారు.

### చంద్రబాబుకు రాఖీలు కట్టిన తెలుగు మహిళలు

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు శనివారం హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చారు. రాఖీ పర్వదినం తర్వాత ఆయన పార్టీ కార్యాలయానికి రాగా, తెలంగాణ పార్టీ శాఖకు చెందిన మహిళా నేతలు ఆయనకు రాఖీలు కట్టారు. ఇటీవలి కాలంలో అధిక భాగం ఏపీలోనే ఉంటున్న చంద్రబాబు వారాంతాల్లో మాత్రమే హైదరాబాద్ వస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం హైదరాబాద్ వచ్చిన ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చారు. చంద్రబాబు రాక సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు పెద్ద ఎత్తున తెలంగాణ పార్టీ శాఖ శ్రేణులు వచ్చాయి.

# ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన సినీనటుడు సంజయ్ రాయిచుర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు13:** సినీనటుడు సంజయ్ రాయిచుర బిజెపిలో చేరారు. హుజురాబాద్ ఎమ్మెల్యే,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో ఆయన బిజెపి కండువా కప్పుకున్నారు. నరేంద్రమోడీ విజన్,సమర్థవంతమైన నాయకత్వ లక్షణాల పట్ల ఆకర్షితమై బిజెపి తీర్థం పుచ్చుకున్నట్లు సంజయ్ తెలిపారు. రాయిచుర చేరిక పార్టీని మరింత బలోపేతం చేసిందని ఈటల రాజేందర్ అన్నారు. ఆచార్య,మహర్షి సినిమాలతో పాటు పలు దక్షినాది చిత్రాలు,సీరియళ్లలో సంజయ్ నటించారు.

# విలన్‌గా సంగీత దర్శకుడు కోటి



సుంకర బ్రదర్స్ సమర్పణలో అభిలాష సుంకర, దీపిక ఆరాధ్య హీరోహీరో యిన్లుగా రాబోతున్న చిత్రం 'పగ పగ పగ'.. వినోదా త్మకంగా సాగే క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. డైరెక్టర్ రవి శ్రీ దుర్గా ప్రసాద్ ఈచిత్రాన్ని వినూత్నంగా రూపొందించారు.. నిర్మాతగా సత్యనారాయణ సుంకర, సహనిర్మాతగా సత్యవతి ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మించారు. తాజాగా విడుదల చేసిన సినిమా పోస్టర్‌కు విపరీతమైన స్పంద న వచ్చింది. తాజాగా ఫైట్‌మాస్టర్ రామ్ లక్ష్మణ్ చేతులమీదుగా ఈమూవీ మోషన్ పోస్టర్ ను విడుదల చేయించారు.. మోషన్ పోస్టర్ చూపించిన తీరు, అందులోని డైలాగులు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఇక ఈ చిత్రంతో ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ప్రతినాయకుడిగా కన్పించబోతున్నారు.. కోటి నటించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ గ్లింప్స్‌లో కోటి తన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్, లుక్‌తో అందరినీ మెప్పించారు. ఈచిత్రంలో బెనర్జీ, జీవికె నాయుడు, కరాటే కళ్యాణి , భరణి శంకర్, రాయల్ హరిశ్చంద్ర, సంతప్, జబర్దస్త్ వాసు, ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం కోటి అందించారు.. త్వలరో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విడుదల తేదీని మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

# ఓటిటిలో 'తమిళ్ రాకర్స్'

సినిమా విడుదలైన గంటల్లోనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ దక్షిణాది చిత్రాలకు కీడు చేస్తున్న 'తమిళ్ రాకర్స్' గురించి ప్రేక్షకులకు పరిచయం ఉంది.. వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తుంది అనే నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ రూపొందిన వెబ్‌సిరీస్ తమిళ రాకర్స్..ఈసినిమాలో అరుణ్ విజయ్, వాణి బోజన్ రపధాన పాత్రల్లో నటించారు.. అరుణ నిర్మాణ సారధ్యంలో దర్శకుడు అరివఝగన్ రూపొందించారు.. సోని లివ్ ఓటిటిలో ఈనెల 19న ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా చిత్ర బృందం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు



మాట్లాడుతూ, తమిళ రాకర్స్ దక్షిణాది చిత్రాలతోపాటు బాలీవుడ్‌కు కూడ ప్రమాదకరంగా తయారయ్యారన్నారు. వీళ్లు ఎలా పనిచేస్తున్నారు.. అనే అంశాన్ని కథగా చేసుకుని ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందించినట్టు తెలిపారు వాళ్లు సినిమాలను ఎలా ఫిల్మింగ్ చేస్తున్నారు. ఎలా అప్‌లోడ్ చేస్తున్నారు. వీళ్లు ఇలా కొత్త సినిమాలను వెబ్‌సైట్‌లో పెట్టటం వల్ల ఏ ప్రయోజనం ఆశిస్తున్నారు వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తోంది.. అనే ప్రశ్నలకు మాచిత్రంలో సమాధానం చెప్పబోతున్నామని అన్నారు.. కార్యక్రమంలో హీరో అరుణ్ విజయ్, నిర్మాత అరుణ గుహ, హీరోయిన్ వాణీ భోజన్ తదితరులు మాట్లాడారు.

# నాగ్ అశ్విన్‌చే 'లవ్' టైటిల్ లోగో

ఓ విభిన్నమన కథ,కథనాలతో సహజత్వానికి దగ్గరగా రాబోతున్న సరికొత్త చిత్రం 'లవ్'.. రామరాజు, సోనాక్షి వర్మ, అభి, ప్రీతిసింగ్, శ్రీ. కృష్ణ , డాక్టర్ మారుతి సకారం తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమా టైటిల్ లోగోను ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ విడుదల




చేశారు.. గిరిజన నేపథ్యంలో స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈసినిమా ప్రతి ఒక్కరికీ రీచ్ అవ్వాలని, అందులో భాగంగానే నేడు తాను ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నానని అన్నారు.. వాస్తవానికి చాలా దగ్గరగా ఈ కథ, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర దర్శక, నిర్మాతలు చెబుతున్నారు.. టిఎంఎస్ బ్యానర్‌లో ప్రీతమ్ ఆర్ట్స్ , ఎస్ఎన్ క్రియేషన్స కలయికతో మహేందర్‌సింగ్, శైలజ తాటిచెర్ల, శ్రీనారాయణ నిర్మాతలుగా రూపొందించిన ఈచిత్రంలో అందరూ నూతన నటీనటులు నటించారు. శ్రీనారాయణ దర్శకత్వంలో మనస్సుకు హత్తుకునే ఎమోషన్స్‌తోపాటు ఆడజాతికి సంబంధించిన ఓ గొప్ప సందేశం కూడ అంతర్లీనంగా ఉంటుందని తెలిపారు.. ఈసినిమా మొత్తం ఆటవిక నేపథ్యంలో సాగుతుండటం విశేషం..

# మణిసాయితేజ 'మెకానిక్' ప్రారంభం



టీనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా , కొండ్రాసి ఉపేందర్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మెకానిక్'.. ఈ చిత్రం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ నేపథ్యంలో ఒక బర్నింగ్ ప్రాబ్లమ్ నేపథ్యంలో వినోదానికి పెద్ద పీట వేస్తూ సందేశాత్మకంగా రూపొందనుంది.. మణిసాయితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈచిత్రంలో రేఖ నిరోషా హీరోయిన్‌గా నటిస్తోంది.. తనికెళ్ళ భరణి, నాగ మహేష్, సూర్య, ఛత్రపతి శేఖర్, సంధ్యాజనక్, సునీత మనోహర్,దొరబాబు, కిరీటి దామరాజు, బిందాస్ భాస్కర్, ఘర్షణ శ్రీనివాస్, తదితరులు నటిస్తున్నారు.

# పవర్‌స్టార్‌చే 'కళాపురం' ట్రైలర్

'పలాస 1978', శ్రీదేవి సోడా సెంటర్ వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన కరుణకుమార్ ఈసారి అందుకు భిన్నంగా కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రం కళాపురం.. ఈ ఊరిలో అందరూ కళాకారులే సినిమా క్యాప్షన్... ఆగస్టు 26న ఈచిత్రం విడుదల



కానుంది.. సాధారణ సినీ ప్రేక్షకులే కాదు.. సినీ విమర్శకులు సైతం కరుణకుమార్ డిఫరెంట్ సినిమాను ఎంపిక చేసుకుని వాటిని తెరపైకి తెస్తున్న తీరుని ఆసక్తిగా గమనిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, ఆర్ 4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీ తాళ్లూరి, కళాపురం సినిమాను నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శ్రీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు.. ఇప్పటికే విడుదలైన కళాపురం సినిమా ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్లు, సాంగ్స్ అన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి.. ఇపుడీ అంచనాలను మరింతగా పెంచేలా మేకర్స్ సినిమా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని యూనిట్‌ను అభినందించారు. ఓ దర్శకుడు, ఓ నిర్మాత కలిసి సినిమా చేయాలను కుంటారు.. అయితే తాను ఉంటున్న కళాపురం గ్రామంలో కొంత సినిమా షూటింగ్ చేయాలనే కండీషన్ మీద నిర్మాత సినిమాను స్టార్ట్‌చేస్తాడు. అయితే డబ్బు కోసం మధ్యలో పోలీసులు, విలన్ ఎంట్రీ ఇస్తారు. అలాంటి పరిస్థితుల్లో దర్శకుడు, నిర్మాత కలిసి సినిమాను ఎలా పూర్తి చేశారనేదే సినిమా. సత్యం రాజేష్ ఇందులో డైరెక్టర్ పాత్రలో నటించారు.

# 'ఖుదీరామ్ బోస్' బయోపిక్

జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఒబెరాయ్, అతుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీవిశ్వనాద్ నటీనటులుగా ప్రతిభావంతుడైన విద్యాసాగర్ రాజు దర్శకత్వంలో నూతన నిర్మాత విజయ్ జాగర్లమూడి నిర్మిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు బయోపిక్ చిత్రం 'ఖుదీరామ్ బోస్'.. తెలుగు,తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతున్న ఈచిత్రం శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది... అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్



సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా ఈసినిమా టైటిల్ ఫస్ట్‌లుక్‌న భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు..ఈసందర్భంగా ఆయన యూనిట్‌ను అభినందించారు.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదీరామ్ బోస్. ఆయన 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్ర కేసులో బ్రిటీష్‌రాజు చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణశిక్ష విధంబడ్డాడు. ఈకేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించే విద్యార్థులు బాగా తెలుసు.. ఇందులో రాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో అత్యుత్తమ నటన కనబరిచారు.. సంగీత దర్శకుడు మణిశర్మ చక్కటి సంగీతం అందించారు.. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలుచేస్తున్నామని మేకర్స్ తెలిపారు.






ఈవెంట్ పిక్: నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం బింబిసార చిత్రాన్ని వీక్షించి వస్తున్న నటసింహ నందమూరి బాలకృష్ణ. చిత్రంలో హీరో కళ్యాణ్‌రామ్

# మంచి సినిమాలు తీస్తే ఆడియెన్స్ థియేటర్స్‌కు వస్తారు: హీరో నిఖిల్

ఎనర్జిటిక్ యంగ్ హీరో నిఖిల్, చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయ మూవీకి సీక్వెల్‌గా వచ్చిన సినిమా కార్తికేయ2.. ఈచిత్రం శుక్రవారం విడుదలైన హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించారు.. చిత్రంలో ముగ్ధ పాత్రలో అనుపమ పరమేశ్వరన్ నటించింది.. నిఖిల్‌కు జోడీగా ఆమె నటన ఆకట్టుకుంది.. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ముఖ్యపాత్రలో కన్పించారు. ఈ



చిత్రం యూనిట్ నిర్వహించిన వేడుకలో తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ప్రముఖ సీనియర్ దర్శకుడు సింగీత శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్, యంగ్ హీరోస్ సిద్ధూ జొన్నలగడ్డ, అడవి శేష్ వేడుకలకు హాజరయ్యారు. సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్తికేయ మూవీ నిర్మాత వివేక్‌గారు వేడుకకు రావాలని పిలిచినపుడు నాకెవరూ తెలియదు.. ఎలా రావాలి అనుకున్నానని అన్నారు. కానీసినిమా తీసిన స్పిరిట్ నన్ను ఇక్కడకు నడిపించిందన్నారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమా ఇండ్రస్ట్రీకి క్లిష్ట పరిస్థితి వచ్చినపుడు సినిమానే దాన్ని ఓవర్ కేం చేస్తుందన్నారు.. ఎటువంటి పరిస్థితులకు సినిమా ఇండస్ట్రీలొంగలేదు అని అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు.. మూడు పువ్వులు ఆరుకాయలుగా సినీ పరిశ్రమ ముందుకు వెళ్లాలని కోరారు. ఈచిత్రం మంచి హిట్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ మంచి కంటెంట్‌తో సినిమాలు వస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు.. బింబిసార, సీతారామం చిత్రాలు నిరూపించాయని అన్నారు.. ఈసినిమాకు నిర్మాతలు చాలా సపోర్ట్‌చేశారని అన్నారు. అనుపమ తనకంటే అన్నింటిలో ముందు ఉందన్నారు.. మైనస్ డిగ్రీల చలిలో కూడ నటించిందన్నారు. ఇస్కాన్ ఆర్గనైజేషన్‌కు థాంక్స్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చందు మొండేటి, అనుపమ పరమేశ్వరన్ మాట్లాడారు.

# 'ఏయ్ బుజ్జి నీకు నేనే' ఆడియో

సంజన చరణ్ సమర్పణలో ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్‌పై సతీష్ మేరుగ, హృతికా సింగ్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం ఏయ్ బుజ్జి నీకు నేను... హీరోగానే కాకుండా ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను సతీష్ మేరుగ నిర్వహిస్తున్నారు. అన్ని కార్యక్రామలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది.. తాజాగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ఆడియో



సిడిని ఆవిష్కరించారు.. యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఎస్ఐ కృష్ణమూర్తి, సిఐ రామిరెడ్డి, తెలంగాణ స్టేట్ ఫీచర్స్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, మీలో ఒకడు దర్శకుడు కుప్పిలి శ్రీనివాస్, నటుడు దేవా తదితరులు హాజరయ్యారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకున్నారు.. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, చిన్న సినిమాలకు మద్దతు ఇస్తే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. మరిన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. మంచి కంటెంట్‌తో ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోందన్నారు. అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. సతీష్‌మేరుగ మాట్లాడుతూ ఒక సినిమాకు పనిచేయటం అంటే చాలా గొప్ప విషయం అన్నారు. సినిమా అవుట్‌పుట్ చూసిన తర్వాత ఈసినిమాకు తానుపడిన కష్టమంతా మర్చిపోయానన్నారు.. అంత బాగా అవుట్‌పుట్ వచ్చింద న్నారు.. నిర్మాణ సమయంలో చాలా ఇబ్బందులు తలెత్తాయని వాటిని అధిగమించి ఇవాళ విడుదలకు తీసుకొచ్చానని అన్నారు.. వేణుగోపాల్‌గారి సహకారం మరువలేనిదన్నారు.. త్వరలో విడుదల తేదీ సంబంధిత వివరాలను తెలియజేస్తానని తెలిపారు.

# 'పోయే పోయే ఏనుగు పోయే'

పికెఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కెఎస్ నాయక్ దర్శకత్వంలో మాస్టర్ శశాంత్, మరో ఇద్దరు చిన్నారులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'పోయే పోయే ఏనుగు పోయే'.. పవనమ్మాళ్ కేశవన్ నిర్మించిన ఈచిత్రంలో ఏనుగు కీలకపాత్ర పోషిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. కాగా ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుకను సెప్టెంబర్ 1న నిర్వహి స్తున్నట్టు నిర్మాత తెలిపారు. ఒక ఏనుగును చిన్న పిల్లలు ఎలా కాపాడారు? అనే కథాంశంతో ఈ చిత్రాన్ని దర్శకుడు రూపొం



దించారు.. విలన్‌కు ఒక నిధి మ్యాప్ దొరుకుతుంది.. ఆ నిధి దక్కాలంటే ఒక ఏనుగు పిల్లను బలివ్వాలని ఒక మంత్రగాడు చెబుతాడు.. ఒక ఏనుగుల వేటగాడిని కలిసి ఏనుగును సొంతం చేసుకున్న విలేన్ నుంచి ఆ ఏనుగుల వేటగాడి కుమారుడు ఏనుగును ఎలా తప్పించాడు? అనేదే చిత్రంలో ప్రధాన కథాం



శంగా ఉంటుందన్నారు. బాహుబలి ప్రభాకర్,రఘుబాబు, చిత్రం శీను, తమిళ ఫేమ్ మనోనబాల తదితరులు నటిస్తున్నా రు.. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సెప్టెంబర్ 1న ఈచిత్రం ఆడియోను విడుదల చేసి, వెనువెంటనే చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'అతి' మంచిది కాదు !

'కంగారు' మనలో చాలా మందికి మామూలే. చిన్న చిన్న విషయాలకీ నాలుగైదు సార్లు ఆలోచించి కానీ నిర్ణయం తీసుకోం. రేపు ఇంటర్వ్యూ ఉంది! ఏం ప్రశ్నలు అడుగుతారో అని కంగారు. దీంతో తెగ చదివేస్తున్నారనుకోండి ఫర్లేదు. అలాకాక 'కచ్చితంగా రాదు' అని ముందే ఒత్తిడి, ఆందోళనలకు గురవుతున్నానుకోండి. అది మాత్రం ఇబ్బందే! ఇదే కాదు ప్రతి దానిలోనూ ఆలోచన శ్రుతి మించుతోంటే ప్రమాదమంటున్నారు నిపుణులు.

- రేపు ఏమవుతుందోనన్న ఆలోచన సహజంగా ఎక్కువయ్యేది రాత్రుళ్లే. రాత్రి సమయంలో మెదడులో తార్కికంగా పనిచేసే భాగం విశ్రాంతిలోకి వెళుతుంది. దీంతో భావోద్వేగాలు మన ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. కాబట్టి, భవిష్యత్ గురించి ఆలోచించడానికి అది సరైన సమయం కాదు. రేపు ఏమవుతుందోనన్న ఆలోచనను ఆ సమయంలో దరి చేరనివ్వకండి. తొందరపడి నిర్ణయాలనూ తీసుకోకండి. ఉదయానికి వాటిని వాయిదా వేయడం మంచిది.



- మీకంటే చిన్నపిల్లలు రేపు పరీక్ష ఉందనో, పాఠం సరిగా చదవలేదనో కంగారు పడుతున్నారనుకోండి. ఏం చేస్తారు? ఫలానా విధంగా చదవమనో, మరోటో సలహానిచ్చి సర్ది చెబుతారు. అవునా! మీరేదైనా విషయంలో భయపడుతోంటే మీకు మీరూ అలాగే చెప్పుకోవాలి. ముందు ఎవరు ఏమనుకుంటారోనన్న భావనను పక్కన పెట్టండి, మీరెంత వరకూ కృషి చేశారన్న దానిపైనే దృష్టిపెట్టండి.

**గత వైఫల్యాలు..** ప్రతిదాన్నీ ప్రతికూల కోణంలో చూసేలా చేస్తాయి. నిజమే ఒకదాని తర్వాత ఒకటి వైఫల్యం ఎదురవుతోంటే మనసు గాయపడటం మామూలే కానీ ఎప్పుడైనా ఆలోచించారా? ఈ భయమే మిమ్మల్ని అటు వైపు నెడుతోందేమోనని! ఈసారి తప్పిదాలను తలచుకోక.. భవిష్యత్‌లో ఎలా చేస్తే విజయం సాధించవచ్చు అన్న దిశగా ఆలోచించండి. ఇవి మీలో సానుకూలతను నింపడంలో సాయం చేస్తాయి.

**కొంచెం తోడ్పాటు సానుభూతి..** ఇవి నిరాశ నిస్పృహాలు, ఒత్తిడి నుంచి బయటపడేసే మార్గాలు. అందుకే వాటిని అందించే వ్యక్తుల కోసం చూడండి. సమస్యను పూర్తిగా వినేవాళ్లు దొరికినా మనసులో భారం తగ్గుతుంది. వాళ్ల నుంచి సలహాలు అందడమే కాదు. మనసూ కొత్త దిశగా ఆలోచిస్తుంది. ❑

# స్వాతంత్ర్య సమరంలో తెలుగు మహిళలు

కష్టాలనీ, కన్నీళ్లని.. ఇష్టంగా స్వాగతించారు! కటకటాల జైలు జీవితాన్ని.. ప్రేమగా గుండెలకు హత్తుకున్నారు. స్వరాజ్య సాధనలో.. గెలుపు గీతికలై వికసించిన తెలుగింటి ఆడపడుచులు ఎందరో, ఈ అమృత మహోత్సవాల్లో మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం జీవితాలను ధారబోసిన కొందరి స్ఫూర్తిగాథల్ని స్మరించుకుందాం..

**ఆమెరాసిన 'సీతారామం'..** 'సీతారామం' అబ్బే సినిమా కాదు! 1016లో కోల్ కతాలో ఉంటున్న ఓ 16 ఏళ్ల



అమ్మాయి రాసిన పుస్తకం పేరది. సీతారాముల కథని అందమైన బొమ్మల సాయంతో పుస్తకంగా రాసి ప్రచురించింది. ఆ వచ్చిన డబ్బుతో చదువు కొంది. ఆమె భర్త కూడా అదే కోల్‌కతాలో నేతాజీతో కలిసి చదువుకున్నారు. అతను పై చదువు లకోసం అమెరికా వెళ్లాడు. తను కూడా పాస్‌పోర్ట్ సిద్ధం చేసుకుని, స్వెట్టర్లూ వగైరా కొనిపెట్టుకుని సిద్ధంగా ఉంది అమెరికా వెళ్లడానికి కట్‌చేస్తే.. 1921.. గాంధీజీ బెజవాడలో మహిళా సమావేశానికి హాజరయ్యారు. అప్రయత్నంగానే ఆయన చూపు రెండు లక్షలముందున్న ఆ సభని క్రమపద్ధతిగా నడిపిస్తున్న ఓ అమ్మాయిపై పడింది. తనే కాసేపటికి చేతికున్న రెండు గాజులు, మెడలో పుస్తెలూ తప్పించి తక్కిన నగలన్నీ కాంగ్రెస్ నిధికి ఇచ్చింది. అంత వరకూ స్త్రీలు ఇలా నగల్ని విరాళంగా ఇచ్చేయ సంప్రదాయం మొదలుకాలేదు. ఆమెతోనే ఆరంభమైంది. స్పష్టమైన ఇంగ్లీష్‌లో 'మా ఊరు ఏలూరు రావాల'ని గాంధీని కోరిన ఆ అమ్మాయి మరెవరో కాదు అమెరికా వెళ్లడానికి సిద్ధమైన ఆ కోల్‌కతా పిల్లే. పేరు మాగంటి అన్నపూర్ణాదేవి. తల్లిదండ్రులు.. కలగర రామస్వామి, పిచ్చమ్మలు బ్రహ్మ మతాన్ని అనుసరించడంతో ఆమెను కోల్‌కతా లోని బ్రహ్మబాలికా పాఠశాలకు పంపించారు. అది ఖర్చుతో కూడుకున్నది కావడంతో సొంతంగా పుస్తకాలు రాస్తూ, బెంగాలీ సాహిత్యాన్ని అనువాదం చేస్తూ చదువుకున్నారామె. అమెరికా బయలుదేరే సమయానికి గాంధీజీ పిలుపువిని ఏలూరు వచ్చేశారు. దాచుకొన్న డబ్బుతో రాట్నాలు కొని అందరికీ పంచారు. విదేశాల నుంచి తిరిగొచ్చిన భర్తను.. జాతీయోద్యమంలోకి వచ్చేలా ప్రోత్సహించారు. సమాజం వెలివేసిన అంటరాని పిల్లలని తెచ్చి ఇంట్లో పెంచారు. అందుకే గాంధీజీ ఆమెని ఉత్తరాల్లో 'కన్నకూతురు' అంటూ సంబోధించేవారు. 27 ఏళ్ల వయసులో ఝాన్సీ లక్ష్మీబాయి అనే పాపకి జన్మనిచ్చిన అనారోగ్యంతో వారం రోజులకే చనిపోయారు. అప్పుడు గాంధీ 'నా కూతులే మరణించినంత బాధకలుగుతోంది' అంటూ కుమిలిపోయారు.

**స్వయం ఉపాధికి శ్రీకారం చుట్టి....**

'తుపాకీలతో బెదిరిస్తారు.. లాఠీలతో కొడతారు.. జైల్లో వేస్తారు. ఏం జరిగినా బెదరకూడదు. ఈ కష్టాలకు నువ్వు సిద్ధమేనా?' తననెంతో ఇష్టంగా పెంచిన అన్నయ్యతో పాటు గురువు గారి ప్రశ్న కూడా అదే. 'సిద్ధమే'! అందామె. అదేదో మాటవరసకి అన్న కాదని, గుండెల్లోంచి వచ్చిందే అని కొన్ని రోజులకే నిరూపితమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ఆర్నెల్ల జైలు శిక్ష



వేసింది. అసలు విషయం ఏంటంటే అప్పటికి ఆమె వయసు పద్నాలుగేళ్లు పేరు సరళాదేవి, కృష్ణాజిల్లా పైడిగుండ్లవారి పాలెం ఆమె స్వస్థలం. 'ముదితల్ నేర్వగరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్' అని ఎన్నో విద్యలు నేర్పినట్టుగా.. సరళాదేవి అన్నయ్య యలమంచిలి వెంటకప్పయ్య హిందీ, సత్యాగ్రహ పాఠాలు కలిపి నేర్పించారు. దాంతో ఆ అమ్మాయి పికెటింగులు, ఉద్యమాల్లో



చాలా చురుగ్గా పాల్గొనేది. కానీ నిజమైన గురువు పరీక్ష పెట్టనిదే శిష్యుల్ని రంగంలోకి దింపరట అందుకే.. ముందే ఆమెని జైలు కష్టాలకి సిద్ధం చేశాడు ఆమె సోదరుడు. జైల్లో తోటి ఉద్యమకారుల దగ్గర హిందీని పూర్తిగా నేర్చుకుంది. విడుదలయ్యాక.. మహూర్తాలు, మంత్రాలు లేకుండానే కొత్తపల్లి

స్వాతంత్ర్య అమృత మహోత్సవం

వెంకట కృష్ణవర్మని వివాహమాడారు. సేవాగ్రామంలో శిక్షణ తీసుకొని, తిరిగి వచ్చాక తెలుగునేలపై స్త్రీలు స్వయం ఉపాధి బాట పట్టేలా వారికి శిక్షణ ఇచ్చేవారు. నూలువడకడం, హిందీ పాఠాలు, వ్యవసాయ పనులు, తేనె తయారీ ద్వారా ఆదాయం పొందేలా ఎంతోమందికి శిక్షణ ఇచ్చిన ఆమె. 1972లో అనారోగ్యంతో మరణించారు.

**స్త్రీల కోసం ఆమె..** ఆడపిల్ల కన్నీరు ఇంటికీ, సమాజానికీ మంచిది కాదనుకొనే మనస్తత్వం ఆ తండ్రిది. కన్నీరు ఆడపిల్ల ఆయుధం కాదు.. ధైర్యమై ఆమెను ముందుకు నడిపిస్తుందనే దూకుడుభావజాలం ఆ కూతురిది. పేరు అచ్చమాంబ. అది తన మేనత్త అయిన బంగారు అచ్చమాంబ పేరే. ఆమెలా గొప్పరచయిత్రి కావాలని తండ్రి భావించారు. ఆమె మాత్రం మెడికల్ కాలేజీలో చేరింది. స్త్రీల ప్రసూతి కష్టాలను తీర్చడానికి గైనకాలజీలో లోతుగా పరిశోధనలు చేశారు. లండన్ వెళ్లి.. మూడు డిగ్రీలని పూర్తిచేశారు. వామపక్ష భావాలని అలవరుచుకున్నారు. మద్రాసులో గొప్ప డాక్టర్‌గా స్థిరపడే అవకాశం వచ్చినా.. స్త్రీలకు సేవలు అందించేందుకు తెలుగునేలపైనే స్థిరపడ్డారు. ప్రసూతి, శిశుపోషణ అనే వైద్యగ్రంథాన్ని కూడా రాసి స్త్రీలల్లో చైతన్యం తీసుకొచ్చారు. ఇదంతా రెండో ప్రపంచ యుద్ధానికి ముందు మాట, యుద్ధసమయంలో.. ఆహార కొరత లేకుండా చేయడంకోసం పలుగూ పారా చేతపట్టి పొలం పనులు చేశారు. మాంటిస్సోరీ విద్యా విధానంలో చదువు చెప్పడం మొదలు పెట్టారు. శాసనోల్లం ఘనం చేసి జైలుకెళ్లారు. 1957లో కాంగ్రెస్ తరపున శాసనసభకు ఎంపికయ్యారు. 1964లో ఆమె గుండెపోటుతో చనిపోయినప్పుడు కన్నీరుపెట్టని స్త్రీమూర్తి లేదని అంటారు.

**నిరక్షరాస్యతపై సమరం..** మూసీవరదల్లో చిక్కుకుని హైదరాబాద్ నగరం అల్లకల్లోమైనప్పుడు.. వరదాల్లో ఉంటూనే వందల మంది స్త్రీలకు అండగా నిలబడ్డారు తయ్యాబాబేగం. సరోజినీ నాయుడు, ఆమె స్నేహితురాళ్లు, మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీని సాధించిన తొలి ముస్లిం మహిళా గ్రాడ్యుయేట్. ఎమ్మే పాసయ్యారు. ఎన్నో నవలలు రచించారు. ఆమె రాసిన భారతీయ లోక్‌గీత్‌ని లండన్ పత్రిక ధారావాహికా ప్రచురించింది. అలాంటి తల్లి



కడుపున పుట్టి మాసుమా బేగం సైతం ఎక్కడా వెనక్కి తగ్గలేదు. జాతీయోద్యమంలో స్త్రీల గొంతుకని సమర్థంగా వినిపించిన యోధురాలు. భర్త ప్రోత్సాహంతో మహిళా విద్యావ్యాప్తికి, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ విశేషకృషి చేశారు. అఖిల భారత మహిళా సంస్థ ఉపాధ్యక్షురాలిగా ఎనలేని సేవలందించారు. దేశంలో మొదటి ముస్లిం మహిళా మంత్రిగా ఎన్నికై ఆడపిల్లలకు స్ఫూర్తిగా నిలిచారు. ❑

# చాక్లెట్ మోదకం

**కావలసిన పదార్థాలు :** కోవా-కప్పు, చాక్లెట్ చిప్స్-ముప్పావు కప్పు, చక్కెర-రెండు స్పూన్లు, యాలకుల పొడి-పావు స్పూను, నెయ్యి-స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా ఓ పాన్‌మీద కోవాను వేడిచేయాలి. కాసేపటికి కోవా కరగడం మొదలవుతుంది. అప్పుడు చక్కెను వేసి బాగా కలపాలి. ఇందులోనే చాక్లెట్ చిప్స్‌ను కూడా వేయాలి. చాక్లెట్ అంతా కరిగి కోవాలో కలుస్తుంది. అలాగే కలుపుతుంటే ఈ మిశ్రమం అంతా ముద్దగా మారుతుంది. వెంటనే దీన్ని ఓ గిన్నె లేదా ప్లేట్‌లోకి తీసుకుని చల్లారనివ్వాలి. కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడే చిన్న చిన్న ముద్దలుగా చేసి అచ్చులో వేసి మోదకంలా వత్తుకోవాలి. లేదా చేత్తో చేసినా పర్వాలేదు. ❑



## చెలి చిట్కా

చీడ, పురుగులు పట్టి మొక్కల పాదుల దగ్గర ఇంగువ కలిపిన నీళ్లను పోస్తే అవి నశించి మొక్కలు చక్కగా పెరుగుతాయి.❑




# నగల ధగధగలు!

పండగ వేళ పట్టు పరికిణీలలో మెరిసి పోయే అమ్మాయి లదే ముచ్చటంతాష పండగ నగలు ప్రత్యేకంగా ఉండాలనుకుంటే లాంగ్ హారాలు ఎంచుకోవాలి. పూర్తిగా బంగారం, వజ్రాలు, పోల్కి, అన్‌కట్స్‌తో కూడిన నగలు చక్కగా నప్పుతాయి ఈ హారంతోపాటు జుంకీలు, గాజులు తప్పనిసరి.

**లాంగ్‌హారం :** ఎక్కువ బంగారంతో పొదిగిన ఆన్‌కట్ హారాలు ప్రస్తుత ట్రెండ్, ముత్యాలు, అన్‌కట్స్ హారాలైతే పరికిణీలు ధరించే అమ్మా యిలకు చక్కగా నప్పుతాయి. అలాగే వజ్రాల హారాలు కూడా బాగుంటాయి. బీడ్స్‌లో చోకర్లు వేసుకోవచ్చు.

**ఇతర నగలు:** పండగ రోజుల్లో నగలు కొనేటప్పుడు ముమ్మందు పెళ్లికీ ఉపయోగపడేలా వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. ఇందుకోసం కొనే ప్రతిసారీ అంతకు ముందు కొన్న నగలకు జోడీగా నగలను ఎంచుకోవాలి. ముందు హారాలు కొనింటే, చెంప స్వరాలు ఎంచుకోవాలి. మరోసారి పాపటిబిళ్ల, గాజులు, ముక్కెర, ఇలా నగలన్నీ ఒక్కొక్కటిగా కొని పెట్టుకుంటూ పోవాలి. స్క్రూ రకం ముక్కు పుడక ఎంచుకోవాలి. ఇదైతే గుచ్చుకోకుండా ఉంటుంది.

**అందెల రవళి:** పాదాలకు అందెలు తాజా ఫ్యాషన్. ఇందుకోసం రాల్లు పొదిగినవి కాకుండా పూర్తిగా బంగారంతో తయారైనవే ఎంచుకోవాలి. వీటిలో కూడా 'హాఫ్ ఫూల్' లాంటి కొత్త డిజైన్ల దొరకుతున్నాయి. ❑





# ముఖానికి కొత్త కాంతి !

ఐస్‌క్యూబ్స్ ముఖాన్ని మెరిపిస్తాయి. ఆ క్యూబ్‌కి కొన్ని పోషకాలను జోడిస్తే.. చర్మ ఆరోగ్యమూ మెరుగుపడుతుంది..


చిక్కని కాఫీ డికాక్షన్‌ను ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచి ప్రతిరోజు ఉదయం ఈ క్యూబ్‌తో ముఖాన్ని రుద్దాలి. ఆ తర్వాత మంచినీటితో కడిగితే రోజంతా ముఖం తాజాగా, కాంతిమంతంగా కనిపిస్తుంది. అలాగే గుప్పెడు కీరదోస ముక్కలను మిక్సీలో వేసి గుజ్జుగా చేసుకోవాలి. దీనికి రెండు చెంచాల నిమ్మరసాన్ని కలిపి క్యూబ్స్‌లో నింపి ఫ్రీజర్‌లో ఉంచితే చాలు. ఉదయాన్నే దీంతో ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ముఖచర్మం పొడిచారకుండానూ ఉంటుంది.



**తులసిలో..** గుప్పెడు తులసి ఆకులను మెత్తని ముద్దగా చేసి అందులో రెండు చెంచాల కలబంద గుజ్జు కలిపి ఐస్‌క్యూబ్స్ ట్రేలో నింపి ఫ్రీజర్‌లో ఉంచాలి. దీంతో రాత్రి నిద్రపోయే ముందు ముఖాన్ని రుద్దితే మచ్చలు దూరమవుతాయి. ఎండ వల్ల కమిలిన భాగమంతా శరీరఛాయలో కలిసిపోతుంది. ఇందులోని యాంటీబయాటిక్ గుణాలు మొటిమలు రాకుండా కాపాడతాయి. ❑

# దేవుడితో సహవాసం

'యాకోబు ఒక్కడు మిగిలిపోయెను, ఒక నరుడు తెల్లవారు వరకు అతనితో పెనుగులాడెను' (ఆది 32:24). యాకోబు ఒక్కడే రాత్రంతా దేవుడితో పోరాడినాడు. 'తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను, మగసిరి కలవాడై అతడు దేవునితో పోరాడెను. అతడు దూతతో పోరాడి జయమొందెను అతడు కన్నీరు విడిచి అతని బతిమాలెను బేతేలులో ఆయన అతనికి ప్రత్యక్షమాయెను, అక్కడ ఆయన మనతో మాటలాడెను' (హోషేయ 12:3,4). యాకోబు ఒంటరిగా దేవుడితో గడిపాడు. తన అన్న అయిన ఏశావు తనను ఎక్కడ హతమారుస్తాడేమో అనే భయంతో వణుకుతో దేవుడికి ప్రార్థన చేశాడు. దేవుడు అతడి ప్రార్థన ఆలకించి, ఏశావు యాకోబును చంపకుండా, తమ్ముడిపై ప్రేమను చూపించాడు. యాకోబు దేవుడి సన్నిధిలో కన్నీటితో వేడుకున్నాడు. అంతమాత్రమే కాదు, రాత్రంతా ఏకాంతంగా దేవుడితో ఉన్నాడు. తద్వారా మరణం వరకు దేవుడికి విధేయుడై జీవించాడు. దేవుడు యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు. అది ఒక దేశంగా నేడు ప్రపంచపటంలో స్థిరంగా నిలిచిపోయింది. అవును మనం దేవుడితో ఏకాంతంగా ప్రార్థనలో గడపడం చాలాచాలా ముఖ్యం. చాలామంది మౌనధ్యానం చేస్తుంటారు. మంచిదే అది దేవుడితో మరింత అనుబంధం పెనవేసుకునేదిలా ఉండాలి. రోజురోజుకు దేవుడితో మనకున్న బంధం పెరుగుతుండాలి. ఈలోకంలో మనం ప్రేమించేవారు మనల్ని అన్నివేళలా ప్రేమించలేరు. మనల్ని ప్రేమిస్తున్నంతగా మన బలహీనతల్ని ప్రేమించలేరు. నిత్యం మన లోటుపాట్లను ఎత్తిచూపిస్తూ, మనల్ని హేళన చేసేందుకు చాలామంది ప్రయత్నిస్తూనే ఉంటారు. కాని దేవుడు మన లోటుపాట్లను ప్రేమతో సరిచేసుకునేలా చేస్తాడు. మన తప్పుల్ని మరొకసారి చేయకుండా, మనలో నిజమైన మార్పును తీసుకొస్తాడు. యాకోబు తన అన్నను, తండ్రిని మోసం చేశాడు. అలా మోసంతో పరుగులు తీస్తున్న యాకోబును దేవుడు సరిచేశాడు. అతని మామ అయిన లాబాను యాకోబును మోసగించాడు. దీంతో యాకోబు దేవుడిపై ఆధారపడడం నేర్చుకున్నాడు. తద్వారా దీనత్వాన్ని, వినయం, విధేయతలు చూపడం అలవర్చుకున్నాడు. అవును మనం దేవుడితో ఎక్కువ సమయం గడుపుతున్నకొద్దీ మనలో కూడా ప్రేమ, దీనత్వం, క్షమాపణ, పరిశుద్ధత వంటి ఆత్మఫలాలు ఫలిస్తాయి. కాబట్టి లోకంతో కాక దేవుడితో మన సహవాసం ఉండేందుకు ప్రయత్నిద్దాం.




-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# మృదువైన అధరాల కోసం..

కొంతమందికి పెదవులు పొడిబారిపోయి.. అందవిహీనంగా తయారవుతాయి. కొన్నిసార్లు పెదవుల పైన చర్మం పగిలి రక్తం కూడా కారుతూ ఉంటుంది. ఈ సమస్య నుంచి కాపాడుకోవడానికి లిప్ బామ్, పెట్రోలియం జెల్లీ వంటివి రాసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కొంత సమయం మాత్రమే అధరాలు నిగారింపుగా కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ మామూలే. దీంతో మళ్లీ మళ్లీ వాటిని అప్లై చేసుకోవాల్సి వస్తుంది. ఫలితంగా వాటిలోని రసాయనాల ప్రభావం పెదవులపై పడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో రోజంతా అధరాల్లో తేమ సహజసిద్ధంగా నిలిచి ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..



**కలబంధతో...** ఆరోగ్యం, అందం.. రెండిటినీ కాపాడటంలో కీలక పాత్ర పోషించే కలబంద పెదవుల అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కీలకపాత్ర పోషిస్తుంది. అందుకే కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని పెదవులకు అప్లై చేసి కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే పెదవులకు తగినంత తేమ అంది పొడిబారకుండా ఉంటాయి.

**నెయ్యితో..** ఇంట్లో పెద్దవాళ్లు మన పెదవులు పొడిబారినట్లు గమనిస్తే 'నెయ్యిరాసుకో' అని సలహా ఇస్తూ ఉంటారు. ఆ క్షణం దాన్ని మనం పట్టించుకోకపోయినా.. పెదవుల మృదుత్వాన్ని కాపాడే వాటిలో నెయ్యి ముందు వరుసలో ఉంటుంది. అందులో ఉండే కొవ్వు పదార్థాలు అధరాలు పొడిబారకుండా కాపాడతాయి. ఈ ఫలితాన్ని పొందాలంటే రోజూ రాత్రి నిద్రపోయే ముందు క్రమం తప్పకుండా పెదవులకు నెయ్యి రాసుకుంటూ ఉండాలి.

**ఆవనూనెతో...** కొంతమందికి పెదవులు పొడి బారడంతో పాటు.. పగిలి నొప్పి పెడుతూ ఉంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఆవనూనెను ఉపయోగించడం మం చిది. కొద్దిగా ఆవనూనె తీసుకొని పెదవులకు రాసుకోవాలి. దీని అప్లై చేసుకున్నప్పుడు పెదవులు కొంత సమయం మంట పెడతాయి. కాస్త ఓపిక పడితే మాత్రం మంచి ఫలితం కనిపిస్తుంది. అధరాలు తేమ సం తరించుకుని మృదువుగా తయారవడంతో పాటు నొప్పి కూడా తగ్గిపోతుంది.

**తేనెతో...** రోజూ రాత్రి నిద్రపోయే ముందు పెదవులకు కొద్ది తేనె రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయం చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పొడిబారి నల్లగా మారిన పెదవులు తిరిగి తేమను సంతరించుకుంటాయి. ఫలితంగా పెదవులు మృదువుగా మారడంతో పాటు గులాబీ రంగుతో మరింత అందంగా కనిపిస్తాయి. ❑



ఆట

# ఆసియాకప్‌లో పాక్‌పై టీమిండియాదే విజయం

## ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్





**సిడ్నీ:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదిదేశాలు భారత్, పాకిస్థాన్‌లు తమతొలిమ్యాచ్‌లోనే తలపడుతున్నాయి. ఇరుదేశాలమధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా కొన్నేళ్లుగా లేవు. ఐసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. ఇరుదేశాల అభిమానులే కాకుండా యావత్‌క్రికెట్‌ప్రపంచం ఈ హై ఓల్టేజి మ్యాచ్‌కోసం ఎదురుచూస్తోంది. ఈ క్రేజ్‌ను ఐసిసితోపాటు బ్రాడ్‌కాస్టింగ్ ఛానెల్స్ సొమ్ముచేసుకుంటున్నాయి ఈక్రమంలోనే ప్రతి టోర్నీలో ఇరుజట్లు తలపడేలా షెడ్యూలు రూపొందిస్తున్నాయి. ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌కూడా ఫార్ములానే ఫాలో అయింది. ఆగస్టు 28న ఇరుజట్లమధ్య మ్యాచ్‌జరిగేటట్లు షెడ్యూల్‌చేసింది.

ఈక్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ తన జోస్యంచెపుతూ పాక్‌పై భారత్‌గెలిచి తీరుతుందన్నాడు. మరో 15 నుంచి 20 ఏళ్ల గడచినాసరే భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గదు. క్రికెట్‌చరిత్రలో ఈ ఇరుజట్లు ఎప్పటికీ చిరకాల ప్రత్యర్థులుగానే ఉంటారని ఒక క్రికెట్ లవర్‌గా నేను చెప్పేది ఏంటంటే ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌లను చిరకాలప్రత్యర్థులుగానే చూసినప్పటికీఅది యాషెస్ లాంటి టెస్టుసిరీస్‌కు మాత్రమే పరిమితం అయింది. కానీ భారత్ పాక్‌లమధ్య ఉన్న ఆధిపత్య ధోరణి అలా ఉండదని, వన్డే, టెస్టు, టి20 ఇలా ఏదైనా చిరకాలప్రత్యర్థులు గానే ఉంటారని ఇరుదేశాల అభిమానులు ఎంతో ఉత్కంఠతతో వీక్షిస్తారన్నారు. ఆసియాకప్‌లో విజేత ఎవరన్నది చెప్పడం కష్టమే. అయితే ప్రపంచకప్‌వంటి మేజర్ టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ ఆధిపత్యం ఎక్కువ ఉంటే ఆసియాకప్‌లో మాత్రం ఇరుజట్లు పోటాపోటీగా ఉన్నాయి.

ఇప్పటివరకూ ఆసియాకప్‌లో 13సార్లు తలపడితే భారత్ ఏడుగెలిస్తే పాక్ ఐదు గెలిచింది. ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. కానీ నా అంచనాప్రకారం టీమిండియాయే గెలుస్తుందని చెప్పాడు. 28వ తేదీమ్యాచ్‌కు టీమిండియా ఫేవరేట్‌గా ఉందని, మధ్యకాలంలో పాకిస్థాన్ మంచి ఆటను కనబరిచినప్పటికీ ఒత్తిడిలో చిత్తవుతుందేమోననిపిస్తోంది. ఆసియాకప్‌కు ఎంపికచేసిన భారత్‌జట్టు సమతుల్యంగా ఉందని, ఈ క్యాలెండర్ ఇయర్‌లో హెవీ రొటేషన్‌లోనూ భారత్ 21మ్యాచ్‌ల్లో 17 మ్యాచ్‌లు గెలిచింది. కెప్టెన్లు మారినా, టీమిండియా సక్సెస్ ఎక్కడా ఆగలేదని, బుమ్రాలాంటి ప్రపంచక్లాస్ బౌలర్ దూరంఅయినా బౌలింగ్‌టీమ్‌పటిష్టంగా ఉందని, రానున్న టి20 ప్రపంచకప్‌దృష్టిలో పెట్టుకునిచూస్తే ఆసియాకప్ టీమిండియాకు మంచి ప్రాక్టీస్‌గా ఉపకరిస్తుందని పాంటింగ్ వెల్లడించాడు.




## ఒకరోజు ముందే ఫిఫా
# ఫుట్‌బాల్ ప్రపంచకప్

**జెనీవా:** ప్రతిష్టాత్మకమైన ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఒకరోజు ముందుగానే అభిమానులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సాకర్ అభిమానులు ఎదురుచూసే ఈ టోర్నీని ఈ ఏడాది నవంబరు 21కి బదులు 20వ తేదీనే ప్రారంభిస్తున్నట్లు ఫిఫా ప్రకటించింది. తొలిరోజు ఆదివారం సాయంత్రం ఆతిథ్య ఖతార్ తొలిమ్యాచ్ ఆడేటట్లు నిర్ణయించారు. ఆరోజే ఈక్వెడార్ జట్టుతో తలపడుతుంది. దీనితో టోర్నీ సాగే రోజులు 28 నుంచి 29కి పెరిగింది. ఫిఫాఅధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినోతో పాటు ఆరు ఖండాంతర సాకర్ సమాఖ్యల అధ్యక్షులతో కూడిన కమిటీ ఈ అనూహ్యనిర్ణయాన్ని తీసుకుంది. ఈ మార్పువల్ల తలెత్తే సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని ఫిఫా తెలిపింది. తొలిరోజు ఆరంభ వేడుకల తర్వాత ఖతార్‌మ్యాచ్‌ప్రారంభం అవుతుందని, ముందుగా ప్రకటించిన డ్రాప్రకారం ఈమ్యాచ్ 21న ప్రారంభం కావాలి అయితే 20వ తేదీనే ప్రారంభిస్తారు. తొలిమ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో సెనెగల్, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో ఇరాన్ తలపడాల్సి ఉంది. ఖతార్ ఈక్వెడార్‌మధ్య మూడోమ్యాచ్‌కు ముందే ఆరంభ వేడుకలు నిర్వహించాలనిభావించారు. ఇపుడు ఒకరోజుముందే ఖతార్‌మ్యాచ్‌జరుగుతుంది. సోమవారం నెదర్లాండ్స్, సెనెగల్, ఇంగ్లాండ్ ఇరాన్ మ్యాచ్‌లుంటాయి. ఈమార్పుతో స్పాన్సర్లకు ఇబ్బందులుంటాయని మాజీ ఎగ్జిక్యూటివ్ టికార్డో ఫోర్ట్ తెలిపాడు. టికెట్లు, హోటళ్ల బుక్‌చేసారని అన్ని ఏర్పాట్లుచేసుకున్న తర్వాత మార్చడం అంటే ఎంతో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నాడు. అయితేమొదటిమ్యాచ్ ఆతిథ్య జట్టుతోనే ఉండాలన్న సాంప్రదాయం కొనసాగించేందుకే ఫిఫా ఈ ఏర్పాట్లుచేసిందని ఆయన తెలిపాడు.

# ద్రవిడ్‌కు రెస్ట్, కోచ్‌గా లక్ష్మణ్



**ముంబై:** మూడు వన్డేలకోసం జింబాబ్వే పర్యటనకువెళుతున్న భారత జట్టు కెప్టెన్‌ను మార్చిన 24 గంటల్లోనే కోచ్‌ను కూడామార్చారు. రెగ్యులర్ హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు విశ్రాంతినిస్తూ ఎన్‌సిఎ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్‌కు మరోసారి తాత్కాలిక కోచ్ బాధ్యతలు ఇచ్చారు. జింబాబ్వేతో ఈనెల 18,20,22 తేదీల్లో మూడు వన్డేసిరీస్ ఆడుతున్న భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించాడు. ప్రధానకోచ్ ద్రవిడ్‌కు విశ్రాంతి ఏమీ తీసుకోట్లేదు. నెలాఖరులో మొదలయ్యే ఆసియాకప్‌కోసం ఆతడు జట్టుతోకలిసి 23నే యుఎఇకి చేరుకోవాలి. దీనితో జింబాబ్వే పర్యటనకువెళ్లనున్న మరో జట్టుకు లక్ష్మణ్ కోచ్‌గా ఉంటాడని ఆసియా కప్‌జట్టులో ఉన్న ఆటగాళ్లలో కెఎల్‌రాహుల్, దీపక్‌హుడామాత్రమే జింబాబ్వేకు వెళతారని అన్నాడు. వారిద్దరిపర్యటనముగిసాక నేరుగా అక్కడినుంచి యుఎఇకి చేరుకుంటారని షా చెప్పాడు. లక్ష్మణ్ ఇంతకుముందు ఐర్లాండ్ టి20 సిరీస్ ఆడిన జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. గాయం కరోనా కారణంగా అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉన్న టీమిండియా వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్‌పూర్తిగాకోలుకొని ఫిట్‌నెస్‌టెస్ట్‌పాస్ అయ్యాడు. ఆతడిని జింబాబ్వేపర్యటనకు ఎంపికచేసి సారథ్యబాధ్యతలు అప్పగించారు. ముందుగా శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గాప్రకటించినప్పటికీ రాహుల్ అందుబాటులోకి రావడంతో కెప్టెన్‌గా వెల్లడించారు.రాహుల్ డిప్యూటీగా ధావన్‌పేరు చెప్పారు. ఐపిఎల్ 2022 తర్వాత గాయాలు, ఆపరేషన్; ఫిట్‌నెస్; కరోనా తదితరకారణాలతో వరుసగా టీమిండియా ఆడిన పలుసిరీస్‌లకు రాహుల్‌దూరం అయ్యాడు. ఆసియాకప్ ఆడటం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఆతడిని జింబాబ్వే పర్యటనకు ఎంపికచేసారు. కావాల్సిన రిథమ్ అందుకోవాలని, మ్యాచ్ ప్రాక్టీస్ లభిస్తుందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జైషా చెప్పాడు.

## ప్రపంచ ఛాంపియన్ టోర్నీకి
# సింధు దూరం



**న్యూఢిల్లీ:** బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌బ్యాడ్మింటన్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన తెలుగుతేజం పివి సింధు ప్రపంచ ఛాంపియన్ షిప్‌నకు దూరం అయింది. గాయం కారణంగా ఆమె వైదొలిగినట్లు పలు నివేదికలు వచ్చాయి. చీలమండ గాయంతో బాధపడుతున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. కామన్వెల్త్‌గేమ్స్ సింగిల్స్ ఫైనల్‌లోనూ సింధు గాయంతోనే ఆడినట్లు పేర్కొన్నాయి. ఆగస్టు 21నుంచి వరల్డ్‌ఛాంపియన్‌షిప్ ప్రారంభం అవుతోంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పివిసింధుకు మంచి రికార్డు ఉంది. 2019 సీజన్‌లో స్వర్ణంతోపాటు అంతకుముందు రెండు కాంస్యపతకాలను సాధించింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈసారి జపాన్‌రాజధాని టోక్యో ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

## భారతజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా హృషికేష్



**న్యూఢిల్లీ:** మూడు వన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించే భారత జట్టుకు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ దూరం అయ్యాడు. దీంతో ఆతడిస్థానంలో భారత్ అండర్19 కోచ్ హృషికేష్ కనిత్కర్‌ను తాత్కాలిక కోచ్‌గా పంపిస్తున్నారు. గత ఏడాది కనిత్కర్ నేతృత్వంలోని అండర్19 ప్రపంచకప్‌ను భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. హృషీకేష్‌కు భారత సీనియర్‌జట్టుతో ఇదే తొలి ప్రయాణం టీమిండియా మాజీ ఆటగాడు వివిఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వెళుతున్నాడు. బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే కూడా దూరం అవుతున్నాడు. ఈ ముగ్గురూ తిరిగి ఆసియాకప్‌కు భారత జట్టుతో చేరనున్నారు. బిసిసిఐ సీనియర్ అధికారి మాట్లాడుతూ కనిత్కర్ భారత్ అండర్19జట్టును శక్తివంతంగా నడిపించాడని, ఆతడిని జింబాబ్వే పర్యటనలో బ్యాటింగ్‌కోచ్‌గా ఎంపికచేసామని, ఎన్‌సిఎ అకాడమీలో కనిత్నకర్‌తోకలిసి చాలామంది పనిచేసారన్నాడు. ఆగస్టు 18న మొదలవుతున్న ఈసిరీస్‌కు కెఎల్‌రాహుల్ సారథిగా వ్యవహరిస్తాడు.

# లోన్ రికవరీ ఏజెంట్లకు ఆర్‌బిఐ హెచ్చరిక

**ముంబై, ఆగస్టు 14:** కేసులైనా, అరెస్టులైనా డోంట్ కేర్..వారి ఆగడాలు లేదు. పోలీసులు ఎంతకఠినంగా వ్యవహరించినా తీరుమార్చుకోవడం లేదు. వేధింపులు, దాడులకు పాల్పడుతూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. చచ్చిపోయినా సరే డబ్బు మాత్రం కట్టాల్సిందేనంటూ యమకింకరుల కంటే దారుణంగా ప్రవర్తిస్తుంటారు. సామాన్యులే కాదు, అమాత్యులను కూడా లోన్ రికవరీ ఏజెంట్లు ప్రవర్తిస్తుంటారు. వారెంత కరుడుగట్టిన రాక్షసులో అర్థమవుతోంది. మినిస్టర్లకే ధమ్కీ ఇస్తుంటే, ఇక సామాన్యులో లెక్కనా. మధ్య తరగతి జీవి పరువు మీద కొట్టి, వేలల్లో ఇచ్చి లక్షల్లో గుంజుడు వీరి పద్ధతి. అయితే ఇలాంటి వారికి కొంతలో కొంత చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తోంది దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా. అన్ని బ్యాంకులను లోన్ రికవరీ ఏజెంట్లతో తమ ప్రవర్తనను మెరుగుపరచుకోవాలనికోరింది. బ్యాంకు రుణాలు తీసుకునే ఖాతాదారుల వ్యక్తిగత డేటాతో బెదిరించడం, వేధించడం, దుర్వినియోగం చేయడం వంటి సమఘటనలను నిరోధించేందు కు ప్రయత్నం చేసింది ఆర్‌బిఐ. ఈ మేరకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బిఐ కొత్త సర్క్యులర్‌ను కూడా జారీచేసింది. ప్రజలను వేధించకండి, రుణం తీసుకున్న వారి బంధువులు, పరిచయస్తులను వేధించే సంఘటనలను కూడా ఆపండని ఏజెంట్లకు ఆర్‌బిఐ ఆదేశించింది. ఈ సర్క్యులర్ అన్ని వాణిజ్య బ్యాంకులు,అన్ని బ్యాంకేతర ఆర్థిక కంపెనీలు, ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు, ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, అన్ని ప్రాథమిక పట్టణ సహకార సంస్థల కోసం అని ఆర్‌బిఐ ప్రత్యేకంగా గుర్తు చేసింది. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు కూడా ఇది వర్తిస్తుంది. బ్యాంకులు, ఇతర సంస్థలు సోషల్ మీడియాలో పరువు తీయడం, అభ్యంతరకరమైన సందేశాలు పంపే సంఘటనలను కూడా ఆపాలని ఆర్‌బిఐ ఆదేశించింది. గత కొద్ది నెలలుగా లోన్ యాప్‌ల కేసుల్లో రికవరీ ఏజెంట్లు ఏకపక్షంగా వ్యవహరించిన తీరుపై ఆర్‌బిఐ స్పందించింది. నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తర్వాత రికవరీ కోసం కస్టమర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా కాల్ చేయవద్దని, ఎంటిటిలు రికవరీ ఏజెంట్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది ఆర్‌బిఐ. ఆర్‌బిఐ సర్క్యులర్ ప్రకారం, బ్యాంకులు లేదా సంస్థలు, వారి ఏజెంట్లు సాధారణ ప్రజల నుంచి ఎలాంటి బెదిరింపులు లేదా వేధింపులకు దిగవద్దని ఆదేశించింది. వారి రుణాలను రికవరీ చేసే ప్రయత్నాలలో ఏ వ్యక్తికి వ్యతిరేకంగా మాట్లాడడం కానీ లేదా శారీరక, మానసిక దాడులకు ప్రయత్నించవద్దని సూచించింది.

# భారత్‌లోనే మహిళా పైలట్లు ఎక్కువ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ప్రపంచంలోని అగ్రదేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. సంఖ్యాపరంగానే కాదు, పనితీరు, ప్రతిభ విషయంలోనూ ఇతర దేశాలకు స్ఫూర్తి ఇస్తున్నారు. వైమానికరంగంలోకి నివేదిక భాసిన్ పైలట్‌గా అడుగు పెట్టినప్పుడు ఆమె ప్రయాణం అంత సజావుగా సాగలేదు. అడుగడుగునా అహంకార పూరిత అనుమానాలు ఎదురయ్యాయి. అయితే అవేమీ తన ప్రయాణానికి అడ్డుకాలేకపోయాయి. మహిళలు విమానం నడపడం ఏమిటి అనే అకారణ భయం, ఆందోళన ప్రయాణికులలో కనిపించేంది. అయితే ఇప్పుడు ఆ దృశ్యం పూర్తిగా మారిపోయింది. 'వైమానిక రంగంలో మహిళలు' అనే అంశం ముందుకు వచ్చినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు మన దేశంవైపే చూస్తున్నాయి. మన దేశంలోని స్ఫూర్తిదాయకమైన మహిళా పైలట్‌ల గురించి ప్రస్తావిస్తున్నాయి. 'ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఉమెన్ ఎయిర్‌లైన్స్ పైలట్' గణాంకాల ప్రకారం ప్రపంచంలోని ఎన్నో దేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. యుఎస్‌లో 5.5శాతం, యూకేలో 4.7శాతం, ఇండియాలో 12.4శాతంగా మహిళా పైలట్లు ఉన్నారు. 1948లో ఏర్పాటైన యూత్ ప్రోగ్రామ్ నేషనల్ క్యాడెట్స్ కాప్స్ ఎయిర్ వింగ్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను నడపడంలో శిక్షణ ఇచ్చేది. మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపించేవారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, హోం మోటార్ లాంటి సంస్థలు శిక్షణ తీసుకునే వారికి ఆర్థిక సహాయం చేసేవి. ఇండిగో లాంటి విమాన సంస్థలు మహిళా పైలట్‌లకు సంబంధించిన సదుపాయాలు, సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయి. ప్రత్యేక సందర్భాలలో వెసులుబాటు ఇస్తున్నాయి. పికప్, డ్రాప్ కోసం గార్డ్‌తో కూడిన వాహన సౌకర్యం కలిగిస్తున్నాయి.




# వాణిజ్యం

# ఇంటి అద్దెకు జిఎస్‌టిపై కేంద్రం క్లారిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఇల్లు అద్దెకి తీసుకునేవారు ఇకపై రూమ్ రెంట్‌తో పాటు 18 శాతం గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ జిఎస్‌టి చెల్లించాలనే ప్రచారం వాస్తవం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నివాస గృహాల అద్దెపై ఎలాంటి టాక్స్ లేదని పేర్కొంది. దీనిపై మీడియాలో వస్తున్న వ్యాఖ్యలు నిజం కావని వెల్లడించింది. కేంద్రం తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం రూమ్‌ను రెంటుకు తీసుకొని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ జిఎస్‌టి చెల్లించాల్సిన అవసరం లేదు. జిఎస్‌టి నమోదిత వ్యక్తులు కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్రం వివరణ ఇచ్చింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం అద్దెకు ఉండే వారెవరూ జిఎస్‌టి పరిధిలోకి రారని తెలిపింది. వ్యాపారులు, ఏదైనా సంస్థలో భాగస్వాములుగా ఉన్న వారు కుటుంబ అవసరాల కోసం ఇళ్లు అద్దెకు తీసుకుంటే, వారు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. జిఎస్‌టిలో రిజిస్టర్ అయిన వ్యక్తులు వాణిజ్య అవసరాల కోసం ఏదైనా ప్రాపర్టీని అద్దెకు తీసుకున్న సందర్భంలో మాత్రమే పన్ను చెల్లించాల్సి ఉంటుందని, ఆస్తి యజమానిపై జిఎస్‌టి చెల్లించాల్సిన బాధ్యత లేదని కేంద్రం స్పష్టం చేసింది. రూమ్ రెంట్‌పై 18శాతం జిఎస్‌టి విధించారంటూ మీడియాలో వస్తున్న ప్రచారానికి తాజా నోటిఫికేషన్ చెక్ పెట్టింది.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 13:** దేశంలో మహిళలు పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు, పండుగ సీజన్‌లో అయితే ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బంగారం షాపులు కస్టమర్లతో కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా ఆగస్టు 13 శనివారం దేశంలో బంగారం ధరలు పెరిగిపోయాయి. 10 గ్రాముల బంగారం ధరపై రూ.440 వరకు పెరిగింది. ఇక వెండి ధరలు మాత్రం స్వల్పంగా దిగివచ్చాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా కొనసాగుతోంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48,900గా ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.53,340గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.47,750గా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,240గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 51,150 వద్ద కొనసాగుతోంది. ఒకవైపు బంగారం పెరిగితే, మరోవైపు వెండి ధర తగ్గుముఖం పట్టింది. కిలో వెండిపై స్వల్పంగా అంటే రూ.400 వరకు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.64,400 ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో ఇదే ధర కొనసాగుతోంది. ఇక చెన్నైలో కిలో వెండి ధర రూ.64,400గా ఉండగా, ముంబైలో రూ.58,500 ఉంది. ఢిల్లీ, కోల్‌కతాలో ఇదే ధర కొనసాగుతోంది. బెంగళూరులో కిలో వెండి రూ.64,400గా ఉండగా, కేరళలో కూడా ఇదే ధర ఉంది.



# చిన్న కార్లకు తగ్గుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 13:** సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) విడుదల చేసిన జులై వాహన విక్రయాల డేటా ప్రకారం భారతదేశంలో ఎస్‌యువిలు లేదా యుటిలిటీ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. భారతదేశంలోని అన్ని ప్రధాన ఆటోమేకర్‌లకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఏజెన్సీ, గత నెలలో భారతదేశంలో విక్రయించిన ప్రతి రెండు కార్లలో దాదాపు ఒకటి ఎస్‌యువి అని, దాదాపు 47శాతం మార్కెట్ వాటాను కలిగి ఉందని తెలిపింది. జులైలో భారతదేశంలో దాదాపు 2.94 లక్షల ప్యాసింజర్ ఫోర్ వీలర్లు విక్రయించబడ్డాయి. వాటిలో 1.37 లక్షల ఎస్‌యువిలు మాత్ర మే ఉన్నాయి. మారుతీసుజుకి, హుండాయ్, టాటా మోటార్స్, మహీంద్రా వంటి ప్రధాన కార్ల తయారీదారులు యుటిలిటీ వెహికల్ సెగ్మెంట్ వైపు తమ దృష్టిని వేగంగా పెంచు తున్నారు. ఇటీవల కాలంలో అన్ని కార్ల తయారీదారులు ఎస్‌యువి సెగ్మెంట్‌లో అనేక ఒత్త మోడల్‌లను విడుదల చేయడం లేదా భారతీయ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడంతో ఎదగాలనేదే తమ కోరికని వ్యక్తం చేశారు. చిన్న సియామ్ భాగస్వామ్యం చేసిన జులై విక్రయాల డేటా కూడా భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్ మార్కెట్ వాటా ను తగ్గించడాన్ని సూచిస్తుంది. ఒకప్పుడు నాలుగు చక్రాల వాహనాల పరిశ్రమకు వెన్నెముకగా ఉన్న ఈ విభాగం ఇప్పుడు 40 శాతానికి దిగజారింది. హ్యాచ్‌బ్యాక్‌లు భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ యొక్క ప్రధాన విభాగాన్ని ఏర్పరచాయి. గత ఆర్థిక సంవత్సరంలో చిన్న కార్ల విక్రయాలు ఐదు శాతం పడిపోయాయి. 2018-19తో పోలిస్తే మారుతిసుజుకీ హ్యాచ్‌బ్యాక్ అమ్మకాలు 29శాతం క్షీణతను నమోదు చేశాయి. హ్యాచ్‌బ్యాక్‌ల అమ్మకాల తగ్గుదల మారుతి సుజుకీ యొక్క పెద్ద ఎస్‌యువి పోర్ట్‌ఫోలియోకు పుష్‌ఇచ్చింది. మరోవైపు ఎస్‌యువి రంగం వృద్ధిని కొనసాగిస్తోందని మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ చైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. ఈ సెగ్మెంట్‌లో ప్రభావవంతంగా పోటీపడేందుకు మా వద్ద తగినంత మోడల్‌లు లేవు. అయితే ఇప్పుడు పునర్నించిన బ్రెజ్జా, గ్రాండ్ విటారా గ్లోబల్ లాంచ్‌తో పరిస్థితి మెరుగ్గా మారింది. భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్‌లకు ఇప్పటికీ డిమాండ్ ఉంది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
| --- | --- | --- |
| ఫామ్‌గేట్ | (Farmgate) | 117 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 139 |
| విత్ స్కిన్ | (with skin) | 202 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 229 |

# సెమీకండక్టర్ రాకతో మార్కెట్లోకి మరిన్ని మొబైల్ చిప్స్

**ముంబై, ఆగస్టు 13:** ఆటో మొబైల్ పరిశ్రమలను వేధిస్తున్న సెమీకండక్టర్ కొరత తగ్గడంతో ఆటో మొబైల్ కంపెనీలు రానున్న నెలల్లో రికార్డు స్థాయిలో కొత్త ఉత్పత్తుల లాంచ్‌లకు సిద్ధమవుతున్నాయి. చిప్‌ల సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొంతకాలంగా ఆటోమేకర్ కంపెనీలు తమ ఉత్పత్తులను చాలా వరకు తగ్గించాయి.కరోనా మహమ్మారికాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌లు, కార్లు మొదలగు రంగాలకు సెమీకండక్టర్ అతి ముఖ్యమైన అంశం. ఆటో పరిశ్రమలో కొత్త మోడళ్లను సాధారణంగా 38 నుంచి 46 నెలల ముందుగానే ప్లాన్ చేస్తారు. కొవిడ్ లాక్‌డౌన్ వలన కొత్త మోడళ్ల అభివృద్ధిపై కొంత మేరకు ప్రభావం చూపింది. కానీ ఆటో తయారీ కంపెనీలు వేగవంతమైన ప్రాతిపదికన అభివృద్ధి పనులను పునఃప్రారంభించాయి. ఇది బహుశా ప్రస్తుత సంవత్సరంలో లాంచ్‌ల సంఖ్యను వివరిస్తుంది అని మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. రానున్నది పండుగల సీజన్ కావడంతో అమ్మకాలలో వృద్ధి కనబడుతుందని, చాలా మంది తయారీదారులు కొత్త లాంచ్‌లతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంచ్ పండుగ సీజన్‌లో విద్యుత్ వాహనాల లాంచ్‌లపై పెద్ద ఎత్తున దృష్టిపెట్టింది. అదేవిధంగా క్యూవన్, ఎఫ్‌వై23లో 1.3 లక్షలకుపైగా వాహనాల రికార్డు విక్రయాలను చూసిన టాటా మోటార్స్, పండుగ సీజన్‌లో కూడా మరిన్ని విక్రయాలను నమోదు చేయాలని చూస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.